ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 318 పేజీలు: 12 వెల: 6.50

'మహా' కొలువులో 39 మంది మంత్రులు

తెలుగు రాష్ట్రాలకు జాతీయ ఇంధన అవార్డులు

9లో



ఆదివారం అమరజీవి విగ్రహానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

## ఇక పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ

### ఆయన పేరిట అమరావతిలో స్మారకం ఏర్పాటు
### సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి
### ఎపిని అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతాం
### శ్రీరాములు, పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రులు

**విజయవాడ, డిసెంబరు 15:** అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా జాతీయ,.అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్నామన్నారు. సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణదినం ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతిరోజూ ఓ ముఖ్యమైనదే అయినా ఈరోజుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునే ఓ వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. చాలాకొద్ది మందే జాతికోసం ఆలోచిస్తారని ఇదేకోవలో తెలుగు జాతి కోసం ఆలోచించి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి మధ్యాహ్నం భోజనం చేయకపోతేనే తట్టుకోలేం అలాంటిది 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి, భయంకర పరిస్థితుల మధ్య సంకల్ప సిద్ధికోసం త్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టి శ్రీరాములు అని, అందుకే ఆయన అమరజీవి అయ్యారన్నారు. ఓ వ్యక్తి త్యాగం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమైంది. ఇలాంటి నాయకులను శాశ్వతంగా గుర్తుంచుకోవాల్సిన అవసరముందని భావించి.. ఈ స్ఫూర్తిని రాష్ట్రం మొత్తంమీద వ్యాప్తిచేయాల్సిన బాధ్యత ఉందని మొట్టమొదట చెప్పిన వ్యక్తి పవన్ కళ్యాణ్‌గారు. తెలుగుజాతి కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అయితే దేశాన్ని ఐకమత్యంగా ఉంచేందుకు పోరాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. తెలుగుజాతి అనేకసార్లు చాలా ఇబ్బందులు పడిందని, ఒకప్పుడు ఏ పనికావాలన్నా మద్రాస్ వెళ్లాల్సిన >>2



## 'జమిలి' వాయిదా?

### శీతాకాల పార్లమెంటు
### జాబితా నుంచి బిల్లు వెనక్కి
### 20తో సమావేశాలు పూర్తి

**న్యూఢిల్లీ,డిసెంబరు 15:** జమిలి ఎన్నికల బిల్లులపై కేంద్రం పునరాలోచనలో పడింది. తాజాగా లోక్‌సభ బిజినెస్ జాబితానుంచి రెండు బిల్లులను తొలగించారు. తొలుత ఈనెల 16న లోక్‌సభ ముందుకు బిల్లులు తీసుకురావడానికి కేంద్రం సిద్ధమైంది. ఆ మేరకు లోక్‌సభ బిజినెస్ జాబితాలో కూడా పొందుపరిచారు. కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ బిల్లుపెడతారనికేంద్రం వెల్లడించింది. కానీ తాజాగా రివైజ్‌చేసిన లోక్‌సభ బిజినెస్‌లో జమిలి ఎన్నికల బిల్లులు లేవు. ఈనెల 20తో పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో శుక్రవారంతో ముగిసే శీతాకాల సమావేశాల్లో బిల్లులు పెట్టడంపై సందిగ్ధత నెలకొంది. లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికల అమలు కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణాన్ని చేర్చాల్సి ఉంటుంది. పార్లమెంటు పదవీ కాలంలో మార్పుకోసం అధికరణం 83ని,అసెంబ్లీపదవీకాలం సవరణకు అధికరణం 172ను ఎన్నికల నిబంధనల రూపకల్పన కోసం పార్లమెంటుకు అధికారం ఇచ్చే అధికరణం 327ని సవరించాల్సి ఉంటుంది. లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింగ్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనపెట్టిన కేంద్ర మంత్రిమండలి లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలకోసం రూపొందించిన రెండు బిల్లులకు ఈనెల 12న ఆమోదం తెలిపింది. అయితే >>2

## సాగునీటి సంఘాలు ఎన్డీయె ఖాతాలోకి

### 95% పైగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకగ్రీవం

**విజయవాడ డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి అత్యాధిక స్దానాలు ఏకగ్రీవంగా గెలుచుకుంది. మొత్తం 6149 సాగునీటి సంఘాలకు గాను 5946 సంఘాల ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. వీటిలో 95 శాతానికి పైగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని సంఘాలు ఎన్డీయే ఖాతాలోకి వచ్చాయి. మరో 103 సంఘాల ఎన్నికల వాయిదాపడ్డాయి. ఈ ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ స్పష్టం వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తం 6149 సాగునీటి సంఘాలకు 49020 ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులకు నిన్న ఎన్నికలు జరిగాయి. ఆయా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు సాగునీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. ఈ సాగునీటి సంఘాల అధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులను ఎన్నుకుంటారు. శనివారం ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల్లో అత్యధిక మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . సాధారణ సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసి అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలూ పూర్తి చేశారు. మాజీ సీఎం, వైకాపా అధ్యక్షులు జగన్ సొంత నియోజకవర్గం పులివెందులో మొత్తం 29 సాగునీటి సంఘాలను టిడిపి ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇందు >>2

## ఇబ్బందులు తాత్కాలికమే..

### వాటిని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం
### సిఎం చంద్రబాబు నేతృత్వంలో మరింత ముందుకు
### శ్రీరాములు వంటి మహనీయులను నిరంతరం స్మరించాలి: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధిని మహనీయుల ఆశయాలకు అనుగుణం చేపట్టామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ శివారు గ్రామాలకు సైతం పటిష్టమైన రహదారులు,రవాణా వ్యవస్ద, మంచినీటి సదుపాయం కల్పిస్తామని తెలిపారు, పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఏపీ డిప్యూ టీ సీఎం పవన్ కల్యాణ్ ఆదివారం విజయవాడలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతుండగా గట్టిగా మాట్లాడాలని అభిమానులు కోరారు. వర్ధంతి కదా అరిస్తే బాగోదు అంటూ పవన్ ఛలోక్తి విసిరారు. మహనీయుల వర్ధంతి, జయంతిలు చేయాలని, భవిష్యత్తు తరాలకు వారి సేవలను తెలిసేలా చేయాలని అన్నారు. మనుషులకు మరుపు చాలా సహజమని, ఇటువంటి కార్యక్రమాలు ద్వారా మనం గుర్తుచేసుకుంటామని పవన్ అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారని, కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత పొట్టి శ్రీరాములు గొప్ప తనం అర్థమైందన్నారు. ఆయన విగ్రహం వెతకాలంటే ఆర్య వైశ్య సమాజంలోనే దొరికేదని.. ఆయన ఒక కులానికి కాదు దేశం మొత్తం గర్వించే నాయకుడని వ్యాఖ్యానించారు. ఆయన జివిత గాథతో ప్రదర్శించిన డాక్యుమెంటరీ బాగుందని, హిస్టరీ బుక్‌లు చదవడం ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకున్నానని, తెలుగు వారి ఉనికి కోసం



ఆదివారం అమరజీవి ఆత్మార్పణ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న పవన్

పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ఆనాడు జాతీయ నాయకత్వం వ్యతిరేకించిందన్నారు. చివరికి అమరజీవి త్యాగంతో దిగివచ్చిందన్నారు. ఆ స్ఫూర్తి అందరిలో ఉండాలన్నారు. చంద్రబాబు వంటి విజన్ ఉన్న ముఖ్యమంత్రి వంటి కొంత మంది నాయకులు దూరదృష్టితో ప్రజలకు ఎంతో మంచి చేశారు. మరి కొంతమంది తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని, దేశాన్ని నాశనం చేశారు. గత ఐదేళ్లల్లో పొట్టి శ్రీరాములు స్వగ్రా మంలో అభివృద్ధి లేకుండా చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ అభివృద్ధి కావాలని పని చేశాం. 2019 తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారు.ఒక్క అభివృద్ధి, ఒక్క ప్రాజెక్టు నిర్మాణం లేకుండా చేశారు. ఆరు నెలల పాలనలో వారి తప్పులను సరి చేయడమే సరిపోయింది. సంపద ప్రతిఒక్క కుటుంబానికి అందాలి, జీవన ప్రమాణాలు మారాలి. అందరూ ఆర్థిక అభివృద్ధితో, సంతోషంగా ఉండాలనేదే విజన్ 2047. ఎవరో కుట్రలు చేస్తే మీరు అందులో భాగస్వామ్యం కావద్దు.మీ నెత్తిన చెయ్యి పెట్టి అధికారంలోకి వచ్చాక మీ ఆస్తులే లాక్కున్న పరిస్థితి. పొట్టి శ్రీరాములు త్యాగాలతోపాటు, >>2

## నేడు పోలవరానికి సిఎం చంద్రబాబు

### జనవరి నుంచి డయాఫ్రంవాల్ పనులు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును సోమవారం పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి,ఎస్పీ ప్రతాప్ శివకిషోర్‌లు ఏర్పాట్లను సమీక్షించి ఆయాశాఖల >>2

## అల్పపీడనం నేడు, రేపు వానలు

**విజయవాడ,డిసెంబరు 15 ప్రభాతవార్త:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఆదివారం సాయంత్రం తరువాత అల్పపీడనం ఏర్పడనుంది. ఈ ప్రభావంతో ఏపీలో రేపు, ఎల్లుండి మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. పలు జిల్లాలకు హెచ్చరికలు కూడా జారీ అయ్యాయి. డిసెంబర్ 17వ తేదీ నుంచి వానలు పడనున్నాయి. మరో రెండు రోజుల్లో బలపడుతుందని పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమవాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉంటుందని అంచనా వేసింది. ఈ ప్రభావంతో ఏపీతో పాటు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావం ఏపీపై ఎక్కు వగా ఉండనుంది.

అల్పపీడనం ప్రభావంతో రేపు ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. మంగళవారం కోస్తా,రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై డ్రోన్ దాడులు

### బిక్కుబిక్కుమంటూ గిరిజనుల జీవనం

**చర్ల : డిసెంబరు 15, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేం దుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉప యోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడు తున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని సుక్మా, బీజాపూర్ జిల్లాలలో ఆదివాసి గ్రామాలపై భద్రతా బలగాలు నిత్యం డ్రోన్ రాకెట్ లాంచర్లతో దాడులు నిర్వహి స్తుండటంతో అక్కడి ఆదివాసీలు భయాందోళన నడుమ జీవనం సాగిస్తున్నారు. సుక్మా జిల్లా లోని రాయగూడెం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొమ్ముగూడెం గ్రామా లలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా డ్రోన్లు రాకెట్ లాంచర్లతో ఆదివాసి గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. ఏకపక్షంగా వ్యవహ రిస్తూ అడవులను ఆదివాసీలకు కాకుండా చేయ డం ఎంత వరకు సమంజసమని నిలదీస్తు న్నా రు. బాంబ్ దాడుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. అత్యంత దారుణంగా గ్రామాలపై పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసీలు వాపోతున్నారు. మావోయిస్టులతో ఎటువంటి సంబంధాలు లేని వారిని సైతం బేస్ క్యాంపుల దగ్గరకు తీసుకువెళ్లి రోజుల తరబడి అదుపులో >>2



## తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ప్రముఖ తబలా వ్యాకారుడు జాకిర్‌హుస్సేన్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో రాజధాని నగరంలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన్ను ఐసియులో చేరి చికిత్స పొందుతూనే కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన స్నేహితుడు ప్రముఖ వేణువిద్వాంసుడు రాకేష్‌చౌరాసియా ఆదివారం వివరాలను వెల్లడించారు. 73 ఏళ్ల అమెరికా నివాసి అయిన తబలా వాద్య విద్వాంసుడు జాకిర్‌హుస్సేన్‌కు బిపి సంబంధిత ఆరోగ్యసమస్యలున్నాయని తెలుస్తోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక ఆసుపత్రిలో గుండెసంబంధిత సమస్యలతో గతవారం లోనే చేరినట్లు ఆయన స్నేహితుడు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను >>2



16-12pg2exHMNWJQE.qxd:16-12pg2exHMNWJQE.qxd 01/01/01 11:00 AM Page 1



## (శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణం-భాషా ప్రయుక్త రాష్ట్రా



ఆదివారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రులుపార్థసారధి,నారాయణ,అచ్చెన్నాయుడు,అనిత,ఎంపీలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

# ఇబ్బందులు తాత్కాలికమే..

>> గత పాలకుల పాపాలు కూడా గుర్తు ఉం చుకోండి.లక్షా పాతిక వేలకోట్ల విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. ఇప్పుడు కేంద్రంలో మన పరపతి పెరిగింది కాబట్టి నిధులు వస్తున్నాయి. సుస్థిర పాలనతోనే అభివృద్ధి సాధ్యం అని పవన్ కళ్యాణ్ తరచూ చెబుతుంటారు. రూ. 4 వేలు పెన్షన్ ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదు. ఇబ్బందులు తాత్కాలికంగానే ఉంటాయని,వాటిని అధిగమిస్తాం. మంచితో పాటు మనకు చెడు చేసిన వారిని గుర్తుపెట్టుకోవాలి. మీరు గుర్తు పెట్టుకుంటే రాష్ట్రం మూడు ముక్కలే అవుతుంది. సీఎంచంద్రబాబు నేతృత్వంలో 2025 మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఘనంగా చేస్తాం. పొట్టి శ్రీరాములు పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం, ఇంటిని మెమోరియల్‌గా చేస్తాం. రాజధాని అమరావతిలో స్మృతి వనం ఏర్పాటు చేస్తాం. 2047 నాటికి మన తెలుగువారంతా అగ్రకంగా అభివృద్ధి సాధించాలి. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.2030 లక్షలు ఉండాలి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**ఆ సంకల్పంతోనే పని చేస్తాం:** ఆ సంకల్పంతోనే మేమంతా కలిసి పని చేస్తాం. ఐటీ గురించి నాటి నుంచి నేటి వరకు మాట్లాడే ఏకైక వ్యక్తిని నేనే. ఒక్క బటన్ నొక్కితే చాలు ఏదైనా క్షణాల్లో పని జరుగుతుంది. రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా పారిపోయారు. మేము రూ.1650 కోట్లు ఆ బాకీ రైతులకు ఇచ్చాం. రైతు నుంచి ధాన్యం తీసుకున్న వెంటనే డబ్బులు పడే ఆలోచన చేస్తున్నామన్నారు ఇదంతా సీఎం చంద్రబాబు స్ఫూర్తితోనే జరుగుతుందన్నారు. చంద్రబాబు మార్గదర్శకంలోనే త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్ ను అమలు చేస్తున్నాం. ఒక్క మెసేజ్‌తో మీ సమస్యలు, ఇబ్బందులు తీరుస్తాం. ప్రజలు కూడా మా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి. దేశంలోనే ఆదర్శవంతంగా ఉండేలా సుపరిపాలన చేయాలనేది మా అభిమతం.అభివృద్ధి, సంక్షేమం, ఆదాయం లక్ష్యంగా పాలన సాగిస్తాం. ఒకేసారి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో సభలను నిర్వహించామన్నారు.ముఖ్యమంత్రి ఇచ్చిన ఆలోచన విధానంలో రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

## ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై డ్రోన్ దాడులు

>> ఉంచి పోలీసులు నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. రాకెట్ లాంచర్లతో మరు భూమిని యుద్ధభూమిగా మారుస్తున్నారని స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా బ్రతకలేక గిరిజనులు నలిగిపోతు న్నారని ఆదివాసీ సం ఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కరువ మం టే కప్ప కోపం వదల మంటే పాము కోపం అన్న చందంగా అటవీ గ్రామాల ప్రజల జీవితాలు అటు పోలీసులకు ఇటు మావోయిస్టులకు మధ్య నలిగిపోతున్నాయని ఇకనైనా ఉన్నతాధికారులు చొరవచూపి ఆదివాసీల జీవనం సాగిస్తున్నఆదివాసీలను కాపాడాలని కోరుతున్నారు.

## తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

>> ఐసీయులో ఉంచి చికిత్స అందించారు. ఆయన ఆరోగ్యపరిస్థితివిషమించడంతో ఆదివారం రాత్రి పొద్దుపోయాక తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తబలా విద్వాంసుడు అల్లారఖా పెద్దకుమారుడయిన హుస్సేన్ తండ్రి అడుగుజాడల్లోనే నడిచారు. భారతలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తబలతా విద్వాంసునిగా పేరుగాంచారు. ఐదు జర్మనీ అవార్డులు పొందారు. 66వ గ్రామీ అవార్డును తాజాగా ఈ ఏడాది సాధించారు. అంతర్జాతీయ కళాకారులతోకలిసి నిచేసారు. 1988లో పద్మశ్రీ 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్ పురస్కారాలు అందాయి.

# ఇక పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ

>> పరిస్థితి ఉండేదని సీఎం ఆనాటి పరిస్థితులను గుర్తుచేశారు. మొట్టమొదటిగా గుంటూరులో యువజన నవ్య సాహితీ సమితి ఏర్పడిందని.. ఆ తర్వాత వివిధ రూపాల్లో దాదాపు 50 ఏళ్ల పోరాటం తర్వాత, పొట్టి శ్రీరాములు గారు ప్రాణత్యాగం చేసిన తర్వాత 1953లో తెలుగు రాష్ట్రం వచ్చిందని వివరించారు. 1912లో గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో సంయుక్త సదస్సు ఏర్పాటు చేశారు. నిడదవోలులో పెద్ద సమావేశం పెట్టారు. తెలుగుజాతికి ఒక రాష్ట్రం కావాలని గట్టిగా అడిగారు. 1913లో ఆంధ్ర మహాసభ పెట్టి బాపట్లలో నినదించారు. పట్టాభి సీతారామయ్యగారు ఒక మాట అన్నారు. మనకు తమిళ మంత్రులు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చేలోపే బ్రిటిష్‌వారే స్వాతంత్రం ఇస్తారని. చివరికి అదే జరిగింది. 1948, మార్చిలో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విశాఖకు రాగా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం నిరసన వ్యక్తంచేస్తే.. అదే ఏడాది జూన్ 17న ధార్ కమిషన్ వేశారు. ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రం అవసరంలేదని ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఇలా రకరకాల సమస్యలు ఎదురయ్యాయి. చివరికి పొట్టిశ్రీరాములు త్యాగం ఫలితంగా తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. ఆయన 1901, మార్చి 16న ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని పడమటిపల్లిలో జన్మించారని.. స్వాతంత్రంతో పాటు సామాజిక ఉద్యమాల్లో పాల్గొని, షెడ్యూల్డు కులాల హక్కుల కోసం కూడా పోరాడిన సామాజిక వాది, మానవతా వాది పొట్టి శ్రీరాములు అని వివరించారు.

పొట్టి శ్రీరాములు త్యాగం, కొందరు రాజకీయ నాయకుల రాజీనామాలతో ఉద్యమం తీవ్రమై చివరకు 1952, డిసెంబర్ 19న ఆనాటి ప్రధాని నెహ్రూ దిగొచ్చి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇదీ చరిత్ర. ఆ తర్వాత రాజధాని ఏదనే దానిపై గందరగోళం తలెత్తింది. ప్రకాశం పంతులుగారు వంటివారు ఆలోచన చేసి కర్నూలు రాజధానిగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటుచేస్తామని చెప్పి శ్రీబాగ్ ఒప్పందం చేసుకున్నారు.ఇలా తాత్కాలికంగా నిర్ణయం తీసుకొని ముందుకెళ్లారు. ఆ తర్వాత 11 జిల్లాలతో రాష్ట్రం ఏర్పాటు బిల్లు 1953, ఆగస్టు 10న పార్లమెంటు ఆమోదించింది. తర్వాత 13 జిల్లాలు అయ్యాయి. 1953, అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా పాలన ప్రారంభమైంది. 1956, ఫిబ్రవరి 1న ఆనాటి ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు అసెంబ్లీలో విశాలాంధ్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 1956,నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి.. మొదటి ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి ప్రమాణం చేశారు. తర్వాతికాలంలో 1969లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, ఆపై ఇక్కడ జై ఆంధ్రా ఉద్యమం జరగడం.. ఇలా అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగువారంతా ఒకటే అని ఎన్టీ రామారావుగారు ముందుకెళ్లారు. తొలిసారిగా తెలుగువారందరినీ గుర్తుంచుకునేలా హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్‌పై విగ్రహాలు పెట్టారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన పేరుతో తెలుగు విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నేను వచ్చాక నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేశామని సీఎం వివరించారు.

**మహనీయుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది :** పొట్టి శ్రీరాములు పుట్టిన ఊర్లో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని, నీరు ఇవ్వడంతో పాటు వంతెన వేయాలని, హైస్కూల్ అభివృద్ధి చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి.. పద్ధతి ప్రకారం అన్ని పనులూ చేసి ఒక మెమోరియల్ ఏర్పాటుకు ముందుకెళ్తే దాన్ని కూడా తర్వాత వచ్చిన ప్రభుత్వం క్యాన్సిల్ చేసే పరిస్థితికి వచ్చారని సీఎం వెల్లడించారు. త్వరలోనే పొట్టి శ్రీరాములు పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుపెట్టుకావాల్సిన అవసరం ప్రతిఒక్కరికీ ఉందన్న ఆలోచనతోనే ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహనీయుల పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత రాష్ట్రంలోని అయిదు కోట్ల 50 లక్షల మందిపైనా ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలు చేసి దేశానికి దశ దిశను చూపించిన ఏకైక వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావుగారు. ఇలాంటి గొప్పవారి త్యాగాలందరినీ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. ప్రాంతీయ పార్టీ పెట్టినా.. దేశాభివృద్ధి దృక్పథంతో ముందుకెళ్లిన వ్యక్తి ఎన్టీ రామారావు అని వివరించారు. త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ఇబ్బందులను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం.. పొట్టి శ్రీరాములును గుర్తు పెట్టుకోవాలి.. మహాత్మా గాంధీని గుర్తు పెట్టుకోవాలి.. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను గుర్తుపెట్టుకోవాలి.. ఎన్టీ రామారావును గుర్తుపెట్టుకోవాలి.. మరోవైపు చెడుచేసిన వ్యక్తుల్నీ గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నా.. 2025, మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ప్రారంభమవుతుందని.. ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేద్దామని తెలిపారు. అమరావతిలో మెమోరియల్ పెట్టి.. ఆయన త్యాగాలను గుర్తుంచుకునేలా ఏమే చేయాలో అన్నీ చేస్తామని సీఎం చెప్పారు. పొట్టి శ్రీరాములు ఉన్న ఇంటిని స్మారకంగా అభివృద్ధి చేసి, శాశ్వతంగా గుర్తుంచుకునేలా చేస్తామన్నారు. ఈ సభా ప్రారంభానికి ముందు అందరూ పొట్టి శ్రీరాములు విగ్రహం, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు.

# డ్రగ్స్ ఫ్యాక్టరీ డాన్ డానిష్ చిక్నా అరెస్ట్

**ముంబయి, డిసెంబరు 15:** మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంకు అత్యంత సన్నిహితుడు డానిష్ మర్చెంట్ అలియాస్ డానిష్ చిక్నాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాఫియా డాన్ నిర్వహించే డ్రగ్ ఫ్యాక్టరీకి సంబంధించిన కార్యకలాపాలను డోంగ్రి ప్రాంతంలో ఇతడే చూస్తుంటాడని సమాచారం. ఆతడితోపాటు మరో ఖాదిర్ గులామ్‌షేక్ అనే వ్యక్తినికూడా అరెస్టుచేసారు. మహ్మాద్ అషికరుర్ షిదుర్ రహ్మాన్, రేహాన్ షకీల్ అన్సారి అనే ఇద్దరు వ్యక్తులను గతనెలలో పోలీసులు అరెస్టుచేసారు. వారినుంచి రాబట్టిన సమాచారంమేరకు తాజాగాచిక్నాను అదుపులోకి తీసుకున్నారు. గత నవంబరు 8వ తేదీ 144 గ్రాముల డ్రగ్స్‌తో రహ్మాన్‌ను మెరైన్‌లైన్ స్టేషన్ పరిధిలో తొలుత అరెస్టుచేసారు.



ఆదివారం పటేల్ చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళిని అర్పించిన సిఎం ,డిప్యూటీ సిఎం

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ సమైక్యత,సంఘటిత,సర్వస్వాతంత్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.ఆయన దేశంలో స్వాతంత్ర రాజ్యాలను పాలించేందుకు ప్రయత్నించి శక్తులన్నింటిని అదుపు చేసి,వాటి దేశంలో విలీనం చేసారన్నారు.సర్ధార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.ఆయన జాతి ఎన్నటికి మరువలేనిదన్నారు.రోజు భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా మన్ననలు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి. ఈ సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్.ఈ సందర్భంగా ఆయన పటేల్ సేవలను కొనియాడారు.

# 'జమిలి' వాయిదా?

>> శీతాకాల సమావేశాలు 20వ తేదీతో ముగుస్తాయి. అంటే వచ్చే శుక్రవారంతో సభ దీర్ఘకాలం పాటు వాయిదాపడనుంది. ఈ క్రమంలో ఈకాలవ్యవధిలోనే బిల్లులు ఆమోదింపచేసుకునేందుకు మోడీ ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోంది. అలాంటివేళ ఇలా చివరినిమిషంలో బిల్లు ఆమోదంపై వెనక్కితగ్గడంపై పలు సందేహాలకు తావిస్తోంది. రివైజ్‌చేసిన లోక్‌సభ బిజినెస్ అజెండాలో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులులేవు. ఈసమావేశాల్లోనే జమిలి బిల్లులు పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు పలువురు కేంద్ర మంత్రులు ఇప్పటికే ప్రకటించారు. అలాంటి వేళ ఈ బిల్లులు ఆమోదింపచేసుకునేందుకు మోడీ ప్రభుత్వం సందిగ్ధంలో పడడంపై సర్వత్రా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## సాగునీటి సంఘాలు ఎన్డీయె ఖాతాలోకి

>> కూరుపేట మండల కుడితిపాళెం సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెదేపా వైకాపా నాయకులు గొడవ పడ్డారు. వింజమూరు మండలం కిస్తీపురంలో రెండు పార్టీల నాయకులు వాదోపవాదాలకు దిగడంతో పోలీసులు చెదరగొట్టారు. కొండాపురం మండలం ఇస్కదామెర్లలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులతో ఎన్నిక వాయిదా పడింది. సైదాపురం మండలంలోని గిద్దలూరు సాగునీటి సంఘాల ఎన్నిక వాయిదా వేశారు. ఏఎస్ పేట మండలం అబ్బీపురంలో జనసేన నాయకులు పోలింగ్ కేంద్రం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం నవగాం నీటి సంఘం ఎన్నికల్లో వివాదం చోటుచేసుకుంది. పనుకువలస ప్రాదేశిక నియోజకవర్గంలో ఎన్నికల సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకుపోయారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం గణపవరంలో రెండు వర్గాల తోపులాటతో నీటి సంఘం ఎన్నిక వాయిదా పడింది.కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని నీటిసంఘం ఎన్నికల్లో రెండు వర్గాలు గొడవపడటంతో అధికారులు ఎన్నిక నిలిపివేశారు.

# నేడు పోలవరానికి సిఎం చంద్రబాబు

>> సిబ్బందికి తగు సూచనలుచేశారు. హెలిపాడ్ నుంచి ప్రాజెక్ట్ పనుల ప్రాంతాల వరకు సీఎం వెళ్లే అవకాశమున్నచోట్ల వరకు సీఎంకాన్వాయ్ ట్రైల్‌రన్ ను అధికారులు నిర్వహించారు. ప్రాజెక్ట్ ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తును ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు, ఎస్పీలు తెలిపారు. అక్కడే ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రూపొందించిన వర్క్ షెడ్యూల్‌ను సీఎం ప్రకటించనున్నారు. పోలవరం ప్రాజెక్ట్, హంద్రీనీవతో పాటు ఇరిగేషన్ ప్రాజెక్టులు, వాటర్ పాలసీలపై ఈనెల 3న సీఎం చంద్రబాబు సమీక్షించారు. పోలవరం ప్రాజెక్ట్ పనులపై షెడ్యూల్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించి, అక్కడే షెడ్యూల్ విడుదల చేసేలా సన్నాహాలు చేయాలని సీఎం సూచించారని వివరించారు. షెడ్యూల్ ప్రకారం ఒక్క రోజు కూడా తేడా లేకుండా పనులు జరగాలని సీఎం ఆదేశించారని నిమ్మల అన్నారు. ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి తిరిగి పోలవరం పనులను పునఃప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు. ఒక్క క్షణం కూడా వృథా కాకుండా పోలవరం పనులు చేపట్టాలని సీఎం సూచించారని మంత్రి తెలిపారు. జనవరిలో డయాఫ్రమ్ వాల్ పనులు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. పోలవరం పునరావాస పనులు కూడా త్వరలోనే చేపడతామని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం, భూసేకరణ తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించి, పోలవరం సకాలంలో పూర్తి చేస్తామని తేల్చిచెప్పారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర, రాయలసీమకు తీసుకెళ్తామని మంత్రి నిమ్మల వెల్లడించారు. రాయలసీమ సాగు, తాగు నీరు అందించేందుకు హంద్రీనీవ కాలువ సామర్థ్యం పెంచేలా లైనింగ్, వైండనింగ్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 15/12/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 286907
2nd Prize Rs.7000/- 88751
3rd Prize Rs.3500/-
15065 32504 38586 41805 69784
71995 72568 75141 78196 84839
4th Prize Rs.200/-
1611 4053 4315 5019 6308
6414 7737 8794 9830 9880
5th Prize Rs.100/-
1018 2044 3220 3604 5003
5886 5988 6598 7708 8381
6th Prize Rs.50/-
0118 2007 3825 5230 6405 8170
0123 2050 4075 5349 6447 8250
0199 2373 4130 5400 6451 8253
0479 2566 4141 5422 6462 8338
0636 2726 4401 5464 6527 8549
1025 2887 4422 5552 6622 8883
1042 3034 4491 5571 6623 8980
1084 3170 4610 5771 6629 9283
1202 3188 4617 5838 6689 9303
1245 3191 4705 5874 6898 9342
1425 3264 4944 5935 7045 9426
1471 3321 4982 5966 7551 9496
1648 3355 5029 6077 7802 9685
1793 3379 5037 6083 7912 9872
1903 3677 5176 6317 7983 9947
1925 3688 5178 6344 8099
1938 3735 5224 6370 8123

**SINGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 114864
2nd Prize Rs.7000/- 96412
3rd Prize Rs.3500/-
13758 39443 48078 67354 68607
81373 87073 88972 89678 91262
4th Prize Rs.200/-
0758 1000 1356 1629 2565
6254 7408 8043 8900 9718
5th Prize Rs.100/-
1098 2818 3142 3722 4136
4979 6217 6338 6431 9995
6th Prize Rs.50/-
0358 2321 3914 5124 6977 8752
0408 2325 3977 5174 7266 8881
0418 2339 3980 5196 7498 9044
0566 2530 4124 5267 7602 9056
0629 2732 4126 5682 7628 9166
0707 2737 4131 5685 7676 9257
0884 2763 4387 5721 7814 9283
0927 2771 4496 5866 7885 9341
0971 2811 4501 6133 7981 9406
1056 2921 4632 6180 8031 9511
1077 2976 4653 6249 8107 9692
1453 3181 4708 6423 8163 9697
1497 3196 4803 6435 8192 9737
1712 3416 4820 6590 8298 9753
1736 3451 4840 6655 8388 9959
2025 3552 4873 6658 8423
2267 3846 4903 6854 8732

## THE GOVERNMENT OF BODOLAND
Results of 15/12/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 698977
2nd Prize Rs.7000/- 47412
3rd Prize Rs.3500/-
03848 08526 10990 20608 24696
27899 34625 57561 90361 99939
4th Prize Rs.200/-
1274 1916 6694 7300 8036
8657 8748 9004 9021 9054
5th Prize Rs.100/-
1786 2306 5051 5339 6152
6261 6771 6774 7242 7404
6th Prize Rs.50/-
0087 1674 3392 5022 6202 8083
0150 1832 3414 5035 6301 8247
0252 1871 3478 5144 6600 8520
0259 1936 3603 5228 6652 8685
0267 1980 3822 5351 6790 8848
0290 1997 4031 5377 6982 8870
0358 2045 4108 5418 6991 8881
0487 2189 4379 5472 7160 8993
0542 2354 4399 5537 7247 8996
0567 2596 4400 5613 7319 9146
0663 2611 4488 5628 7605 9158
0853 2689 4490 5654 7728 9544
1047 2749 4492 5687 7861 9714
1076 2969 4616 5765 7865 9776
1176 3037 4749 5857 7988 9905
1587 3054 4838 5878 7989
1662 3267 4936 6067 8038

**NALLANERAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 237773
2nd Prize Rs.7000/- 21538
3rd Prize Rs.3500/-
18337 28884 40986 41509 48028
53816 58903 97304 97482 97589
4th Prize Rs.200/-
0384 1906 2948 4123 4394
4529 5135 6415 7743 8406
5th Prize Rs.100/-
0001 0075 0184 0621 4593
6572 7247 9232 9400 9412
6th Prize Rs.50/-
0023 1246 3005 5054 6721 7892
0030 1393 3019 5087 6853 8187
0099 1428 3351 5196 6868 8233
0119 1553 3465 5235 6948 8344
0308 1580 3593 5265 7033 8654
0343 1732 3810 5374 7036 8657
0424 1874 4102 5404 7145 9060
0426 1891 4167 5474 7153 9139
0492 1987 4193 5625 7204 9178
0656 1990 4246 5665 7219 9319
0817 2047 4282 5674 7315 9364
0845 2122 4295 6012 7328 9365
1118 2524 4454 6053 7379 9792
1139 2578 4551 6066 7396 9793
1188 2786 4627 6156 7739 9811
1201 2920 4696 6454 7806
1238 2954 4839 6660 7857

**KUIL SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 410769
2nd Prize Rs.7000/- 81372
3rd Prize Rs.3500/-
22177 39332 39868 48089 61224
73029 79388 84896 94019 95823
4th Prize Rs.200/-
0401 0475 0868 1290 2146
2757 6018 9047 9421 9472
5th Prize Rs.100/-
1716 2216 4116 4551 5652
5734 7371 7406 7535 9152
6th Prize Rs.50/-
0137 2770 5105 6180 7299 8761
0156 2957 5175 6192 7301 8833
0166 3004 5221 6354 7309 8845
0199 3110 5273 6518 7511 9148
0310 3223 5311 6531 7617 9149
0544 3424 5339 6883 7705 9239
0698 3828 5433 6896 7950 9275
1071 3835 5450 6943 7992 9333
1098 3863 5697 6956 8224 9339
1241 3977 5721 7059 8372 9405
1282 4257 5728 7126 8458 9504
1558 4347 5765 7130 8475 9681
1641 4471 5786 7136 8531 9746
1991 4542 5930 7257 8555 9771
2260 4680 6114 7259 8625 9886
2439 4733 6133 7273 8672
2499 4746 6176 7284 8736

**ROSA SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 749947
2nd Prize Rs.7000/- 83944
3rd Prize Rs.3500/-
16966 17994 21552 21985 22805
24013 33539 35256 46225 53781
4th Prize Rs.200/-
2083 3533 3671 4008 4902
6714 8096 8572 8883 9148
5th Prize Rs.100/-
0140 0839 1161 1171 2325
4275 4338 5469 7594 9034
6th Prize Rs.50/-
0134 1708 3271 4747 6415 8306
0151 1794 3443 4989 6476 8401
0177 1964 3444 5005 6682 8547
0200 2025 3575 5195 6733 8625
0374 2112 3661 5262 6770 9062
0429 2215 3668 5308 6825 9091
0457 2261 3802 5653 6845 9225
0517 2368 3908 5685 6855 9235
0564 2576 3986 5693 6881 9416
0657 2608 4000 5699 7153 9534
0740 2717 4153 5860 7709 9717
0869 2808 4379 5904 7963 9739
1014 2809 4383 6010 8109 9874
1045 2883 4395 6052 8184 9935
1290 3080 4445 6095 8188 9975
1314 3090 4637 6228 8254
1379 3262 4736 6362 8261

**KUMARAN SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 483338
2nd Prize Rs.7000/- 68320
3rd Prize Rs.3500/-
05630 12088 31262 44625 51009
52936 53806 63446 77143 78910
4th Prize Rs.200/-
1713 3027 3041 4196 4909
5349 6421 7482 8246 8974
5th Prize Rs.100/-
0289 1365 3165 3897 4855
5390 6488 7053 8112 8500
6th Prize Rs.50/-
0091 1499 3562 5343 7777 8891
0156 1539 3777 5412 7783 8922
0211 1673 3802 5994 7914 9067
0283 1910 3949 6129 7978 9083
0381 2115 4121 6584 8044 9139
0458 2460 4149 6605 8073 9149
0576 2586 4197 6686 8135 9290
0605 2644 4254 6690 8300 9430
0702 2739 4616 6760 8482 9537
0798 2818 4706 6955 8496 9623
0877 2836 4828 7095 8506 9722
0906 3028 4910 7244 8528 9785
0939 3035 5047 7417 8585 9851
1100 3121 5092 7504 8706 9949
1271 3160 5213 7664 8836 9972
1283 3348 5265 7675 8841
1471 3443 5275 7762 8842

**VISHNU SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 532179
2nd Prize Rs.7000/- 42122
3rd Prize Rs.3500/-
03320 21346 27678 39727 70199
74343 77807 83297 86518 95974
4th Prize Rs.200/-
0225 0483 0951 1973 4437
5589 5897 6575 7718 8607
5th Prize Rs.100/-
2213 2735 3944 4895 5027
5960 8249 8715 8861 9997
6th Prize Rs.50/-
0101 1937 3621 5571 6635 8453
0367 2097 3841 5719 6697 8470
0600 2304 3861 5735 6981 8659
0629 2329 3927 5822 6996 8701
0662 2331 3939 5824 7055 8896
0745 2452 4014 5856 7056 8955
0988 2750 4436 5887 7061 9018
1316 2842 4499 5913 7114 9127
1360 2874 4613 6053 7123 9371
1375 2879 4775 6136 7533 9466
1398 2917 4868 6184 7642 9533
1434 3039 5140 6201 8062 9566
1513 3151 5288 6243 8113 9868
1572 3254 5348 6255 8163 9926
1768 3316 5352 6270 8215 9946
1794 3580 5485 6344 8284
1800 3594 5548 6362 8434

**DEAR SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 462742
2nd Prize Rs.7000/- 46714
3rd Prize Rs.3500/-
07877 10101 19369 42523 49498
50354 57728 74348 76848 81917
4th Prize Rs.200/-
1534 1605 3130 4975 5046
6820 7053 7556 7811 8610
5th Prize Rs.100/-
0263 0693 0814 1162 2052
2218 6409 7474 8145 9806
6th Prize Rs.50/-
0203 1640 2790 4754 6484 8238
0291 1687 2913 4758 6611 8249
0336 1723 2930 4781 6663 8313
0392 1728 3157 5309 6680 8317
0472 2008 3158 5430 6694 8388
0505 2009 3233 5431 6720 8474
0852 2054 3271 5432 6987 8525
0918 2116 3316 5509 6996 8881
0932 2135 3317 5537 7013 8942
0941 2216 3400 5738 7036 9195
1096 2230 3772 5828 7144 9315
1113 2304 3895 5926 7302 9598
1320 2315 3966 5977 7615 9670
1331 2318 4254 5979 7763 9807
1391 2441 4377 6076 8028 9864
1395 2450 4473 6162 8159
1415 2473 4598 6213 8196

**THANGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 879185
2nd Prize Rs.7000/- 15603
3rd Prize Rs.3500/-
01346 10030 16756 17313 21058
58066 61811 75612 79453 86870
4th Prize Rs.200/-
0608 2259 3617 4541 5842
6479 7570 7964 8602 9798
5th Prize Rs.100/-
0342 2247 3860 4405 4856
5577 5947 7543 7768 9549
6th Prize Rs.50/-
0125 2153 4073 6011 7089 8835
0331 2202 4150 6072 7561 8947
0348 2320 4256 6162 7813 8976
0542 2501 4275 6167 7835 9051
0730 2502 4389 6178 7849 9176
0852 2504 4558 6188 7951 9196
0992 2542 4804 6216 7960 9294
1019 2683 4914 6363 8240 9343
1094 2717 5018 6472 8338 9361
1363 2910 5032 6611 8379 9402
1481 2927 5045 6667 8504 9463
1604 3209 5105 6710 8531 9562
1724 3328 5203 6716 8558 9721
1744 3421 5441 6841 8616 9829
1776 3545 5628 6982 8652 9917
1970 3610 5777 7000 8704
1977 3852 5858 7055 8781

**SWARNALAXMI SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 468599
2nd Prize Rs.7000/- 81400
3rd Prize Rs.3500/-
13234 24856 35645 46345 57466
68405 68997 79958 81200 92527
4th Prize Rs.200/-
0432 0663 2690 3220 3760
3781 6319 6666 7834 9715
5th Prize Rs.100/-
1168 1300 2114 2187 4447
4602 7542 8453 9884 9976
6th Prize Rs.50/-
0083 1880 3495 5272 6920 8832
0087 1884 3520 5294 6935 8942
0156 1977 3629 5470 7275 9007
0450 2026 3757 5491 7403 9025
0754 2098 3949 5757 7409 9065
0797 2341 4020 5794 7476 9448
0953 2483 4132 5802 7553 9449
1031 2657 4219 5827 7590 9470
1236 2689 4238 5927 7831 9498
1528 2839 4548 5971 7969 9506
1641 2957 4658 5972 7970 9519
1727 3057 4714 6369 8092 9592
1743 3152 4964 6481 8235 9692
1810 3218 5047 6597 8389 9950
1835 3334 5048 6634 8395 9998
1853 3457 5060 6799 8570
1874 3494 5157 6855 8719

**LION SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 523738
2nd Prize Rs.7000/- 91798
3rd Prize Rs.3500/-
12363 23463 34192 34949 45741
56775 67453 78418 78811 89753
4th Prize Rs.200/-
3310 3372 3970 4038 4585
6241 6327 6890 9308 9720
5th Prize Rs.100/-
0151 1062 1526 1773 2398
3651 5808 7964 9038 9637
6th Prize Rs.50/-
0055 1781 3536 5443 6954 8224
0057 1928 3666 5533 7151 8226
0098 2157 3807 5597 7160 8413
0236 2186 3835 5789 7209 8554
0257 2482 3842 5828 7358 8655
0285 2836 4049 5896 7410 8680
0764 2861 4158 5957 7569 9201
1364 2903 4174 6111 7666 9366
1398 3048 4222 6145 7667 9420
1479 3070 4300 6185 7797 9454
1491 3079 4387 6216 7806 9582
1542 3249 4718 6453 7886 9650
1637 3257 4865 6579 7909 9710
1709 3262 4889 6705 8042 9776
1716 3273 5004 6771 8112 9877
1740 3385 5147 6814 8113
1753 3485 5412 6850 8208



విజయవాడ పుస్తక మహోత్సవ నిర్వహణకు మంచి స్థలం కోసం పవన్ కల్యాణ్‌కు వినతిఇ పత్రం అందిస్తున్న బుక్‌పెస్టివల్ నిర్వాహక సంఘ ప్రతినిధులు

# మాతృ భాషపై నవతరంలో ప్రేమాభిమానాలు పెంచాలి

## విజయవాడ పుస్తక మహోత్సవానికి మంచి స్థలం ఇస్తాం: డి.సిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృ భాషపట్ల నవతరంలోనూ, చిన్నారుల్లోనూ ప్రేమాభిమానాలు పెంచడంన కీలక కర్తవ్యం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యానించారు. రచయితల గొప్పదనాన్ని తెలియచేసేలా తెలుగు సాహితీ యాత్రలు నిర్వహించే దిశగా ప్రణాళికలు రూపొందించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు తెలిపారు. శ్రీశ్రీ, గురజాడ, చలం, గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ, తిలక్, దేవులపల్లి కృష్ణశాస్త్రి లాంటి గొప్ప కవులు, రచయితల స్వస్థలాలు, అక్కడ వారి జ్ఞాపకాలను కాపాడటం ద్వారా, వారి సాహిత్య సేవలు తెలిపే స్మారక కేంద్రాలు నిర్మాణం ద్వారా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చన్నారు. ఆదివారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ప్రవన్ కల్యాణ్ గారిని విజయవాడ బుక్ ఫెస్టివల్ కమిటీ ప్రతినిధులు కలిశారు. 35 సంవత్సరాల నుంచి విజయవాడలో దిగ్విజయంగా పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెబుతూ అందుకు సంబంధించిన వివరాలను తెలిపారు. కొద్ది సంవత్సరాలుగా పుస్తక మహోత్సవ నిర్వహణకు అవసరమైన మైదానం కూడా పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని వివరించారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని ఉప ముఖ్యమంత్రివర్యులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "ఆధ్యాత్మిక పర్యాటకం, సాహస క్రీడలతో కూడిన పర్యాటకం, చారిత్రక స్థలాల పర్యాటకం ఉన్న విధంగానే సాహితీ పర్యాటకం కూడా రావాలి. తెలుగు భాషకు సేవలందించిన కవులు, రచయితలు స్వస్థలాలు, నివసించిన ప్రదేశాలు, వారి జ్ఞాపకాలు ఉన్న ప్రాంతాలను, ప్రముఖ గ్రంథాలయాలను భాషాభిమానులు, విద్యార్థులు సందర్శించేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వేటపాలెం గ్రంథాలయం, రాజమహేంద్రవరం గౌతమి గ్రంథాలయం, కడప సి.పి.బ్రౌన్ గ్రంథాలయం లాంటి ప్రముఖ గ్రంథాలయాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయి. వీటినీ, కవులు, రచయితల నివాసాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటు చేయవచ్చు. ఇది తెలుగు భాష అభివృద్ధితోపాటు, పర్యాటక రంగం విస్తరణకు దోహదపడుతుంది. ఈ అంశంపై భాషా - సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలి. ఈ దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచనలు చేస్తుంది" అన్నారు. ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రతినిధులు టి.మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య గొల్ల నారాయణ రావు, శ్రీమతి సందీపని పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.12.28
ఆరుద్ర రా.1.13
వర్జ్యం : ఉ.10.20-11.51
దు.ము.12.33-1.17, 2) మ.2.46-3.30
శుభసమయం : ఉ.6.30-7.15,
మ.3.30-4.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఒకరి ప్రమేయం వలన ఎంతో వివాదాస్పదం అవుతుందనుకున్న పని సానుకూల పడుతుంది.

**వృషభం :** నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమీకరణ చేసుకుంటారు.

**మిథునం:** సాంకేతిక కారణాల వలన పనులు నిదానంగా సాగుతాయి. ఆలసత్వం ఏర్పడుతుంది.

**కర్కాటకం :** హాని కలిగించే నిజం కన్నా హాయి గొలిపే అపద్ధమే మేలని గ్రహించండి. ధనలాభం.

**సింహం:** గతంలో దూరమైన సన్నిహిత వర్గం తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి.

**కన్య :** కొన్ని బాధ్యతల నుండి ఉద్దేశ్య పూర్వకంగానే తప్పుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** అర్హతలను నిర్దేశించేది ధనమేనని రూఢీ చేసుకుంటారు. వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఆహార నియమాలు పాటించడం అన్ని విధాలా శ్రేయస్కరం. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** మీరు ఎంతగా శ్రమించిన పనులు నిదానంగా సాగుతాయి. బంధువుల కలయిక.

**మకరం:** ఉపయుక్తం లేని ఖర్చులు చోటు చేసుకుంటాయి. మిత్రబృందాలు అండగా నిలుస్తాయి.

**కుంభం:** అచిరకాలంలోనే బంగారు బాటగా భవిష్యత్తు కనబడుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** కఠినమైన నిర్ణయాలను తీసుకుంటారు. వాటిని అమలు పరచడానికి సమయం కోసం వేచి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-12Pg3exHMNWJQEC.qxd:16-12Pg3exHMNWJQEC.qxd 01/01/01 10:27 AM Page 1



## జగన్ జన్మదినం రోజున సేవా కార్యక్రమాలు: పార్టీ శ్రేణులకు వైఎస్సార్సీ పిలుపు

**విజయవాడ డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం, ఆ రోజు కార్యక్రమంలో అందరూ మమేకం కావాలని కోరింది. ఎమ్మెల్యేలు, పార్టీ కో-ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుని పార్టీ నేతలు, నాయకులు , కార్యకర్తలు, అభిమానులను భాగస్వామ్యం చేస్తూ జగన్ పుట్టినరోజు వేడుకలు అన్ని స్థాయిలో ఘనంగా నిర్వహించాలని నిర్దేశించింది.

## వరికి పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు 31 దాకా గడువు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతులను ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 15 ఆఖరు తేదీగా ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వరి పంటకు మాత్రం ఈ అవకాశాన్ని ఈ నెలాఖరు వరకు పెంచింది. బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులు బ్యాంకుల ద్వారా బీమా ప్రీమియం చెల్లించాలి. రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నేరుగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ రైతులు బీమా ప్రీమియం చెల్లించకపోతే, వారికి ప్రభుత్వ బీమా పథకం వర్తించదు. కనుక రైతులంతా బీమా ప్రీమియం చెల్లించి, తమ పంటలకు బీమా చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. రాష్ట్రంలోని 2024-25 సంవత్సరానికి రబీ సీజన్‌కు పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు వ్యవసాయ అధికారులతో సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు రైతులు ప్రీమియం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. దీంతో అన్ని జిల్లా నుంచి మండలం వరకు వ్యవసాయ అధికారులు రైతులు బీమా చెల్లింపునకు చర్యలు చేపట్టారు. డిసెంబర్ 15న ఆఖరు తేదీగా నిర్ణయించారు. రేపటితో గడువు ముగియనుండడంతో అన్ని జిల్లాల్లో ఏవోలు, రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు రంగంలో దిగి రైతుల చేత బీమా ప్రీమియం కట్టించేందుకు చర్యలు చేపడుతున్నారు. అయితే వరికి మాత్రం ఈ నెల 31 వరకు ప్రీమియం చెల్లింపులు చేసేందుకు గడువు పెంచారు. బీమా ప్రీమియం పంట పంటకు వేర్వేరుగా ఉంటుంది. రైతుల వాటా కింద వరికి ఎకరాకు రూ. 638, శనగకు ఎకరాకు రూ.486, వేరుశనగకు ఎకరాకు రూ.486, జొన్నకు ఎకరాకు రూ.319, పెసలకు ఎకరాకు రూ.273, మినుములకు ఎకరాకు రూ.288, నువ్వులకు ఎకరాకు రూ.182, సన్‌ఫ్లవర్‌కు ఎకరాకు రూ.304 రైతులు చెల్లించాల్సి ఉంటుంది. ఉల్లి, టమాటతో పాటు ఇతర పంటలకు కూడా బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

# పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ త్యాగఫలమే భాషా ప్రయుక్త రాష్ట్రాలు

### - సమాచార మంత్రి పార్థసారధి
### - పటేల్, శ్రీరాములుకు ఘనంగా నివాళులు



అమరజీవి ఆత్మార్పణ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న మంత్రి పార్థసారధి

**విజయవాడ డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజికవాది, మానవతావాది అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మర్పణ దినోత్సవాన్ని విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధం వేడుకలను నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు హాజరుకాగా, మంత్రి పార్థసారథి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గుర్తింపు వచ్చిందన్నారు. పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ అడుగుజాడల్లో చురుకుగా పాల్గొని పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించారని గుర్తుచేశారు. అలాగే అంటరానితనం రూపుమాపాలని విశేషంగా కృషి చేశారు. ఆయన బలిదానం చేసిన రోజున వర్ధంతి వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన త్యాగనిరతిని భవిష్యత్ తరాలు సైతం గుర్తించేలా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అరాచక పాలన చేసిందని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలు చేశారని, దీంతో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఆఖరుకు పోలవరం ను సైతం నాశనం చేశారని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలను అమ్ముకోలేని స్థితి గత ప్రభుత్వ పాలనలో ఉందన్నారు. సీఎం చంద్రబాబు హైదరాబాద్ కు మణిమకుటంగా సైబరాబాద్ ను నిర్మించారని, అలాగే మన రాష్ట్రంలో కూడా సైబరాబాద్ నిర్మిస్తారాని, మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. స్వార్థ పరమైన వ్యక్తులు అధికారపీఠం ఎక్కితే ఏం నష్టం జరుగుతుందో గత ఐదేళ్లలో జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించకుండా నాశనం చేశారని, గత ప్రభుత్వ పాలన వల్ల భూముల ధరలు పడిపోయాయని మండిపడ్డారు. మరో సైబరాబాద్ నిర్మాణం ఏపీలో సీఎం చంద్రబాబు విజన్ వల్ల ఏర్పాటు అవుతుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. విజయవాడలోని టీడీపీ ఆఫీసులో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి వచ్చే ఏడాది నుంచి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహిస్తాం అని తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో మంత్రిపార్థసారథి మాట్లాడుతూ వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది. స్వార్థ పరమైన వ్యక్తులు అధికారపీఠం ఎక్కితే ఏం నష్టం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. పోలవరం నిర్మించకుండా నాశనం చేశారు. గత ప్రభుత్వ పాలన వల్ల భూముల ధరలు పడిపోయాయి. రైతుల ధాన్యంకిడబ్బులు ఇవ్వకపోతే మేమే అధికారంలోకి వచ్చాక డబ్బులు చెల్లించాం. మరో సైబరాబాద్ నిర్మాణం ఏపీలో చంద్రబాబు విజన్ వల్ల ఏర్పాటవుతుంది. వచ్చే ఏడాది నుంచి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహిస్తాం అని అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ ఆంధ్రులు ఆరంభశూరులన్న చోటే అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సాధించి మనకు విముక్తి కల్పించారన్నారు. మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు మదరాసీలని పిలిచేవారని, ఆ రాష్ట్రం వాళ్లు మనల్ని హీనంగా చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితుల్లో పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడటమే కాకుండా ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు మన జాతిపిత మహాత్మగాంధీ చేత నువ్వు గట్టివాడివయ్యా అని కితాబు పొందారన్నారు. ఆయన ప్రాణత్యాగ ఫలమే దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూమత మయిందన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను శాలువాలు, మెమోంటాలతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అతిధుల చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఏవీని ప్రదర్శించారు. కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావ్, శ్రీరాం రాజగోపాల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పెళ్లి శుభలేఖ అందించిన పివి సింధు



**విజయవాడ, డిసెంబరు15, ప్రభాత వార్తప్రతినిధి:** ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్స్ పతక విజేత పి.వి.సింధు త్వరలో వైవాహిక జీవితంలో అడుగుపెడుతున్నారు. తన పెళ్ళి శుభలేఖను పీవీ సింధు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు స్వయంగా అందించారు. ఆదివారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందించారు. సింధు ఆమె తండ్రి ఒకప్పటి జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పి.వి. రమణతో కలిసి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి వచ్చారు. ఆమె శుభలేఖ అందించిన పవన్ వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అతి చిన్న వయస్సు నుంచి బ్యాడ్మింటన్ కేరియర్‌ను ప్రారంభించి, దేశ ఖ్యాతి విఖ్యాత పివి సింధు తెలుగువారందరికి గర్వకారణమన్నారు. ఆమె వివాహానికిగాని, రిస్పెషన్‌గాని వస్తానని పవన్‌కు చెప్పారు. వివాహం తరువాత కుడా సింధు తన కేరియర్‌ను కొనసాగించి రాష్ట్రానికి దేశానికి వివిధ టోర్న్‌మెంట్‌లో పతకాలు తెవాలని ఆకాంక్షించారు. సింధు మరి కొద్ది సేపట్లో సీఎం చంద్రబాబును కలిసే అవకాశం ఉంది.

## బిఆర్ఎస్ పోరాటఫలితమే ప్రభుత్వ గురుకులాల బాట

### - తిరుమలలో తెలంగాణ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో గురుకులాల్లో అధ్వాన్న పరిస్థితులు ,విద్యార్థుల ఇబ్బందులపై బిఆర్ఎస్ పోరాట ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల బాట పట్టిందని బిఆర్ఎస్ మాజీమంత్రి, ఎంఎల్‌సి సత్యవతిరాథోడ్ అన్నారు. తెలంగాణాలో గత ప్రభుత్వంలో ,ముఖ్యమంత్రిగా కెసిఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందని, ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని మళ్ళీ అదికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు వేచిచూస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆమె చెప్పారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆయుష్షు కలిగించాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరినట్లు చెప్పారు. టిటిడి ఆలయ అధికారులు మంచి దర్శనం చేయించారని సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఆమె కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పార్టీ నేతలుఆయన ఆశయాలు కొనసాగిస్తాం, ఆయన ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకుసాగుతామని నినాదాలు చేసారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి భారతదేశ చరిత్రలో అందరూ గర్వంగా, గౌరవంగా చెప్పుకునే నాయకత్వ లక్షణాలు కల్గిన వ్యక్తిగా, ఈ దేశానికి స్వాతంత్రం కావాలని, నాడు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలో ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. తెలుగు మాట్లాడేవారంతా ఒక ప్రాంతంలో, ఒక రాష్ట్రంలో ఉండాలని నిస్వార్ధంగా తెలుగు రాష్ట్రం ఏర్పాటు కావాలని ముందుకుసాగి, ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప మహానుభావుడు. ఆంధ్రులు ఆరంభ శూరులు కారని నిరూపించిన వారు ఆయన, ప్రొట్టి శ్రీరాములు త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్నాంనిస్వార్ధంగా తెలుగు జాతి కోసం ఆ మహానుభావుడు మరణించారు. సమాజంలో ఆయన ఆశయాలు ముందుకు తీసుకువెళ్ళే ప్రక్రియలో భాగంగా మా నాయకుడు జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకుసాగుతాయి, పొట్టిశ్రీరాములు గారికి మేం ఘనమైన నివాళులర్పిస్తున్నాం.

ఒక మహానాయకుడిగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను కొనసాగిస్తూ మేం ముందుకు సాగుతామని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అంకంరెడ్డి నారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ విద్యార్ధి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు రవిచంద్ర, వాణిజ్య విభాగం అధ్యక్షుడు చల్లా బ్రహ్మేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు. మాజీ సీఎం జగన్" ఎక్స్ " వేదిక అమర జీవికి నివాళిని అర్పించారు.

## నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం

### - మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు పొట్టి శ్రీరాములు త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసేందుకు ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా కూటమి ప్రభుత్వం నిర్ణయించి జరపడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములును త్యాగాలను మననం చేసుకున్న మంత్రి దుర్గేష్ ఘన నివాళి అర్పించారు.. డిసెంబర్ 15వ తేదీని ఆయన గౌరవార్థం ఆత్మార్పణ దినంగా నిర్వహించడం వల్ల ఆయన కృషి, త్యాగం భవిష్యత్ తరాలకు తెలియడమేగాక స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రం కోసం, దేశం కోసం, ప్రత్యేకించి తెలుగు జాతి కోసం ఆలోచించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి వివరించారు.. అంతేగాక భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడ య్యారన్నారు. మహాత్మా గాంధీ బోధించిన అహింస, ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసారన్నారు.

## ఎయిమ్స్‌లో మెషీన్‌ను ఉపయోగించి శరీర నిర్మాణ శాస్త్ర విభాగంలో శిక్షణ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎయిమ్స్ పరిధిలో డియోడయాగ్నోసిస్, అనాటమీ విభాగాలు సంయుక్తంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ముగిసింది ఇమేజ్‌గైడెడ్ మస్క్యులోస్కెలెటల్ ఇంటర్వెన్షన్‌లపై కాడెరిక్ వర్క్‌షాప్‌ను నిర్వ హించారు. ఇండియన్ రేడియోలాజికల్, ఇమేజింగ్ అసోసియేషన్ ది మస్క్యులో స్కెలెటల్ సొసైటీ ఆఫ్ ఇండియా సంరక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఎయిమ్స్ వైద్యవర్గాలు వివరించారు.. రెండు రోజుల కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 80 మంది ప్రతినిధులు పాల్గొన్నారు అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 10 మంది అధ్యాపకులు పాల్గొన్నారు, వీరు అత్యాధునిక ఎంఎస్‌కే జోక్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ జోక్యాలు వివిధ మస్క్యులోస్కెలెటల్ పాథాలజీల చికిత్సకు కీలకం మరియు పెద్ద శస్త్రచికిత్సలకు చాలా తక్కువ చొరబాటు పద్ధతిలో ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. 20 హై-రిజల్యూషన్ అల్ట్రా సౌండ్ మెషీన్‌ను ఉపయోగించి శరీర నిర్మాణ శాస్త్ర విభాగం సహాయంతో ఎనిమిది శవాలపై వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఇటువంటి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చాలా అరుదు మరియు రోగి ఫలితాలను మెరుగుపరచడానికి యువ రేడియాలజిస్టులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వర్క్‌షాప్ సమయంలో ప్రదర్శించ బడిన ఇమేజ్‌గైడెడ్ జోక్యాలు తరచుగా పగటి ప్రాతిపదికన, తక్కువ నొప్పితో మరియు తక్కువ ఖర్చుతో నిర్వహించబడతాయి, తద్వారా రోగులకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుంది.



శిక్షణలో పాల్గొన్న ఆయా విభాగాల వైద్యా విద్య బోధకులు

# తిరుమల సమాచారం

## కొండలరాయునికి వేడుకగా కార్తీకదీపం



**తిరుమల,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం చివరి ఆదివారం పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవానుడు ఆలయంలో, కొండపై నేతితో దీపోత్సవాలు వెలిగించారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా పౌర్ణమి, కృత్తికా నక్షత్రాన వేడుకగా నిర్వహిస్తారు. ఆదివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగించి గోవింద గోవింద నామస్మరణ చేశారు. తొలిసారిగా బంగారువాకిలిలోని సన్నిధి నుండి లోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగించారు. లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అంతా శుభాలు కలగాలని వేడుకున్నారు. గరుడసేవ కూడా రద్దుచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, విఎస్‌ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ నినాదంతో ప్రతిధ్వనించిన తిరుమల



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** కార్తీకమాసం చివరి ఆదివారం ఉదయం ఏడుకొండలపై జైశ్రీరామ్ నినాదం మారుమ్రోగింది. చివరి ఆదివారం ఉదయం వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామికి శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకంలో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపుతో బేడి ఆంజనేయస్వామిని వేదమంత్రోచ్చరణలతో స్తుతిస్తూ అభిషేకించారు. ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి వడపప్పు ప్రసాదం నివేదించి భక్తులకు పంపిణీ చేశారు.

## కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది :మంత్రి సవిత



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధికి అడుగులు వేస్తోందని, ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని రాష్ట్ర మంత్రి సవితతెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆమె చెప్పారు. ఆదివారం ఉదయం అనుచరులతో కలసి ఆమె ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ చక్రధర్ సరంగ్ సింగ్ ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుళ్ల దర్శనంతో ప్రత్యేక అనుభూతి :ఎమ్మెల్యే దగ్గుపాటి



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** అయ్యప్పస్వామి, శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని, దేవుళ్ళ కరుణాకటాక్షాలతో అనంతపురం నియోజకవర్గ ప్రజలు ఆనందంతో ఉండాలని వేడు కున్నామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. తన అను చరులతో కలసి ఆదివారం శ్రీవారిని విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులు అందుకున్నా : సినీనిర్మాత అశ్వనీదత్



**తిరుమల,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని సినీనిర్మాత అశ్వనీదత్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెళ్లికి వెలుతున్న ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

**అల్లూరు (నెల్లూరు), డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధిలోని వుడ్ హౌస్ పేట తెల్లగుంట మార్గమధ్యలో శనివారం అర్ధరాత్రి కొండ బిట్రగుంటకు పెళ్లి బృందంతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది ప్రమాదంలో ఇసుకపల్లి దళితవాడకు చెందిన నూనె దామాక్షమ్మ 40 ట్రాక్టర్ చక్రాల కింద పడి మృతి చెందగా ముగ్గురికి స్వల్ప గాయాలు ట్రాక్టర్లో సుమారు 20 మంది అదే గ్రామానికి చెందినవారు సంఘటన స్థలానికి అల్లూరుఎస్సై కిషోర్ బాబు పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మాస్టరం నిమిత్తం కావలి ఏరియా ఆసుపత్రికి తరలిచ్చినారు.

వార్త

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతుంటారు.

-అరిస్టాటిల్

# సంతానోత్పత్తికి అగచాట్లు!

అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి క్షీణత ఆదేశాలను కలవరపెడుతోంది. ఆధునికయుగంలో యువతముందు జీవితంలో స్థిరపడినతర్వాతనే పెళ్లి ఆపై పిల్లలు అన్న భావనకు రావడంతో దేశాల్లో వృద్ధుల జనాభా పెరుగుతోంది. ఫలితంగాఆర్థికాభివృద్ధిపరంగా కూడా ఎక్కువ వనరులు పెంచుకోలేని పరిస్థితులు ఏర్పడటం వృద్ధుల సంక్షేమానికి మరింతగా కార్యాచరణలు అమలుచేయాల్సి వస్తోంది. అందుకోసమే ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలు పెళ్లి, కుటుంబం, పిల్లలు వంటి బంధాలకు దూరం కావద్దని హెచ్చరిస్తున్నాయి. అంతేకాకుండా పిల్లల్ని కనేందుకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ఉన్న జపాన్, దక్షిణకొరియా, చైనా వంటి దేశాలు ఇప్పుడు సంతానోత్పత్తి సమస్యలతో సతమతం అవుతున్నాయి. ఈ దేశాల్లోని ప్రజలు పనిలోపడి పెళ్లిళ్లు చేసుకోవడం, పిల్లల్ని కనడంపై పెద్దగా ఆసక్తిని చూపించడం లేదు. దీనివల్ల ఇటీవలికాలంలో ఈదేశాల్లో జననాలరేటు మరీ తక్కువగా నవమోదవుతోంది. జపాన్‌లో సంతానోత్పత్తిరేటు చాలా ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో తగ్గిపోయింది. ఈక్రమంలోనే వృత్తిపరమైన ఒత్తిడి, వైకల్యం లేదా పని కారణంగా ప్రాణాలు కోల్పోవడం వంటివి ఎక్కువ జరుగుతున్నట్లు జపాన్ పాలకులు గుర్తించారు. వీటిని అరికట్టేందుకు ముందు జనాభావృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది జపాన్‌లోని ప్రస్తుత ప్రభుత్వం. అంతేకాకుండా పిల్లల్ని కనేందుకు వీలుగా కుటుంబంతో ఎక్కువ గడిపేందుకుగాను వారానికి నాలుగురోజులే పని విధానాన్నికూడా అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. ముందు ప్రయోగాత్మకంగా ఈవిధానం రాజధాని నగరం టోక్యోలో అమలు చేసి తర్వాత దేశవ్యాప్తం చేయాలన్నది జపాన్‌లోని ప్రభుత్వ నిర్ణయం. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తిరేటు 1.2కి తగ్గడం గతఏడాది ఆదేశంలో 7.27 లక్షలమంది పిల్లలు మాత్రమే జన్మించడం వంటివి ఆందోళన కలిగిస్తోంది. జనాభాలో స్థిరత్వం ఉండాలంటే సంతానోత్పత్తి రేటు 2.1గా ఉండాలని ఆదేశ సంక్షేమశాఖ, అర్థగణాంక శాఖలు సూచనలు చేసాయి. 2008లో ఆ దేశం జనాభా 12.8 కోట్లుగా ఉంది. రానురాను యువతలలో వస్తున్న మార్పుల కారణంగా 2060 నాటికి 8.67కోట్లకు పడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జపాన్‌లో ప్రజల పని సంస్కృతి, జీవన వ్యయం వంటి ఆందోళనలతో యువదంపతులు ముందు స్థిరత్వాన్నే కోరుకుంటున్నారు. అందువల్లనే సంతానోత్పత్తిరేటు పడిపోతోంది. అదేవిధంగా ఆసియాలోనే అతిపెద్ద దేశంగా ఉన్న చైనాలో కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు జనాభా నియంత్రణను కట్టుదిట్టంగా అమలుచేసిన చైనా ప్రభుత్వం ఇప్పుడు పిల్లల్ని కనాలని కూడా ప్రోత్సాహకాలు ఇస్తోంది. తమ ఉద్యోగ విధుల్లో మునిగిపోయి సంపాదనే ధ్యేయంగా నడుస్తున్న యువ జంటలను కలిపేందుకు ఈ ఆసియా దేశాలు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించాయి. జపాన్‌లో అయితే మూడు రోజులు కచ్చితంగా కుటుంబంతో గడిపేందుకు వీలుగా పనివిధానం అమలుకు తెస్తోంది. యువతకు పెళ్లిళ్లు చేయడానికి వారి కుటుంబాలను ఏర్పరిచేందుకు కూడా జపాన్ సర్కారు ప్రత్యేకశాఖను ఏర్పాటుచేసే చర్యలు చేపట్టింది. చైనాలో కూడా జిన్‌పింగ్ ప్రభుత్వం ఇదేవిధానం అనుసరిస్తోంది. అయినా కూడా ఆదేశంలో యువత పెళ్లిళ్ల వైపు అంతగా ఆసక్తి చూపించడం లేదు. ముందు జీవితంలో స్థిరపడాలని, ఆ తర్వాతనే పెళ్లి, దాంపత్యం అంటూ విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇదే కొనసాగితే దేశంలో వృద్ధుల జనాభా పెరిగిపోయి యువ జనాభా క్షీణిస్తుందని, సంతానోత్పత్తిరేటు మరింతదిగజారడం అనేదిఆదేశాలకుమంచిది కాదని ఆరోగ్య, ఆర్థికరంగ నిపుణులు అంచనాలు వేస్తున్నారు. మానవవనరులు పుష్కలంగా ఉంటేనే దేశం సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసినట్లవుతుంది. ఇప్పుడు ఇదేబాటలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కూడా కొనసాగుతున్నారు. పిల్లల్ని ఎక్కువకనాలని ఇటీవల పదేపదే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆదేశంలో ఇప్పుడు జననాల రేటు ప్రతి మహిళకు 1.5మాత్రమే ఉంది. పెద్దకుటుంబాలకు పన్నురాయితీలను కూడా ప్రకటించి వారిని సంతానోత్పత్తి వైపు నడిపించే దిశగా పుతిన్ అడుగులు వేసారు. ఈదేశా ల్లోనే కాదు అనేక తూర్పు ఐరోపాదేశాల్లో కూడా ఇదేసమస్య ఎదురవుతోంది. గతవారంలో అయితే హంగేరీ ప్రధానమంత్రి వక్టిర్ ఓర్బాన్ ఉచిత కృత్రిమగర్భదారణ చికిత్సలు, తల్లులకు ఆదాయపు పన్ను రాయితీలు ఇవ్వా లని నిర్ణయించారు. ముగ్గురుకంటే ఎక్కువ మంది పిల్లలున్న తల్లులకు ఆదాయపు పన్నులోపూర్తి రాయితీని కూడా ప్రకటించారు. అదే రష్యాలో అయితే నలుగురికంటే ఎక్కువ మంది ఉన్న తల్లులకు పన్ను మినహాయింపు ఉంటుంది. పెళ్లిళ్లు చేసుకుంటే ఆరోజు రాత్రి హోటల్ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇంటిపట్టునే ఉంటే తల్లులకు ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు ప్రకటించింది. అంతేకాదు ఇప్పుడు ఏకంగా సంతానోత్పత్తిని పెంచేందుకుగాను ఏకంగా ప్రత్యేక మంత్రిత్వశాఖనే ఏర్పాటుచేసింది. అధ్యక్షుడు పుతిన్ కొత్తగా శృంగార మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటుచేసారు. ప్రస్తుతం ఐరోపాలో ప్రతి మహిళకు సగటున 1.59 మంది మాత్రమే ఉన్నారు. స్పెయిన్, ఇటలీ, గ్రీస్, మాల్టా వంటి దేశాల్లో కూడా ఇదేపరిస్థితి ఉంది. అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పుడు తమ దేశ అభివృద్ధిలో యువశక్తి కీలకం కావాలన్న లక్ష్యంతోనే సంతానంపై ఉన్న ఆంక్షలను సడలిస్తున్నాయి. ఇదే విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ఇదే బాటలో నడిస్తే ఉత్పాదకతను పెంచడంతోపాటు కార్మికశక్తికి ఢోకా ఉండదని కచ్చితంగా చెప్పగలం.

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

# మూడు రాజధానుల పేరుతో వేలకోట్లు వృధా

**అమరావతిలో ఎటువంటి నిర్మాణాలు జరగలేదని, కేవలం గ్రాఫిక్సుమాత్రమే నని ప్రచారంచేసి, వేలకోట్ల రూపాయల విలువైన నిర్మాణాలను పాడుపెట్టారు. పరోక్షంగా వేలకోట్ల రూపాయల నష్టం కలిగించారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలో ఎవరైన ప్రభుత్వ అధికారి నిర్లక్ష్యంవహించి ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారు. కేవలం రాజకీయ దుర్బుద్ధి, స్వార్థంతో వేలకోట్ల రూపాయల నష్టానికి కారణమైన రాజకీయనాయకులపై ఎటువంటి చర్యలు తీసుకోరా? ప్రభుత్వ అధికారులకు మరోరూలా?అవినీతి పనులన్ని తెరవెనుక జరుగుతాయి. వాటికి సాక్ష్యంఉండదు. కానీ స్వార్థంవేలకోట్ల రూపాయల ఆస్తులను ధ్వంసంమొత్తం కంటి ముందు జరిగింది. కోట్లరూపాయల విలువైన ప్రజా వేదిక కూల్చడానికి కారణం ఏమిటి? రాజధానిగా అమరావ తికి అసెంబ్లీలో ఆమోదం తెలిపి, ఆ తర్వాత మూడు రాజధానుల పేరుతో వేల కోట్ల ఆస్తులను పాడుపెడితే చర్యలు ఉండవా? అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.**



అన్నవరపు బ్రహ్మయ్య

అమరావతిలో అభివృద్ధి పనులకు సంబంధించినసందడి ప్రారంభమైంది. రాజధాని అమరావతి గ్రామాలలో ఎక్కడచూసినా ఉత్సాహం ఉరకలు వేస్తోంది. అన్ని రకాల వృత్తులవారికి పనులు లభిస్తున్నాయి. కార్మికుల కూడళ్లు కిటకిటలాడుతున్నాయి. నిర్మాణ కార్మికులు, రాడ్ బెండింగ్, విద్యుత్, కార్పెంటరీ, పంపులు కార్మికులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి పరిధిలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. మొత్తం 18 పనులకు సంబంధించి 11,471 కోట్ల, రూపాయల పనులకు సిఆర్‌డిఎ మొదటి విడతగా ఆమోదం తెలిపింది. నిజానికి ఈ పనులను గత ప్రభుత్వం సకాలంలో పూర్తిచేసి ఉన్నట్లయితే 7,431 కోట్ల రూపాయలకే పనులు పూర్తయ్యేవి. గడచిన ఐదేళ్లలో పనులను పూర్తిగా నిర్లక్ష్యవహించడంవల్ల ధరల పెరుగుదల, కాలయాపన నేపథ్యంలో దాదాపు 30 శాతం మేరకు నిధులు అదనంగా ఖర్చుచేయాల్సి వస్తోంది. ఈ పనులకు సంబంధించి జాప్యం, జగన్ నిర్లక్ష్యం ఖరీదు 2,057 వేల 42 లక్షల కోట్ల రూపాయలు అధికారంలోని రాకముందు గజిటెడ్ అధికారుల టైప్1, టైప్2 క్వార్టర్లతో పాటు 4వ తరగతి ఉద్యోగులకు సంబంధించి అపార్టు నిర్మాణం పనులు దాదాపు 80నుంచి 90 శాతం పూర్తయి వున్నాయి. కానీ, అయిదు సంవత్సరాల పాటు ఎటువంటి నిర్వహణ లేకపోవడం వల్ల అపార్టుమెంట్లును పాడుపడినట్లు తయారయ్యాయి. ఇంజనీరింగ్ నిపుణులు పరీక్షించిన తర్వాత అపార్టుమెంటులు నిర్మాణ పరంగా బాగానే ఉన్నాయని తెలుపడంతో మిగిలిన పనుల పూర్తిచేయడం నిమిత్తం 594,54 కోట్ల రూపాయలను సిఆర్డిఎ మంజూరు చేసింది. ఇదే సమయంలో చంద్రబాబు హాయాంలో హ్యాపీనెస్ట్ పథకం కింద నిర్మించ తలపెట్టిన ప్లాట్లకు ఆన్లైన్ దరఖాస్తులు కోరినప్పుడు గంట వ్యవధిలో లక్ష్యం పూర్తి అయింది. అటువంటి హ్యాపీనెస్టు జగన్ ప్రభుత్వం వదిలేయడం వల్ల నేటి ప్రభుత్వం దాదాపు 900 కోట్ల రూపాయల మేరకు నష్టం భరించాల్సి వస్తోంది. మళ్లీ రాజధానిలో వేలకోట్ల రూపాయ లతో అభివృద్ధి సందడి ప్రారంభం కావడం సంతోషమే. మరీ అధికారంలో ముసుగులో స్వార్థం, కక్షతో వేలకోట్ల రూపా యల అభివృద్ధిపనులపై నిర్లక్ష్యం వహించిన వారిపైచర్యలు వుండవా? అని ప్రజలు లోలోపల బాధపడుతున్నారు. అవి నీతి, నిర్లక్ష్యం వేరువేరు పదాలైనప్పటికీ ఆ పదాల పర్యా వసానం మాత్రం ఎంతో విలువైన ప్రజాధనాన్ని ప్రజలకు అందకుండా చేయడమే. అవినీతి



ధనంవ్యక్తులకు చేరుతుంది, నిర్లక్ష్యం, కక్షధోరణి వల్ల ఎంతోవిలువైన ప్రజాధనం వృధా అవుతోంది. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అధికారంలోకి వచ్చి రావడంతోనే కోట్ల రూపాయల విలువైన ప్రజావేదికను కూల్చివేశారు. దాని నిర్మాణానికి ఉపయోగించిన సొమ్ము ప్రజాధనమే, కూల్చడానికి వినియో గించిన సొమ్ము ప్రజాదనమే. పదవికాలం ముగిసే సమ యానికి వ్యక్తిగత కాంక్షతో విశాఖపట్నం రుషికొండపై అమెరికా అధ్యక్షుని వైట్‌హౌస్‌ని మించిన సదుపాయాలతో నిర్మించి ప్యాలెస్ నిర్మాణానికి వినియోగించిన 680కోట్ల రూపాయల ప్రజాధనమే. ఈ రెంటిమధ్య జరిగిన వేలకోట్ల అవినీతి, వేలకోట్ల విలువైన నిర్లక్ష్యం గురించి ఎంతచెప్పినా తక్కువే. తాజాగా వెలుగులోకి వచ్చిన అవినీతి అదానీతో విద్యుత్ ఒప్పందం సందర్భంగా 1750కోట్ల రూపాయల ముడుపులు పుచ్చుకోవడం నూతన ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపికచేయడం మొదలుకొని, ఆ ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాలకు జగన్మోహనరెడ్డి ప్రతిపక్షనాయ కునిగా హోదాలో ప్రత్యక్ష సాక్షిగావున్నారు. కానీ తాను ముఖ్యమంత్రిఅయిన తర్వాత అవేవి తనకు తెలియనట్టుగామూడు రాజధానుల ను ముందుకు తీసుకువచ్చారు. రాజధాని అమరావతిలో పిచ్చిచెట్లు, ముళ్లకంపలతో స్మశానం వుందనిఎద్దేవ చేశారు. అమరావతిలో ఎటువంటి నిర్మాణాలు జరగలేదని, కేవలం గ్రాఫిక్సుమాత్రమేనని ప్రచారంచేసి, వేలకోట్ల రూపాయల విలువైన నిర్మాణాలను పాడుపెట్టారు. పరోక్షంగా వేలకోట్ల రూపాయల నష్టం కలిగించారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలోఎవరైన ప్రభుత్వఅధికారి నిర్లక్ష్యంవహించి ప్రజాధనం దుర్వినియో గంచేస్తే ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారు. కేవలం రాజకీయ దుర్బుద్ధి, స్వార్థంతో వేలకోట్ల రూపాయల నష్టానికి కారణమైన రాజకీయ నాయకులపై ఎటువంటి చర్యలు తీసుకోరా? ప్రభుత్వ అధికారులకు మరోరూలా?అవినీతి పనులన్ని తెరవెనుక జరుగుతాయి. వాటికి సాక్ష్యంఉండదు. కానీ స్వార్థంవేలకోట్ల రూపాయల ఆస్తులను ధ్వంసంమొత్తం కంటి ముందు జరిగింది. కోట్లరూపాయల విలువైన ప్రజావేదిక కూల్చడానికి కారణం ఏమిటి? రాజధానిగా అమరావతికి అసెంబ్లీలో ఆమోదం తెలిపి, ఆ తర్వాత మూడు రాజధానుల పేరుతో వేల కోట్ల ఆస్తులను పాడుపెడితే చర్యలు ఉండవా? అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజధాని అమరావతిలో పిచ్చిచెట్లు, ముళ్లకంపలతో స్మశానంగాఉందని ఎద్దేవచేశారు. అమరావతిలో ఎటువంటి నిర్మాణాలు జరగలేదని, కేవలం గ్రాఫిక్‌లు మాత్రమేనని ప్రచారంచేసి, వేలకోట్ల రూపాయలు విలువైన నిర్మాణాలను పాడుపెట్టారు. వీటన్నింటికి కంటిముందేసాక్ష్యాలున్నాయి. అంతేకాకుండా తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యుత్ కుంభకోణంలో అదానీనుంచి 1750కోట్ల ముడుపులు తీసుకున్నట్టు అమెరికాలోని నిఘాసంస్థ అన్ని ఆధారాలను సేక రించింది. కానీ చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకా దుతున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు. ●

# ఉపాధి కల్పనే అన్ని సమస్యలకు పరిష్కారం


తరిగోపుల నారాయణస్వామి

ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జనాభా సంక్షోభం నేడు ప్రధానాంశంగా చర్చనీయాంశం అయినది. దీనికి కారణం గతంలో ప్రముఖులు, పాలకులు, తదితర ముఖ్యమైన వ్యక్తులందరూ, జనాభా పెరుగుదల వలన మెరుగైన జీవన విధానం కష్టమవుతుందని, అలాగే వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం, తలసరి ఆదాయం పెంచడం, దేశాభివృద్ధికి అవరోధంగా ఉంటుంది అని చెప్పడమే కాకుండా, జనాభా నియంత్రణ పాటించినవారికి, పాలకులు ప్రోత్సాహకాలు కూడా ఇచ్చారు. దీనివలన ప్రపంచంలోనే అనేక దేశాలలో, జనాభా రేటు బాగా తగ్గినది, సంతాన ఉత్పత్తి రేటు అనేక దేశాలలో 2కన్న తక్కువగా ఉన్నది. దీనివలన యువ జనాభా కంటే, వయోవృద్ధుల జనాభాఅనేక దేశాలలో ఎక్కువగా నమోదు అయినది. ఫలితంగా ఉత్పాదక సామర్థం తగ్గిపోయి, దేశాభివృద్ధికి ప్రతి బంధకం అవుతుంది. నేడు భారతదేశంలో జనాభా పెరుగుదల రేటు 2.1నుంచి 2 తగ్గినది. ఇది రెండు కన్నా మరింత తగ్గితే, జనాభా సంక్షోభం ఏర్పడుతుంది అని, అనేకమంది మేధావులు భావిస్తున్నారు. దక్షిణ భారతదేశంలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా నమోదు అయినది. జనాభా పెరుగుదల మీద ప్రజలు దృష్టి సారించాలి అంటే, పాలకులు అనేక మెరుగైన ప్రోత్సాహకాలు కల్పిస్తే తప్ప, పాలకుల చెప్పే జనాభా పెరుగుదల విషయాన్ని, ప్రజలు పాటించే అవకాశం ఉండదు. ప్రజలు పాటించాలంటే, కొన్ని ప్రోత్సా హకాలు పరిశీలించాలి. నేడు విద్యచాలా ఖరీదుగా మారినది. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిం చుట ఒక హోదాగా భావిస్తున్నారు. అందువలన సంపాదన ఎక్కువశాతం, ఈ విద్యకోసం ఖర్చు అవుతున్నది. ఫలితంగా



ఎక్కువ సంతానం మీద దృష్టి ఉండడం లేదు. కనుక పాఠశాల విద్యవరకు ప్రభుత్వ రంగంలోఉండి, ప్రైవేట్‌రంగంలో లేకుండా నిషేధించాలి. ప్రజల ఎక్కువ ఆదాయం, వైద్య ఖర్చులకోసం ఖర్చవుతున్నది. ఈ వైద్య ఖర్చులు భరించలేక ఎక్కువ సంతానంమీద దృష్టి ఉండడం లేదు. కనుక, పాలకులు ప్రభుత్వ వైద్యశాలలను, ప్రవేట్, కార్పొరేట్ దీటుగా, అన్నిరకాల వ్యాధులను, డబ్బు ప్రమేయం లేకుండా, నయం చేయుటకు ప్రభుత్వ ఆధ్వర్యంలోని వైద్యశాలలో సదుపాయాలు కల్పించాలి. అప్పుడు అధిక సంతానం మీద ప్రజలు దృష్టి మళ్లవచ్చు. కుటుంబంలోని పిల్లల వయస్సు 20సంవత్సరాలు వచ్చిన వెంటనే, వారి కుటుంబ యజమానుల మీద ఆధారపడకుండా, స్వతంత్రంగా జీవించే అందులకు ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కచ్చితంగా కల్పించాలి. ప్రతి కుటుంబానికి నిర్దిష్టఆదాయం వచ్చేవిధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఆ నిర్దిష్ట ఆదాయం, ఆ కుటుంబం పొందలేకపోతే, ప్రభుత్వమే సమకూర్చాలి. అప్పుడే అధిక సంతానం మీదఆయా కుటుంబాలు ఆసక్తిని కనబరుస్తారు. కుటుంబాలు సంతోషంగా జీవించాలి అంటే నిత్యవసర ధరలు, ఆహార ధాన్యాలు సరసంగా లభించాలి. అంటే వ్యవసాయ రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవాలి. దీనివలన చాలా మందికి వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆహార ధాన్యాల కొరత ఉండదు. నిత్యవసర ధరలు సరసంగా లభ్యమవుతాయి. మన జనాభాకు అవసరమై, మిగిలిన వాటిని మాత్రమే, ఎగుమతికి అవకాశం కల్పించాలి. అలాంటి పరిస్థితులు ఉన్నప్పుడే, అధిక సంతానంపై కుటుంబాలు మొగ్గు చూపుతాయి. అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో, అనేక మంది యువతీ ,యువకులకు, నైపుణ్య శిక్షణ ఇచ్చి ,ప్రభుత్వమే ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలి .ఉద్యోగ భద్రత కల్పించాలి. ●

# ప్రజావాక్కు



## పథకాల గడువు పెంపు

**ఆహార**భద్రతలోభాగంగా దేశవ్యాప్తంగాఉచితంగాబియ్యం, ఆహార ధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై)తో పాటు సంబంధిత పథకాలను కేంద్రం 2028 డిసెంబర్ వరకు పొడిగించింది. పథకం కాగితాలపై చూస్తే ఎంతో ఘనంగా వున్నా ఆచరణలో ఎంతవరకు సాధ్యం అవుతుందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఇటీవల వెలువడిన పలు అధ్యయనాలు పరిశీలిస్తే దేశంలోని రేషన్ కార్డులేని పేదలు దాదాపు 8 కోట్లమంది ఉన్నారు. గత కొన్నేళ్లుగా వీరికి రేషన్ కార్డులు లేక ప్రజాపంపిణీ వ్యవస్థ కింద ఎలాంటి ఆహార ధాన్యాలు సరఫరా కావడం లేదు అని తెలుస్తోంది.

-సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## స్మార్ట్ ఫోన్...స్లో పాయిజన్

**ఇప్పుడు**ఎక్కడ చూసినా, ఆడామగ తేడాఏమీలేదు, అంతటా స్మార్ట్ ఫోన్లు రాజ్యమే. పిల్లలకు చదువు చెప్పే తీరిక లేదు, ఇంటి యజమానికి గ్లాసు మంచినీళ్లు ఇచ్చే దిక్కు లేదు. కాస్త మంచీ చెడూ చెప్పే పెద్దలదీ ఇంచు మించు ఇదే తీరు. కుటుంబ బంధాలకు దూరమై అంతలాస్మార్ట్ ఫోన్ల మాయాజాలంలో బందీ అవుతున్నారు. స్మార్ట్‌ఫోన్ మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. స్లో పాయిజన్‌గా మారిపోయింది అన్నవిషయం తెలుసుకోలేక పోతున్నారు. ఆరోగ్యంతో పాటు మానవ సంబంధాలను దెబ్బతీస్తుంది. గంటల తరబడి అత్యధికులు స్మార్ట్‌ఫోన్లుకి బానిసలవుతున్నారు. అతి వినియోగం అనర్థానికి దారి తీస్తుంది అన్న విషయాన్ని వరల్డ్ హైల్త్ ఆర్గనైజేషన్ ఎప్పుడో నిర్ధారించింది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## ఉచితాలు ఎందుకు?

**ఉచితాలు** ఎందుకు ఉపాధి కల్పన చేయాలని సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకుకోవాలి. ఉచితాలు కొంతవరకు అవసరమే. కానీ అర్హత లేని వారెందరో వీటిని పొందుతున్నారు. ఓట్లకోసమే వీటిని పోటా పోటీగా ఎలక్షన్లకాలంలో పెంచుకుంటూపోతున్నారు. ముందుచూపు గల రాజకీయ నాయకులు ఆర్థిక శాస్త్రవేత్తలు వీటిని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అంత తేలిక కాదు. వనరులను సృష్టించి సంపద పెంచుకోవడం.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## అధికారులే బాధ్యత వహించాలి!

**రాష్ట్రం** నుంచి రేషన్‌బియ్యం అక్రమ ఎగుమతులు, గోదాముల్లో నిల్వ ఉంచిన బియ్యం మాయం వెనుక రాష్ట్ర పౌర సరఫరా అధికారుల హస్తం ఉన్నట్లు పత్రికల్లో వస్తున్న వరస వార్తా కథనాలు ధృవ పరుస్తున్నాయి. కొత్త ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు దాటినా అక్రమాలకు కళ్ళెం పడలేదంటే పౌర సరఫరాలు, రెవెన్యూ, పోలీసుశాఖల మధ్యపూర్తి సమన్వయంతో దోపిడీ కొనసాగుతున్నట్లు సామాన్యులకు సైతం అవగతమవుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా మరింత దృష్టి సారించి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అధికారుల సహకారం, సహాయం లేకుండా ఏరాజకీయ నాయకుడు, వ్యాపారి దోపిడీ కొనసాగించలేడు. రాష్ట్రంలో ఈ దుస్థితికి అధికారులదే పూర్తి బాధ్యత. ప్రభుత్వం వీరి పట్ల కఠినంగా వ్యవహరించాలి. లేకుంటే సుపరిపాలన అసాధ్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## రోజు విడిచి రోజు పరీక్షలతో మేలు

**ఎపిలో** మార్చి 17నుంచి 31వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించేవిధంగా పరీక్షల టైంటేబుల్ విడుదలచేశారు. పరీక్షలన్నీ రోజు విడిచిరోజు ఉన్నాయి. ఇదివిద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. పరీక్షల ఒత్తిడిని తగ్గించుకోవడానికి, స్వేచ్ఛగా పరీక్షలు రాయడానికి ఈ నిర్ణయందోహదపడుతుంది. మంచి మార్కులు సాధించడం, ఉత్తీర్ణతశాతం పెరగడానికి కూడా అవకాశం కలిగింది. పరీక్ష కేంద్రాలు దూరంగా ఉండడం, మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష జరగడం, ఆపై విద్యార్థులు ఇంటికి చేరి భోజనం చేసి కాసేపు నిద్రపోతారు. రాత్రంతా చదివిఉదయాన్నే మరలా పరీక్ష కేంద్రాలకు బయలుదేరాలంటే ఒకింతఒత్తిడికి గురయ్యేవారు. ఈ విద్యా సంవత్సరం ఫార్మేటివ్ పరీక్షలను రోజుకు ఒకటే నిర్వహించారు.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## ఉపాధి హామీలో గోకులం

**ఉపాధి** హామీలో గోకులం కార్యక్రమం ద్వారా ఉపాధి హామీలో పశువుల కొట్టాలు, గొర్రెల మేకల కొట్టాలు ఇవ్వడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడంతో పాటు పశు సంపదను పెంచే ప్రయత్నం చేయడమే అవుతుంది. జీఆర్ రెడ్డి ఆర్థిక తెలంగాణ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కొంత వరకు సత్ఫలితాలను ఇచ్చిననేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని కొనసాగించవలసిఉంది. ఆపథకం కులాల వృత్తులను నిలబెట్టడమే.

-భారత అవినాష్, జనగామ

# అంతర్యుద్ధాల మారణహోమానికి అంతం లేదా?

డా.కావలి చెన్నయ్య

సిరియాను ఐక్యరాజ్య సమితి "ది బిగ్గెస్ట్ హ్యూమానిటేరియన్ ఎమర్జెన్సీ ఆఫ్ అవర్ ఎరా" (మన యుగంలో అతిపెద్ద మానవతా అత్యవసర పరిస్థితి) అని వర్ణించింది. ఇక్కడ 2011లో జరిగిన అంతర్యుద్ధం పర్యావసరంగా లక్షల మంది మరణించారు, లక్షలమంది శరణార్థులుగా వెళ్లారు. సగం జనాభా అంతర్యుద్ధం వల్ల తమ తమ స్వస్థలాలను వదిలి దేశంలోని వివిధ సురక్షి త ప్రాంతాలకు తరలిపోయింది. ప్రతి ఎనిమిది మందిలో ఒకరు విదేశాలకు వెళ్లిపోయారు. ఘనమైన చరిత్ర గల దేశం నేడు అంతర్యుద్ధాలతో అట్టుడుకుతున్నది. "సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్" నివేదిక ప్రకారం 2011 లో జరిగిన అంతర్యుద్ధంలో దాదాపుగా 94000 మంది మరణించారు. ఇందులో 41000 మందికి పైగా అలవైతీలు మరణించారు. ఒక అనధికార నివేదిక ప్రకారం 2011లో జరిగిన అంతర్ యుద్ధంలోనే ఇంచుమించు 300000మంది మరణించారు. దాదాపు 60లక్షల మంది విలవిల లాడుతూ వలసపోయారు. ఇంత మారణహోమం జరిగి గత అంతర్యుద్ధస్మృతులు కళ్లె దుట కదలాడుతుండగానే మళ్లీ అంతర్ యుద్ధంలోకి జారు కుంటున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు సిరియా మళ్లీ భగ్గున మండింది కారణం, 2100000 జనాభా కలిగి దేశంలో రెండో అతిపెద్ద నగరమైన అలెప్పో ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటు దారుల వశమైంది. ఇప్పటికే రష్యా ఉక్రెయిన్, పాలస్తిన ఇజ్రాయిల్ సంక్షోభం ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ మేఘాలు ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తాజాగా సిరియా అంతర్యుద్ధం ఎటు దారితీస్తుందో? ప్రపంచశక్తులు చెరువు పక్షం వహిస్తే జరిగే మారణహోమం ఊహకందని నీదే. 2011లో రాజరికానికి/రాజరిక భావాలున్న పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొన్ని అరబు దేశాలలో అరబ్ వసంతం" పేరిట ప్రజలువీధుల్లో కొచ్చి ప్రజాస్వామ్య పాలన కావాలని నినదించారు. మొదట ఈజిప్టులో అరబ్ వసంతం" ద్వారా ప్రజాస్వామ్యం ఏర్పడడానికి దారితీసింది. ఆ ప్రభావం చేతనే సిరియాలో కూడా బషర్ అల్ ఆసద్ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు ప్రారంభించారు. ఈ తిరుగుబాటును ఆసరాగా చేసుకొని అతివాద సున్ని ప్రభావిత అల్‌ఖైదా, ఐసిస్ లాంటితీవ్రవాద సంస్థలు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేశాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం సిరియా సున్ని ప్రజాఅధిక సంఖ్యాక దేశం, షియా అల్పసంఖ్యాక వర్గ అధ్యక్షుడైన బషర్ అల్ అసద్ పాలనను వ్యతిరేకించడానికి కారణంగా కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. సున్నివర్గపు తిరుగుబాటుదారులకు సౌదీ అరేబియా, తుర్కియే లాంటి సున్ని అధికసంఖ్యాక వర్గ దేశాలు మద్దతిస్తున్నాయి. వీటికి తోడు అమెరికా, కొన్ని యూరప్ దేశాలు ఇజ్రాయిల్లాంటి

... లభిస్తుంది. పాలక పక్షమైన బషర్ అల్ అసద్ ప్రభుత్వానికి షియా అధిక సంఖ్యాక ఇరాన్, రష్యా, చైనా, ఇతర ముస్లిం దేశాలలో షియాల మద్దతు లభిస్తున్న ది. ప్రస్తుతం సున్ని అనుకూల తహరీర్ అల్ షామ్ అనే తీవ్రవాద సంస్థ ఇతర తీవ్రవాద సమూహాలన్నిటిని కలుపుకొని సిరియాలోని అలెప్పో నగరాన్ని ఆక్రమించుకున్నది. ఇదే ఊపుతో హామా నగరాన్ని కూడా ఆక్రమించడానికి ముందుకు సాగుతున్నది. సిరియా ప్రభుత్వానికి తిరుగు బాటుదారులకి భీకర



పోరాటం నడుస్తున్నది. ఈ పోరాటంలో ఇప్పటివరకు సుమారు 500మంది తిరుగుబాటుధరలు మరణించారని తెలుస్తుంది. సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ ప్రభుత్వ దళాలకు వైమానిక దాడులు చేసే యం త్రాంగం బలంగా ఉన్నది. ఈ పరిస్థితులలో తిరుగుబాటు తీవ్రవాదులు ఆక్రమించుకున్న ప్రాంతాలపై ఎంత వరకు పట్టు నిలుపుకుంటారనేది సంశయం. సిరియా ప్రభుత్వానికి ఇరాన్ మద్దతు ఇరాన్ మద్దతు గల హెజ్బుల్లా, ఇరాక్‌లోని ఇరాన్ మద్దతు గల తీవ్రవాద సంస్థలు మద్దతిస్తున్నాయి. రష్యా, చైనాల మద్దతు కూడా ఉన్నది. 2011లో అంతర్యుద్ధ సంక్షోభం ప్రారంభం కావటానికి ముందుగానే అక్కడిప్రజల్లో ప్రభుత్వంపై సదాభిప్రాయం లేక అసంతృప్తి, అసహనం పెరిగిపోయింది కారణం నిరుద్యోగం, అవినీతి, రాజకీయ స్వేచ్ఛకరువైపోవడం, బషర్‌అల్ అసద్ ప్రభుత్వ అణచివేతలు ఉండేవి. ఫలితంగా సోదరా అరబ్ దేశాలలో ప్రజాస్వామ్యంకై రాజరికానికి వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాలు, సాయుధ పోరాటాలు సిరియాలో సైతం తిరుగుబాటుకు ప్రేరణఇచ్చాయి. 2011 మార్చిలో సిరియాలోని డీరా నగరంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు పెద్దఎత్తున చెలరేగాయి కానీ ప్రభుత్వం వాటిని కఠినంగా అణచివేసింది. ఫలితంగా, ఏకంగా ప్రజలు బషర్‌అల్ అసద్ ప్రభుత్వమే గద్దె దిగాలని దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చాయి. రోజురోజుకు పెరుగుతున్న ఆందోళనలను నిరసనలను ప్రభుత్వం కూడాఅంతే స్థాయిలో అణిచివేసింది. కానీ ప్రజలు కూడా ఆయుధాలు చేతపట్టి తమను తాము రక్షించుకుంటూ ఏకంగా సైన్యంపై దాడి చేయడం మొదలుపెట్టారు. ఇది పరాయి దేశాల మద్దతుతో నడుస్తున్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు నిదర్శనంగా అధ్యక్షుడు అసద్ పేర్కొన్నాడు. ఇరు వర్గాలకు విదేశీ సహాయం తోడవడంచేత ఈ తిరుగుబాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్యయుద్ధంగా మారింది. స్వయం ప్రతిపత్తి కోరుతున్న కుర్దులు సైతం ప్రభుత్వవ్యతిరేక యుద్ధంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ప్రభుత్వం స్వదేశీయులపైనే పెద్ద ఎత్తున పదాతిదళాన్ని, వైమానికదళాన్ని కూడా ఉపయోగించడం చేత అంతర్జాతీయంగా ప్రభుత్వంపై వ్యతిరేకత, తిరుగుబాటుదారులపై సానుభూతి ఏర్పడ్డది. తమ దేశ ప్రజలపై తామే దాడులు చేయడం ఇష్టం లేని సైన్యంలోని కొందరు తిరుగుబాటుదారులతో కలిసి 29072011న ఫ్రీ సిరియన్ ఆర్మీ ( స్వేచ్ఛసిరియా సైన్యం) ఏర్పాటుచేసి సాయుధ తిరుగుబాటుకు బాటలు వేశారు. అసద్ ప్రభుత్వం బీహా" అనే ఒక విధేయ హంతక సంస్థను 5000నుండి10000 మందితో తయారుచేసి సైన్యానికి అదనంగా తిరుగుబాటుదారులపై దాడులుచేయిస్తూ అవసరమైన వారిని చంపిస్తూ తిరుగుబాటు ఉద్యమాన్ని అణిచి వేయడానికి ఉపయోగించాడు. కానీ విద్యార్థులు, యువకులు విస్తృతంగా నిరసనలు కొనసాగించారు. తిరుగుబాటుదారులు 2012 సంవత్సరం వచ్చే నాటికి చాలా భూభాగాలను ఆక్రమించారు. ఈ పరిణామాలనువిషితంగా గమనిస్తున్న ఐక్యరాజ్యసమితి జూన్ 2012 లో సిరియా దేశంలో జరుగుతున్న తిరుగుబాటు నిరసనలను అంతర్యుద్ధంగా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితినివేదిక ప్రకారం 2011 మార్చి నుండి 2021 మార్చి వరకు 350000 మంది చనిపోయి ఉంటారని భావిస్తూ ఇంకా లెక్కకు రాని మరణాలు చాలా ఉంటాయని వివరించింది. విశేషం ఏమిటంటే ప్రభుత్వం జైల్లల్లో నిర్బంధించిన వారిలో 47000 మంది మరణించారని పేర్కొంది. 'సిరియన్ అబ్జర్వేటరీ ఆఫ్ హ్యూమన్ రైట్స్" నివేదిక ప్రకారం 53000కు పైగా మరణాలు నివేదికలకు ఎక్కనే లేదని పేర్కొంది. "ది వైలేషన్స్ డాక్యుమెంటేషన్ సెంటర్" నివేదిక ప్రకారం 2022ఫిబ్రవరి నాటికి సిరియా అంతర్యుద్ధంవల్ల238000 మరణాలు సంభవించినట్లు పేర్కొంటూ అందులో144000 మరణాలు సామాన్య ప్రజలని పేర్కొంది. ఇందులో సైన్యం చేతచంపబడ్డ వారు165000ల మంది, తిరుగుబాటు దారుల చేత చంపబడ్డవారు 35,000మంది అని ఈ సంస్థ పేర్కొన్నది. 2011లో మొదలైన అంతర్యుద్ధం పర్యవసరంగా ప్రజలు ఘోరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిగతాప్రాంతాలను సైతం ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూముందుకు సాగుతున్నారు. కానీ ఇది ఎక్కడకు దారితీస్తుందో. ఏది ఏమైనప్పటికీ ప్రతి సమస్యలో సామాన్యులే సమిధలు. ●

మన వివి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## నేడు శిద్దా ఇంటిలో అఖండ పడిపూజ

**- అయ్యప్ప దీక్షా మాలలు ధరించిన భక్తులకు ఆహ్వానం**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీపద్మావతి, శిద్దా సుధీర్‌కుమార్, శిద్దా శృతి దంపతులు ఆధ్వర్యంలో ఈ రోజు రాత్రి 7 గంటలకు ఒంగోలులోని లాయర్ పేట వారి స్వగృహంలో శ్రీ అయ్యప్పస్వామి, దుర్గా అమ్మవారి అఖండ పడిపూజ మహోత్సవము, భజన జరుగును. కావున ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివస్వాములు, ఆంజనేయస్వాములు, భవాని మాతలు అందరూ ఈ భజన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి హరిహర సుతుని కృపకు పాత్రులు కాగలరని శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీపద్మావతిలు కోరారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి

**ఒంగోలు, ప్రభాతవార్త**



అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేస్తూ ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత ఒంగోలు లోని సీవీఎన్ రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పలు సంఘాల నేతలు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఆత్మార్పణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో మద్రాసు నుంచి ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైందన్నారు. రాష్ట్రం కోసం మాత్రమే కాకుండా దళితులకు దేవాలయ ప్రవేశం కోసం, స్వాతంత్ర్య పోరాటంలో కూడా పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రకాశం జిల్లాతో కూడా పొట్టి శ్రీరాములుకు ఎంతో అనుబంధం ఉందన్నారు. తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు, అభివృద్ధి ఉండాలన్న పొట్టి శ్రీరాములు ఆశయ సాధన దిశగా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో పొట్టి శ్రీరాములు నిస్వార్థ పోరాటయోధునిగా గాంధీజీ నుంచి ప్రశంసలు అందుకున్నారని అన్నారు. కుటుంబ సభ్యులు వేధిస్తున్నా స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని, అంతే కాకుండా దేశ స్వాతంత్ర్యంతో పాటే దళితులకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛ కూడా రావాలని అప్పట్లోనే పొట్టి శ్రీరాములు అభ్యుదయ భావంతో ఆలోచించి దళితులకు ఆలయ ప్రవేశం దిశగా కృషి చేశారని కొనియాడారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలంటూ ఆయన చేసిన కృషితోనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందన్నారు. అదే పునాదిగా దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందేలా స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంటును రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు అని, సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఆయన గుర్తుంటారని అన్నారు. పొట్టి శ్రీరాములు సేవలు, త్యాగాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి.చిన్న ఓబులేషు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అంజల, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డీఈఓ కిరణ్ కుమార్, సెవ్ సీఈఓ శ్రీమన్నారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి డోలా

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు బృందావనం కళ్యాణ మండలంలో మారెళ్ళ సాయితేజ, సుప్రియల వివాహ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వైసీపీ కార్యాలయంలో అమరజీవికి ఘననివాళి

**ఒంగోలు, ప్రభాతవార్త**



అమరజీవి పొట్టి శ్రీరాములుకు వైసీపీ నాయకులు ఆదివారం ఘన నివాళ్లు అర్పించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఒంగోలు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చుండూరి రవిబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షులు కటారి శంకర్‌తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చుండూరి రవిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని మద్రాసిలతో పోట్లాడి ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్‌మాట్లాడుతూ ఆంధ్రుల ఆరంభ సూరాలు కాదు అనుకున్నది సాధించే వారు అని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి ఆంధ్రరాష్ట్రం సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కటారి శంకర్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్, కే.ఆదెన్న, ఎన్.కనకరావు మాదిగ, రొండా అంజిరెడ్డి, పెరకం సుబ్బారావు, పి.ఆంజనేయులు, విజయలక్ష్మి, రమణారెడ్డి, మీరావళి, నరాల రమణారెడ్డి, కరుణాకర్, శ్రీనివాసరెడ్డి, పిగిలి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి పల్నాటి, హౌసింగ్ బోర్డు చిన్న, కమ్మ సురేష్, నాగూర్ మీరా, బోట్ల సుబ్బారావు, కటారి ప్రసాద్, పి.కోటేశ్వరరావు, ఇమ్రాన్, వెన్నపూస వెంకటరెడ్డి, రమణమ్మ, ముల్లంగి రవీంద్రరెడ్డి, కాశిరెడ్డి, కే.కోటియాదవ్, కటారి సజీవ్, భాస్కర్, ఉదయగిరి కృష్ణ, ఫణిదపు సుధాకర్, సుబ్బారెడ్డి, బత్తుల ప్రమీల, జిలాని భాషా, రాజు నాగిరెడ్డి, జాజుల శ్రీను, పోటికాలపూడి రాము, దగ్గుమాటి జయరామిరెడ్డి, గోనెల శివకుమార్, గోనెల మేరికుమారి, ప్రసన్న కుమారి, మధు, సుధాకర్‌రెడ్డి, కే.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు తరలి వెళ్ళిన నాయకులు

**ముండ్లమూరు డిసెంబర్ 15, ప్రభాతవార్త**



హాలో మాల ఛలో గుంటూరు పిలుపులో భాగంగా ముండ్లమూరు మండలం నుండి ఆదివారం నాలుగు వాహనాలలో మాలల సింహగర్జనకు గుంటూరుకు బయలుదేరిన ముండ్లమూరు మండలం మాలల సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీలంతా ఒకే కుటుంబం లాగా అన్నదమ్ముల్లాగా ఉండాలని ఎస్సీ వర్గీకరణ ఆపివేయాలని దాని కోసమే మాలల సింహగర్జనకి వెళ్ళడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రిటైర్డ్ జేఏఓ గొర్రెముచ్చు సుబ్బారావు, ఆర్ఎంపీ డాక్టర్ గోపనబోయిన హనుమంతరావు, ఉపాధ్యాయులు గోపనబోయిన ఏడుకొండలు, బ్రహ్మయ్య, నన్నం రామాంజనేయులు, గాజుల సుందరరావు, చిన్న యోగయ్య, ధర్నాసి లింగారావు, నూకతోటి బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు కాసా రమణారెడ్డి

**ముండ్లమూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



దర్శి ఎమ్మెల్యే, వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అయ్యప్ప మాల ధరించి స్వామి దీక్ష పూర్తి చేసుకుని శబరిమాలకే బయలుదేరిన సందర్భంగా చీమకుర్తిలోని శివాలయంలో ఆదివారం బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి స్వామివారి ఆశీర్వాదాలు అందుకున్న మండల వైకాపా నాయకులు కాపా రమణారెడ్డి. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

## 18న ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

**మర్రిపూడి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మర్రిపూడి మండలంలో 01-04-2023 నుండి 31-03-2024 వరకు మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులకు సంబంధించి 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈనెల 18న స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా ప్రజావేదిక కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని తెలియజేశారు.

ప్రకాశం



వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పొట్టి శ్రీరాములు వర్ధంతి

**దర్శి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



దర్శిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులుడాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన దర్శి మండలం వైసీపీ నాయకులు. నివాళులర్పించిన వారిలో ఇత్తడి దేవదానం, సోము దుర్గారెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, కొల్ల ఉదయ్ భాస్కర్, పోనుగంటి శ్రీనివాసరావు, మేడం మోహన్‌రెడ్డి, తుళ్లూరు బాబురావు, కుందురు నరసింహారెడ్డి, గొంది వెంకటప్పరెడ్డి, మిల్లర్ బుజ్జి, కొడవటి జాన్, పాణ్యం మజ్నువలి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసేదెప్పుడూ..

**- జగన్ పాలనకు, చంద్రబాబుపాలనకు ఏ మాత్రం తేడా లేదు**

**ఒంగోలు, ప్రభాతవార్త**

వెలిగొండ ప్రాజెక్టు సంక్రాంతికి పూర్తవుతుందని గతంలో టీడీపీ ప్రభుత్వం చెప్పేదని, జగన్ అధికారంలో ఉండగా ఉగాదికి పూర్తవుతుందని చెప్పేవారని, అసలు ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేదని పలువురు సీపీఎం నాయకులు విమర్శించారు. వెలుగొండకు దశాబ్దాలుగా గ్రహణం పట్టింది. ప్రజలకు ఉపయోగపడే ఈ పనులు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం ఎప్పుడు నిర్లక్ష్యం వ్యవహరిస్తూనే ఉన్నారు. క్రెడిట్ కొట్టేందుకు ఇరు పార్టీలు ఏ మాత్రం వెనుకాడటం లేదు. సాగునీటి ప్రాజెక్టులను బాబు, జగన్ పట్టించుకోలేదని రైతు వర్గాలు ఆరోపిస్తున్నాయి. ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాలో సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకుని 5 లక్షల ఎకరాల్లో ఆయకట్టు, 15 లక్షల మందికి తాగునీటిని అందించే ఈ బృహత్తర కార్యక్రమం పూర్తయితే మూడు జిల్లాల ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందోనన్న ఉద్దేశంతో వెలుగొండ ప్రాజెక్టుకు అప్పటి సీఎం 2004న అక్టోబర్ 27న పనులకు శ్రీకారం చుట్టారు. దీని నీటి సామర్థ్యం 45 టీఎంసీలుగా పేర్కొన్నారు. 8043.8 కోట్లకు పాలన ఆమోదం తీసుకుని 3610.38 కోట్లు ఖర్చు చేసి 20.333 కిలో మీటర్లు(మొత్తం పొడవు 37.587) జంట స్వరంగాలు పనులు జరిగాయి. ప్రాజెక్టు అంతర్భాగం ఉన్న నల్లమల సాగర్ పనులు పూర్తి చేశారు. తరువాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం దానికి నిధులు విదల్చకుండా వెలుగొండ ప్రాజెక్టును నీరు గార్చిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. మూడు దఫాలుగా సీఎంగా ఉన్న చంద్రబాబు ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేశారు. 1996, 1999 ఎన్నికల్లో వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి దానిని నిధులు కేటాయించకుండా శంకుస్థాపనకే పరిమితం చేశారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004లో సీఎం అయిన తరువాత మరలా దానికి శంకుస్థాపన చేసి వెలిగొండ ప్రాజెక్టు పనులు శరవేగంతో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టారు. 2014 నుంచి 2019 వరకు మళ్లీ సీఎంగా పని చేసిన చంద్రబాబునాయుడు అరకొర నిధులతో అట్టసెర నిధులతో వెలిగొండ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రెండు సొరంగాలతో బ్యాక్ వాటర్ హెడ్‌రెగ్యులేటర్ పనులు పూర్తి చేశారు. ఈ రబీ సీజన్ నుంచి ప్రకాశం, నెల్లూరు మెట్ట ప్రాంతాల్లో కృష్ణమ్మ జలాలు పారిస్తానని ఎన్నికల ముందు హామీ వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించారు. అయితే అతను 2024 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ప్రకాశం, నెల్లూరు మెట్ట ప్రాంతాల్లోని కృష్ణాజలాలు పారుతాయని ఆశించిన రైతాంగానికి నిరాశ మిగిలింది. గత ప్రభుత్వంలో పనులు జరగలేదంటూ తప్పుడు ప్రచారం చేయడంపై రైతులు మండిపడుతున్నారు. చంద్రబాబుపాలనలో వెలిగొండ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందని పలువురు రైతులు, రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్లక్ష్యంకు గురి కావడంతో శంకుస్థాపన చేసిన చంద్రబాబు సర్వేల పేరుతో కాలయాపన చేశారే తప్ప పైసా కూడా నిధులు కేటాయించలేదన్నారు .2024-19 ప్రకాశం జిల్లా పర్యటనకు ఐదు సార్లు వచ్చారు. ప్రతి సారి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారే గాని ఆచరణలో పూర్తి కాలేదు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం 1385.81 కోట్లు ఖర్చు చేసి అందులో 630 కోట్లను కాంట్రాక్టర్లకు బిల్లులు చేసిందని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తరువాత పనులు కొంత మేర పుంజుకున్నాయని జంట సొరంగాలు బ్యాక్‌వాటర్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేశారని రైతులు అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇటీవల మంత్రి నిమ్మల రామానాయుడు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రి గొట్టిపాటి రవితో కలిసి అక్కడికి వెళ్లి పనులు ఏమి జరగలేదని, మా ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేస్తామని, వెలిగొండ పూర్తి కావాలంటే కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని చెప్పారని రైతులు అంటున్నారు. అయితే బడ్జెట్‌లో కేవలం రూ.394 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే కనీసం రూ.4వేల కోట్లు అవసరమవుతుందని సంబంధిత అధికారులు చెప్తున్నా ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇలా అయితే వెలిగొండ పూర్తి కావడానికి మరో పదేళ్లు పడుతుందని ఇటీవల మార్కాపురం సీపీఎం మహాసభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటికైనా వెలిగొండకు అధిక నిధులు కేటాయించి మూడు జిల్లాల వెనుకబడిన ప్రాంతాలకు తాగునీటితో పాటు సాగునీటిని అందించాలని సీపీఎం నాయకులు కోరారు.

## ముగిసిన విజయపాల్ విచారణ

- నోరుమెదపని పాల్
- సాక్ష్యాలు పక్కా ఆధారాలతో విచారణ
- అయినా ఎలాంటి స్పందన లేని వైనం
- రెండు రోజుల పాటు విచారించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రస్తుత ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు ఎంపీగా ఉన్న సమయంలో ఆయనను కస్టోడియల్ టార్చర్‌కు గురి చేసిన కేసులో రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీ రెండు రోజుల పాటు కస్టడికి తీసుకుని విచారించారు. అయితే ఈ విచారణలో విజయపాల్ నోరువిప్పలేదని తెలిసింది. మరో వైపు రఘురామరాజును హత్య చేసేందుకు వైసీపీ హయాంలో కుట్ర జరిగిందని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే అనేక మంది సాక్షులను విచారించారు. 2021 మే 14న సీఐడీ అధికారులు రఘురామపై కేసు నమోదు చేశారు. ఆ కేసును విచారిస్తున్న అప్పటి గుంటూరు సీఐడీ ఓఎస్‌డీగా ఉన్న విజయపాల్ బృందం మే13నే హైదరాబాద్ వెళ్లింది. అంటే కేసు నమోదు చేయకుండానే వెళ్ళడంలో కుట్రకోణం స్పష్టమవుతుందని విచారణ అధికారులు భావిస్తున్నారు. అంతే కాకుండా రఘురామ ఆపరేషన్ చేయించుకున్నాడని తెలిసి కూడా ఆయన గుండెలపై కూర్చొని బలంగా కొట్టడం కూడా హతమార్చాలనే ఉద్దేశంతో జరిగి ఉంటుందని అంచనాకు వచ్చినట్లు తెలిసింది. ఆ సమయంలో రఘురామకు భద్రత విధులు నిర్వహించిన పది మందిని సాక్షులుగా ఉంచి వారి సమయంలో సీఐడీ, మాజీ ఏఎస్పీ విజయపాల్‌ను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ విచారించినట్లు తెలిసింది. అయితే వాళ్ళ సమక్షంలో అడిగిన ప్రశ్నలకు విజయపాల్ తెల్లముఖం వేశారు. రఘురామపై జరిగిన కస్టోడియల్ టార్చర్‌ను గుంటూరు సీఐడీ ఆఫీసులో ఫోన్లో చిత్రీకరించింది ఎవరు, ఎవరికి చూపించారనే అంశాలను విచారణ అధికారి రాబట్టేందుకు ప్రయత్నం చేయగా, విజయపాల్ నుంచి తెలియదనే సమాచారం విచ్చినట్లు సమాచారం. అదే విధంగా విజయపాల్ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న విధంగా పోలీసులు సుమారు 29 మందిని విచారించి సాక్ష్యాధారాలను సేకరించారు. రఘురామపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే ముందు నలుగురు వ్యక్తులు మాస్కులు ధరించి సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. వారు నెంబరు లేని కారులో వచ్చారన్నది అక్కడ ప్రత్యక్ష సాక్షిగా ఉన్న పోలీసు అధికారి చెప్పినట్లు తెలిసింది. ఆ నలుగురు ఎవరనేది విజయపాల్ నుంచి తెలియదనే సమాధానం వచ్చింది. అరెస్టు ముందు కూడా విచారణ సమయంలో తెలియదు, గుర్తు లేదంటూ దాటవేత ధోరణి ప్రదర్శించిన విజయపాల్ రెండు రోజుల పోలీసు కస్టడిలోనూ అదే విధంగా వ్యవహరించారు. గుంటూరు జీజీహెచ్‌లో రఘురామకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ల బృందంపై ఒత్తిడి పెట్టింది ఎవరనే కోణంలో కూడా దర్యాప్తు సాగుతుంది. రఘురామను వైద్యశాలకు తీసుకెళ్లిన సమయంలో క్యాజువల్టీలో ఉన్న మెడికల్ ఆఫీసర్ ఆయన ఆరోగ్య పరిస్థితిపై నివేదిక ఇవ్వాల్సి ఉంది. దానికి భిన్నంగా కార్డియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న రాజేంద్రప్రసాద్ ఈ రిపోర్టు ఇచ్చారు. ఆయన ఇలా ఎందుకు ఇచ్చారు. ఆయనపై ఎవరు ఒత్తిడి చేశారు. అన్న ప్రశ్నలకు విజయపాల్ నుంచి సమాధానం కరువైంది. జీజీహెచ్‌లో ఇచ్చిన మెడికల్ రిపోర్టులో రఘురామ శరీరంపై ఎలాంటి గాయాలు లేవని పేర్కొన్నారు. ఆయనను కోర్టులో హాజరు పరిచాక గాయాలు ఉన్నట్లు న్యాయమూర్తి గుర్తించారు. వాస్తవానికి భిన్నంగా డాక్టర్లు ఇలా మెడికల్ రిపోర్టు ఎందుకిచ్చారని విజయపాల్‌ను ప్రశ్నించగా ఆయన నుంచి మౌనమే సమాధానమైనట్లు సమాచారం. అయితే సాక్షుల వద్ద సేకరించిన విషయాలు ఆధారంగా విచారణ అధికారి కొంతసమాచారం రాబట్టినట్లు తెలిసింది. విజయపాల్‌ను కోర్టు రెండు రోజులు మాత్రమే కస్టడికి ఇవ్వడంతో శనివారం మధ్యాహ్నం 2గంటలకు విచారణ ముగించి గుంటూరు తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు అనంతరం జైలుకు తరలించారు. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న అప్పటి గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ హైమావతికి హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో ఆమెకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉంది.

## అత్యధునిక టెక్నాలజీతో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యసేవలు

**- ఆస్టర్‌రమేష్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



అత్యదునిక టెక్నాలజీతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తుందని చీఫ్ కార్డియాలజిస్ట్, ఆస్టర్ రమేష్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు అన్నారు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని రాష్ట్ర రమేష్ హాస్పటల్ నందు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలులో ప్రస్తుతం ఉన్న 200 పడకల సామర్థ్యానికి అనుగుణంగా మరో వంద పడకల సౌకర్యాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకురానట్లు ఆయన తెలిపారు,ఆస్టర్ రమేష్ వైద్యశాల నందు త్వరలో ఆరోగ్యశ్రీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు,భవిష్యత్ ప్రణాళికలో భాగంగా గుండె చికిత్సలు,గుండె బైపాస్, కవాటు మార్పిడి,ఆధునిక గుండె,ఎలక్ట్రో ఫీజియాలజీ సేవలను ఒంగోలు ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు,మారు మూల గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలో టెలీ ఐసీయూ సేవలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు,వైద్య రంగంలో స్పీడ్ ఆఫ్ డుయింగ్ పెంచడంలో భాగంగా అత్యాధునిక డ్రోన్ సేవలను ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన తెలియజేశారు,ఎ। ఆధారిత సిటి, యాంజియోగ్రామ్ ,ఏ ఐ ఈసీజీ,ఎ। లీళి। వంటి టెక్నాలజీ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి వాటికి సరైన వైద్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు,ఆస్టర్ రమేష్ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,ఈ సమావేశంలో డివీవీ డాక్టర్ నల్లూరి నితిన్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీ, స్ట్రాటజి హెడ్ డాక్టర్ కళ్యాణ్,గ్రూప్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జరిగిన ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా కనమర్లపూడి

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



అత్యంత ప్రతిష్టత్మకమైన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ లో ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కనమర్లపూడి హరిప్రసాద్‌రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం తమిళనాడు లోని మధురైలో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కాన్ఫిరెన్స్‌లో ప్రమాణస్వీకారం చేశారు. 2025 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ, ఎక్సక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిద్దా సూర్యప్రకాష్ ప్రమాణస్వీకారం చేపించారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరం లో వాసవి క్లబ్స్ సేవా కార్యక్రమలలో చురుగ్గా పాల్గొని ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ పదవి ఇచ్చిన అధ్యక్షులు, ఇతర నాయకులకు కనమర్లపూడి హరిప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

## సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎన్నికైన వీరవల్లి, ఉప్పలపాటిలను అభినందించిన ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని కోనంకి గ్రామం-1,2 సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎన్నికైన వీరవల్లి శ్రీరాములు, ఉప్పలపాటి చక్రపాణిలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు.

## చిన్నబాబుకు ఎమ్మెల్యే ఏలూరి పరామర్శ

**మార్టూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



రాజుపాలెం మాజీ సర్పంచ్, ఏఎంసీ మాజీ చైర్మన్ జాష్టి వెంకట నారాయణ బాబు సోదరుడు జాష్టి గోపాలకృష్ణ (చిన్నబాబు)ను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. నరసరావుపేట సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో చినబాబు తీవ్ర గాయాల పాలయ్యాడు. హైదరాబాద్‌లో చికిత్స అనంతరం ఇటీవల స్వగృమానికి రాగా ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి ఆయన గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. విశ్రాంతి తీసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ జాష్టి, వెంకట నారాయణబాబు, టీడీపీ నాయకులు కోటపాటి సురేష్, పెంటేల శ్రీను తదితరులు ఉన్నారు.

## క్రీస్తు జన్మతో భూమి మీద ఆయన కిష్టులైనమనుష్యులకు సమాధానం కలిగింది

**- కల్వరి అగాపే ట్రైబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాస్టర్ జి.ఇజ్రాయిల్**

**పెద్దదోర్నాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మతో భూమి మీద ఆయనకిష్టులైన మనుష్యులకు సంతోష సమాధానం కలిగిందని కల్వరి అగాపే ట్రైబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాస్టర్ జి.ఇజ్రాయిల్ అన్నారు. కల్వరి అగాపే చర్చి చెంచు ఫీల్డ్ ఆధ్వర్యంలో శనివారం తిరుమల గిరి కాలనీలో సెమీ క్రిస్మస్ పండుగ వేడుక భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వరి అగాపే చర్చి పాస్టర్ జి.ఇజ్రాయిల్ మాట్లాడుతూ పాపులను రక్షించుటకు దేవుడు ఏసుక్రీస్తు రూపంలో మానవుడిగా అవతరించి శాంతి, దయ, కనికరం, పొరుగు వారి పట్ల ప్రేమ ఎలా కలిగి ఉండాలో ఆచరణలో చూపించి ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి ఉండాలని బోధించారు. ఏసుక్రీస్తు జనములోకములోని కలవరంను కళ్యాణంగా మార్చిందని వివరించారు. అందుకే సర్వోన్నతమైన స్థలంలో దేవునికి మహిమ ఆయనకిష్టులైన వారికి భూమి మీద సమాధానం కలిగిందని ఆధ్యాత్మిక సందేశం ప్రబోధించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుని క్రీస్తును ఆత్మతోను సత్యంతోనూ ఆరాధించారు. అనంతరం పేద మహిళలకు, చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం పాస్టర్ల సంఘం అధ్యక్షులు చేదురి లక్ష్మయ్య, కల్వరి అగాపే చర్చి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాలల సింహాగర్జన గుంటూరుకు భారీగా తరలిన
### ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు



**అద్దంకి , డిసెంబరు 15 ,ప్రభాతవార్త**
ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా గుంటూరులో జరుగుతున్న మాలల సింహాగర్జన సభకు అద్దంకి నుండి వందలాది మంది మాలలు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదమ్ముల వంటి ఎస్సి వర్గీకరణ పేరుతో విడదీయడం చాలా దారుణమని, దీనిని వ్యతిరేకిస్తామని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 వ్యతిరేకం అని షెడ్యూల్ కులాలందరూ ఐకమత్యంతో వుండి రాజ్యాధికారాన్ని సాధించాలని వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి నాయకులు జ్యోతి రమేష్ అన్నారు. ముందుగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్యవిగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్వాన్ జ్యోతిచంద్రమౌళి జెండా ఊపి వాహనాలను ప్రారంభించి మాట్లాడుతూ 30ఏళ్ళ ఈ పోరాటంలో అద్దంకి ప్రాంత మాలలు ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి, బొమ్మనంపాడు, చక్రాయపాలెం, కొటికలపూడి, రెడ్డిపాలెం, వేలమూరిపాడు, నాగులపాడు, వెంపరాల, నిడమానూరు, తదితర గ్రామాల నుండి వందలాది మంది మాలల బస్సు, కార్లల్లో జైభీమ్ నినాదాలతో బయలుదేరారు.

## రోటరీ ఆధ్వర్యంలో అమరజీవి వర్ధంతి



**అద్దంకి , డిసెంబరు 15 ,ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా, మెయిన్ రోడ్డులోని అమరజీవి విగ్రహానికి రోటరీ సభ్యులు పూలమాలలు వేసి ఆయన రాష్ట్ర అవతారణకు చేసిన త్యాగాలన్ని కొనియాడి ఆయనకు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, గార్లపాటి శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, సంకా సుబ్రమణ్యం(బాబు), బాచిన పూర్నచంద్రరావు, షేక్ అంజాద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవికి 72 వర్ధంతి వేడకులు



**అద్దంకి , డిసెంబరు 15 , ప్రభాతవార్త**
తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం అమరణ నిరాహారదీక్ష చేసి ఆత్మ బలిదానం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్లోని అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్యవిగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు భోజనపల్లి సత్యనారాయణ, 12వ వార్డు కౌన్సిలర్ ఎ. రమేష్‌బాబు, అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కూరపాటి రామకోటేశ్వరరావు, అద్దంకి ఆర్యవైశ్య నాయకులు ఉడత్తు సురేష్, కురిచేటి ప్రసాద్, పొట్టి శివ, జవ్వాజి నాగమల్లేశ్వరరావు, చామర్తి కుమార్, సామిశెట్టి తేజ. అత్తులూరి శ్రీనివాసరావు, చిరంజీవి, అమరా శ్రీనివాసరావు, మేడ అనిల్, కురిచేటి కార్తీక్, మిత్తింటి సాయి, మారం ప్రసన్న, పొట్టి శ్రీరాములు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి ఆధ్వర్యంలో అమరజీవికి ఘన నివాళి



**అద్దంకి , డిసెంబరు 15 , ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా అద్దంకి పట్టణం లోని పోతురాజు గండిలోగల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేత మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, ఆయన వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా కూటమి ప్రభుత్వం నిర్వహించడం శుభపరిణామని పెర్కొన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన మహత్తర పోరాటం మరువలేనిదని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కౌన్సిలర్లు, పట్టణ తెదేపా అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, 12వ వార్డు కౌన్సిలర్ రమేష్, 13వ వార్డు కౌన్సిలర్ కొంజేటి విజయలక్ష్మి, మాధవరావు, 14 వార్డు కౌన్సిలర్ జహీరా, రంగిశెట్టి లహరి, మాగులూరి గోపి, సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు, పొట్టి శివ, ధర్మవరపు నాగేశ్వరరావు, ఎర్రాకుల రామాజనేయులు, మద్దా ఆంజనేయులు, ఆర్ఎంపి గోపి, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత పొట్టిశ్రీరాములు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**కొమరోలు, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
నేటి సమాజంలో యువత అమరజీవి పొట్టిశ్రీరాములు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమరోలు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు
### – దేవకి వెంకటేశ్వర్లు





**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములును ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని వాసవి సత్ర సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం రామాలయం వీధిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాషను, తెలుగు ప్రజలను చులకన భావంతో చూస్తున్న రోజుల్లో శ్రీ పొట్టి శ్రీరాములు ధైర్యంగా ముందుకు వచ్చి, ప్రజల ఆత్మ గౌరవం కోసం పోరాడారని చెప్పారు. ఒకరిద్దరు సన్నిహితులు తప్ప ఎవరు తోడు రాకపోయినా భయపడకుండా ఉద్యమం కొనసాగించారని గుర్తు చేశారు. ప్రపంచ చరిత్రలో ఎవరు చేయని విధంగా పొట్టి శ్రీరాములు 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండుగా విడిపోయినప్పటికీ సోదర భావంతో కలిసిమెలిసి ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు, పొట్టి శ్రీరాములు త్యాగ నిరతి గుర్తు చేసుకుని నివాళులర్పించడం గొప్ప విషయమని దేవకి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, టంగుటూరి గోవిందరావు, తడికమళ్ల వెంకటేశ్వర్లు, రాజపుర్తి వెంకటేశ్వర్లు, బచ్చు వెంగళరావు, బచ్చు అంజయ్య, మాదాల సుబ్బారావు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, కొత్త రవికుమార్, బింగి రాములు, ఎస్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములుకు నివాళులు



**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి మరియు స్వాతంత్ర్య సమరయోధులు ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని శాఖగ్రంధాలయం నందు ఆదివారం గ్రంధాలయ సిబ్బంది పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంధాలయంలో చదవడం మాక్షిక్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది పాఠకులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాలకు హాజరైన కరణం



**బల్లికురవ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి ఆదివారం పలు శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. కొత్తపేటలోని గోరంట్ల శ్రీనివాసరావు, సుమలతల కుమారుడు సాయి సూర్యచంద్ర, అనూషల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా మజ్జి శ్రీనివాసరావు, రవణమ్మల కుమార్తె లీలా మాధవి, నాగ తులసిరామ్‌లకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పిన్నపరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మానసల కుమార్తె ఆరాధ్యరెడ్డి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక నేతలు ఉన్నారు.

## ఘనంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతులు



**సంతమాగులూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కు మనిషి, భారతరత్న స్వర్గీయ సర్ధార్ వల్లభాయ్‌పటేల్, ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీ పొట్టిశ్రీరాములు వర్ధంతులను సంతమాగులూరు గ్రంధాలయం ఆవరణలో ఆదివారం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకుడు బాదం విజయ భాస్కర్‌రెడ్డి, విద్యార్ధులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తున్న కమలా హైస్కూల్



**మార్కాపురం రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
పట్టణంలోని తర్లుపాడు రోడ్డు అల్లూరి పోలేరమ్మ దేవస్థానానికి సమీపానగల స్థానిక కమలా సిబిఎస్ ఈ హైస్కూల్ నందు ఆదివారం బాస్కెట్‌బాల్, లాన్ టెన్నిస్ కోర్టులను మార్కాపురం -1 టౌన్ ఎస్సై ఐ ఎం సైదాబాబు, మార్కాపురం -2 టౌన్ ఎస్సై ఎం రాజ్ మోహన్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో సిబిఎస్ఈ స్కూల్‌ను స్థాపించి ఊరికి దూరంగా విశాలమైన పాఠశాల ప్రాంగాణంలో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసి అన్ని రకాల స్పోర్ట్స్, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, అన్ని రకాల గేమ్స్‌ను విద్యార్థులకు కోచ్‌ల ద్వారా శిక్షణ ఇప్పిస్తూ చదువుతోపాటు ప్రోత్సహిసున్న కమలా విద్యాసంస్థల కరస్పాండెంట్ పి పవన్‌కుమార్‌ను ప్రత్యేకంఅ అభినందించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న ఎస్సైలు సైదాబాబు, రాజ్‌మోహన్‌లను కమలా హైస్కూల్ ప్రిన్సిపల్ డా॥ స్వరూప్ రంజన్, పాఠశాల కరస్పాండెంట్ పవన్ కుమార్, పిఈటి ఎస్ రజనీష్, ఎస్ శ్రీకాంత్, హరిలాల్ నాయక్‌లు శాలువాలతో సత్కరించారు.

## తెలుగువారికోసం ప్రాణాలు విడిచిన మహనీయులు పొట్టి శ్రీరాములు
### – ఎంపిడిఓ బోగాని శ్రీనివాసులు



**మార్కాపురం రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
తెలుగువారికోసం ప్రాణాలు విడిచిన గొప్ప మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎంపిడిఓ బోగాని శ్రీనివాసులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపిడిఓ బోగాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములును స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 15న ఈ కార్యక్రమం నిర్వహించుకుంటామని అన్నారు. కార్యక్రమం ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన పోరాటాన్ని అందరికీ తెలిసేలా చెవుతూ వారి జీవితంలో కొన్ని సంఘటనలను, పోరాటాన్ని ఎలా ఎందు చేశారు అనే అంశాన్ని అందరికీ ఆయన తెలిపారు. తెలుగువారి కోసం 58రోజులు నిరాహారదీక్ష చేసిన గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులర్పించిన బిజేపి నాయకులు



**గిద్దలూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు పట్టణంలోని రేడియోబావి సెంటర్‌లోగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా బిజేపి ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంపట్ల అంకితభావంతో ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలని అప్పుడే దేశ ఆర్థికాభివృద్ధి చేకూరుతుందని, అందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తి నేటి సమాజంలో యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్లా, సీనియర్ నాయకులు కె చంద్రమోహన్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, పట్టణ ఓబిసి మోర్చ అధ్యక్షులు కొప్పుల నరసింహులు, అసెంబ్లీ ఎస్‌సి మోర్చ ఇంచార్జి బండారి జయప్రసాద్, పట్టణ ట్రెజరీ నూకల శ్రీనివాసులు, బాజీ, మరియు నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## అమరజీవికి ఘన నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



**గిద్దలూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మెయిన్ బజార్‌నందుగల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం పట్ల అంకితభావంతో ప్రతిపౌరుడు బాధ్యతగా మెలగాలని అప్పుడే దేశం ఆర్థికాభివృద్ధి చెందుంతని అన్నారు. అందుకు ప్రతిఒక్కరు ప్రయత్నం చేయాలని పొట్టి శ్రీరాములు స్ఫూర్తి నేటి సమాజంలో యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.

## ఏటిఎంలో చోరీకి యత్నం



**కొండపి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
కొండేపిలోని ఎస్‌బిఐ ఏటిఎంలో శనివారం అర్ధరాత్రి చోరీకి యత్నం జరిగింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు పొదిలి రోడ్డులో ఉన్న ఎస్‌బిఐ బ్యాంకు ఏటిఎంలో శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఏటిఎంను పగలగొట్టేందుకు ప్రయత్నించాడు. వెంటనే ఏటిఎం సెక్యూరిటీ సిబ్బంది బ్యాంకు వారికి సమాచారం తెలియడంతో వారు పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు వెంటనే స్పందించి ఏటిఎం వద్దకు చేరుకోగానే వారి అలజడి విన్న దొంగ పారిపోయాడు. అప్పటికే ఏటిఎం డోర్‌ను సుత్తితో పగలగొట్టి లోపల లాకర్‌ను పగలగొట్టేందుకు సుత్తితో కొడుతున్న దృశ్యాలు సిసి కెమెరాలో నమోదయ్యాయి. కొండపి ఎస్సై సంఘటనా స్థలానికి చేరకొని పరిశీలించి బ్యాంకు అధికారులతో మాట్లాడి క్లూజ్‌టీమ్‌కు సమాచారమందించారు. ఆదివారం క్లూజ్ టీమ్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని ఏటిఎంను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. ఈసంఘటనపై కొండపి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రసన్నాంజనేయస్వామివారికి లక్ష తమలపాకుల పూజ



**అద్దంకి , డిసెంబరు 15 , ప్రభాతవార్త**
అద్దంకి మండలంలోని సింగరకొండ క్షేత్రములో కొలువైన వున్న శ్రీ ప్రసన్నాంజనేయాస్వామి వారికి అదివారం మార్గశిర శుద్ధ పూర్ణిమ మృగశిర నక్షత్రం సందర్భంగా లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పాతఃకాల సుప్రభాత, గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయదాతలు వేదస్వస్తి మంగళవాయిద్యాలతో ఆలయ ప్రదక్షిణ, వినయకస్వామి వారికి సుబ్రమణ్య స్వామి వారికి జీవధ్వజ ఉష్ణవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ, ఋుత్విక్వరుణ తదనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు లక్షతమలపాకుల పూజా కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం స్వామి వారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు వాస్వవ్యులు న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు యశోద దంపతులు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పూజా అనంతరం దేవస్థానం వేదపండితులు అర్చకులు ఉభయదాతలను భక్తులను అశీర్వదించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. మార్గశిర పౌర్ణమి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

## సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ప్రధానన్యాయమూర్తి ఏ భారతి



**గిద్దలూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని సబ్‌జైల్‌ను ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి ఆదివారం తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలను ఉంచే రూములను, అందులోని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మరియు సరుకులను, వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారికి అందుతున్న సదుపాయాలు బాగున్నాయా అని విచారణ ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వారిపై ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అవి లోపించిన వారు ఒకరికి మరొకరు తోడై కుట్రపూరిత ఆలోచనలు చేయడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు మానవ విలువలను పెంచుకోవాలన్నారు. కేసుల నుండి బయటకు వచ్చినవారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేనివారు సంబంధిత మండల న్యాయసేవాధికార సంస్థకు అర్జీ పెట్టుకోవాలన్నారు. అరెష్టు, బెయిల్, ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా న్యాయసేవాధికారి సెక్రటరీ కె శ్యాంబాబు, గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్, గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి మేరీ సారా దానమ్మ, సబ్‌జైల్ సూపరింటెండెంట్ యు లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది కె రవిప్రకాష్ బాబు, పారాలీగల్ వాలెంటీర్ అద్దంకి మధుసూధన్ రావు, జైలు సిబ్బంది, మరియు ఆడ, మగ ఖైదీలు 11మంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రత పాటించండి
### – మంత్రి స్వామి



**కొండపి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
గ్రామాల్లో పరిశుభ్రత పాటించి వ్యాధులబారినుండి కాపాడుకోవాలని సాంఘీక శాఖామాత్యులు డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి గ్రామ నాయకులకు సూచించారు. ఆదివారం కొండపి మండలంలోని ముప్పరాజుపాలెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన మట్టిపాటి రామసుబ్బయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చి గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఆయన పరిశీలించారు. మంచినీటి ట్యాంకుకు కావాల్సిన మరమ్మతులు తక్షణమే పంచాయితీ నిధులతో చేపట్టాలని వాటికి అవసరమైన నిధులను సైతం కేటాయిస్తానని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్న పారిశుద్య పనులను పరిశీలించి పంచాయితీ ద్వారా తక్షణమే పనులు చేపట్టాలని వారు సూచించారు. గ్రామంలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా, సమస్యలు తలెత్తకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, టిడిపి నాయకులు వసంతరాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కట్టవారిపాలెంలో 40 మందికి ఉచిత వైద్యసేవలు

**కొండపి, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
కొండపి పంచాయితీలోని కట్టవారిపాలెం గ్రామంలో ఉన్న మనవూరి వికాసం స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉచిత వైద్యశిభిరంలో 40మంది రోగులకు ఉచిత వైద్య సేవలందించారు. ఒంగోలు దేవీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కంకనాల కృష్ణమోహన్ మరియు వారి సిబ్బందితో ఈ వైద్యశిభిరంలో రోగులకు వైద్యసేవలందించారు. బిపి, షుగరు అనే వ్యాధులు అసలు జబ్బే కాదని శరీరంలో కొన్ని గ్రంధులు పనిచేయకపోవడం వల్లనే ఈ వ్యాధులు వస్తాయని రోగులు అధైర్యపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. 40సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఈ పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి సుబ్బారావు, వి మస్తాన్, ఎం వెంకటేశ్వర్లు, కోటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోతవరం నీటి సంఘం అధ్యక్షులుగా వెంకట సుబ్బయ్య



**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని నీటి సంఘం అధ్యక్ష ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. పోతవరం నీటి సంఘం అధ్యక్షులుగా వేముల వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా బ్రహ్మయ్య సభ్యులుగా బాల నాగమ్మ, గంగమ్మ, ఎర్రంరెడ్డి బాలిరెడ్డి, బోరెడ్డి కోటయ్య ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి వారికి ధృవీకరన పత్రాలను అందజేశారు. నీటి సంఘం ఎన్నికల దృష్ట్యా మండలంలో పది పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై జి.కోటయ్య తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఐడియల్ కాన్వెంట్ 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చీరాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
అట్టహాసంగా ఐడియల్ 2001 బ్యాచ్ రీయూనియన్ పట్టణంలో కేజీ టూ పీజీ విద్యనందించి ఒక వెలుగు వెలిగిన ఐడియల్ కాన్వెంట్ 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. హనరింగ్ టీచర్స్ పేరిట దేశవిదేశాల్లో చదువుకున్న విద్యార్థులంతా ఒక చోట చేరి తమ ఉన్నతికి తోడ్పాటు నందించిన ఐడియల్ కాన్వెంట్ వ్యవస్థాపకులు స్వర్గీయ రావులపల్లి సాంబశివరావు, ఉషారాణిలకు ఘన నివాళులర్పించారు. వారి సేవలను కొనియాడారు. అదే విధంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఐడియల్ సంస్థతో తమకున్న అనుబంధాన్ని గుర్తు తెచ్చుకుని సాంబశివరావు, ఉషారాణిలు తమను కుటుంబ సభ్యుల్లా చూసిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. ఇక విద్యార్థులంతా ఇలా ఒక చోట చేరి తమ ఆత్మీయ వేడుకల్లో ఇలా టీచర్స్‌ను గౌరవించడం ఆనందాన్నిచ్చిందన్నారు. ఒక విద్యాసంస్థ కుటుంబ ప్రతినిధిగా శైవలా హాజరై సంస్థ స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా జరిపి సంస్థ వ్యవస్థాపకులు ఆశయాన్ని నెరవేర్చేందుకు సహకారాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ కాన్వెంట్ పూర్వ ఉపాధ్యాయులు రవి, కృష్ణవేణి, గంగాధర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, మణికుమారి, కలాం, పావని, మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాచ్ విద్యార్థులు అందే దిలీప్, కోట సీతారాం, ఇస్మాయిల్, కార్తీక్, తిరువీధుల రాజశేఖర్, రఫీ, పొన్నూరు చాణిక్య, స్కూల్ ఫౌండర్ గాయత్రీ, సమీరా, గాయత్రీ, మాధవి, సరస్వతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సుస్థిర అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు

**మద్దిపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సుస్థిర అభివృద్ధిని సాధించుట కోసం మండల పరిషత్ సమావేశ మందిరంలో 16వ తేదీ సోమవారం నుంచి రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జ్యోతి తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణా కార్యక్రమాలు మండలంలోని ప్రభుత్వ సిబ్బందిని రెండు బ్యాచ్‌లుగా విడదీసి ఒక్కొక్క బ్యాచ్‌కు రెండు రోజులు పాటు శిక్షణ ఇవ్వనున్నారని ఆమె తెలిపారు. మొదటి విడతగా 16,17వ తేదీల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు సంక్షేమ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు ఎనర్జీ అసిస్టెంట్స్‌లతో పాటు మండల స్థాయి అధికారులకు శిక్షణ నిర్వహిస్తారని, రెండో విడతలో డిసెంబర్ 18,19వ తేదీల్లో అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్‌కు వీఆర్వోలకు గ్రామ సర్వేయర్లకు అగ్రికల్చర్ వెటర్నీరి అసిస్టెంట్లకు ఏఎన్ఎంలకు శిక్షణ నిర్వహిస్తామని ఎంపీడీఓ వి.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ, పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సంతనూతలపాడులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం, స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు వాసవి క్లబ్, మండల ఆర్యవైశ్య సంఘం, సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి జీఎల్ ప్రసాదరావు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు జి.బద్రీనారాయణ, ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.శరత్‌బాబు, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ప్రతినిధులు ఎస్.వెంకన్న, ఎస్.తిరుమలరావు, సీహెచ్ మధు, టి.ఏడుకొండలు, వేమా సుబ్బారావు, సీహెచ్ బ్రహ్మయ్య, జి.హరినాథబాబు, కే.కోటేశ్వరరావు, ఏ1 ధన శేఖర్, పి.గిరి,ఎన్.శ్రీను, మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు జి.శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో పొట్టి శ్రీరాములుకు పలువురు ఘన నివాళులు

**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో ఆదివారం నాడు అమరజీవి వర్ధంతిని పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు విగ్రహానికి చీమకుర్తి మున్సిపల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, వైఎస్ భారతి సేవా సమితి అధ్యక్షురాలు పాటిబండ్ల రాజా సులోచన, మాజీ కౌన్సిలర్ పాటిబండ్ల శారద, మాజీ వార్డు మెంబర్ పి.దానమ్మ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పిన్నిక శ్రీనివాస్ యాదవ్ తదితరులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు.

## గుంటూరులో జరిగే మాలల గర్జనకు తరలివెళ్లిన పలువురు సోదరులు

**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15న ఆదివారం నాడు మాలమహానాడు ఆధ్వర్యంలో జరిగే మాలల మహాగర్జనకు బహిరంగ సభ వేడుకలకు సంతనూతలపాడు నుండి మాలల మహానాడు నేతలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాల మహానాడు నాయకులు మార్పుడి అంజయ్య, ఇస్త్రర్ల శ్రీనివాసరావు, సంకే సుబ్బారావు, కారుమంచి నాగరాజు తదితరులు పలు వాహనాలలలో వీరు తరలివెళ్లారు.

## ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా తిరిగి వేమా మల్లేశ్వరరావు ఎన్నిక

**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నూతన కమిటీ అధ్యక్షులుగా తిరిగి వేమా మల్లేశ్వరరావును ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తిరిగి శిఖాకొల్లి సత్యనారాయణ, సెక్రటరీగా పబ్బిశెట్టి ఆంజనేయులు(టెలిఫోన్) కోశాధికారిగా వేమా చిన్న వెంకట కృష్ణారావులను కమిటీ సభ్యులను తిరిగి ఏకగ్రీవంగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. మరొక రెండు సంవత్సరాలు పాటు ఈ నూతన కమిటీ బాధ్యతలను కొనసాగిస్తారు. నూతన కమిటీని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.శరత్‌బాబు, ఆర్యవైశ్య నాయకులు జీఎల్ ప్రసాదరావు, ఎస్.వెంకన్న, ఎస్.శ్రీమన్నారాయణ, వేమా సుబ్బారావు, అంకంశెట్టి, కే.మురళి, ఎం.మారుతి, సీహెచ్ శ్రీనివాసరావు, వేమా ప్రభాకరరావు, శ్రీనివాసరావు, ఏ.ధనశేఖర్, బి.రాందాసు, ఎస్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

**సింగరాయకొండ, డిసెంబర్ 15,ప్రభాతవార్త**



ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని మాజీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి కొనియాడారు. ఆదివారం స్థానిక రైల్వే రోడ్డు లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహాపురుషుడు శ్రీరాములు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదాలశంకర్, సవలంకోటి, ఎస్.రవినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి ప్రతి హిందూ కుటుంబం తరలి రావాలి

**- సనాతన ధర్మంలో దేవాలయాలే కీలకం**

**సింగరాయకొండ, డిసెంబర్ 15,ప్రభాతవార్త**




జనవరి ఐదవ తేదీ విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు ప్రతి హిందూ కుటుంబం తరలిరావాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సేవా సహ ప్రముఖ్ కొనికేటి వెంకట శేషారావు పిలుపునిచ్చారు. హైందవ శంఖారావం సన్నాహక కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శేషారావు మాట్లాడుతూ... సనాతన హిందూ ధర్మంలో దేవాలయాలు కీలకమన్నారు. గతంలో దేవాలయాలు జ్ఞాన, ఆధ్యాత్మిక సంపదను అందించడమే కాకుండా సంస్కార, విద్యా, అన్నదాన కేంద్రాలుగా విరాజిల్లాయని చెప్పారు. అయితే స్వాతంత్రం వచ్చిన 77 సంవత్సరాల నుంచి దేవాలయాలు ప్రభుత్వాల ఆధీనంలో ఉండటం వలన దేవాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వాల నుంచి దేవాలయాలను విముక్తి, హిందూ దేవాలయాల్లో అన్య మతస్థులు ఉద్యోగులుగా ఉండకూడదు, అన్యాక్రాంతమైన హిందూ దేవాలయాల ఆస్తులను స్వాధీనం చేసుకొని దేవాలయాలకే అప్పగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఖండ కార్యవాహ కృష్ణంరాజు, వ్యవస్థా ప్రముఖ్ కప్పెర వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఎస్ ఖండ సంపర్క్ ప్రముఖ్ శ్రీరామ మూర్తి, సేవా ప్రముఖ్ అనుములు దినేష్, సమరసత సేవా ఫౌండేషన్ బాల వికాస కేంద్రం ప్రకాశం జిల్లా సహ కన్వీనర్ చిలకపాటి సుధాకర్, సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్, సహసంయోజకులు విఘ్నేశ్వరుడు, జరుగుమల్లి కృష్ణస్వామి, అద్దంకి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రేగిపోతున్న సైబర్ నేరగాళ్లు

**- పోలీసు అధికారులను సైతం వదలని వైనం**

**- బలైపోతున్న అమాయకులు ఎందరో**



**మార్కాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



పశ్చిమ ప్రకాశ ప్రాంతంలో సైబర్ నేరగాళ్లు పెట్రేగి పోతున్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని మోసపూరిత విధానాలను జోడించి వారు చేస్తున్న ఆన్‌లైన్ మోసాలకు ఎందరో అమాయకులు బలైపోతున్నారు. నేరాలను నిరోధించే పోలీసు శాఖను కూడా వారు వదలకుండా చేతివాటం చూపుతుండటం తో లబోదిబో మంటున్నారు. మార్కాపురం టూటౌన్ ఎస్సై డాక్టర్ రాజమోహన్‌రావు మొబైల్ నెంబరును ఐదేళ్ల సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేయగా అప్రమత్తమైన ఎస్సై ఒంగోలు సైబర్ నేర విభాగానికి ఫిర్యాదు చేశారు. తిరిగి తాజాగా ఆదివారం కంభం సీఐ మల్లికార్జున మొబైల్ నెంబరును సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. సీఎం కిసాన్ నిధి లింక్ సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసు అధికారులు ఆ లింకును ఓపెన్ చేయవద్దని ప్రజలకు సందేశాలు జారీ చేశారు. ఎస్సై నరసింహారావు కూడా ఆ లింకును ఓపెన్ చేయవద్దని, కొందరు ఆగంతకులు నెంబర్ హ్యాక్ చేశారని సామాజిక మాధ్యమం ద్వారా తెలిపారు. ఇలాగే సైబర్ నేరగాళ్లు అనేక మంది వ్యాపారులు, అధికారుల నెంబర్లను హ్యాక్ చేస్తూ అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల భారిన అనేక విధాల మోసాలకు గురి అయిన ప్రజలు మార్కాపురం ప్రాంతంలో ఎందరో ఉన్నారు. పాత నోట్లు కొత్త రూపాయలలో కొనుగోలు చేస్తామని ఆన్లైన్ ద్వారా మీకు లాటరీ తగిలిందని, రకరకాల మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేర విభాగం ప్రత్యేకించి మోసపోయిన వారు ఆ విభాగానికి ఆశ్రయించడంలో విఫలమవుతున్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అధికారులు కళాశాలలో, పాఠశాలలో, జనసంచార కూడళ్లలో సైబర్ నేరాల అప్రమత్తంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్యపరుస్తున్నప్పటికీ ఏదో ఒక చోట ఏదో ఒక రూపంలో సైబర్ నేరగాళ్లు భారీ మోసాలకు పాల్పడుతున్నారు. అధికారులు ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సాంకేతికతతో నేరగాళ్ళపై ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

**- ముద్దాయి వద్దనున్న ఆరు లక్షల సొత్తు స్వాధీనం**

**సింగరాయకొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



పగటిపూట సంచరిస్తూ తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడుతున్న దొంగను సింగరాయకొండ పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్దనున్న ఆరు లక్షల రూపాయలను సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ,సిహెచ్. హజరత్తయ్య తెలిపారు. ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సుందర్ నగర్ లో నివాసముంటున్న కుంచాల సునీత భర్త వెంకటప్పయ్య ఉదయం 8:30 గంటలకు ఇంటికి తాళం వేసి స్థానిక ఎం.ఎస్.ఆర్ ఫ్యాక్టరీలో కూలి పనికి వెళ్లి సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి వస్తారు.ఈ క్రమంలో డిసెంబర్ రెండో తేదీ సాయంత్రం సునీత కుమారుడు ఇంటికి వచ్చి చూడగా తాళం తీసి బీరువాను పగలగొట్టి ఉన్నారని కుమారుడు తల్లికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. కందుకూరు నియోజకవర్గానికి చెందిన కట్ట మధుబాబు చెడు వ్యసనాలకు బానిస అయ్యి పగటిపూట ఎవరు లేని సమయంలో తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి ఇళ్లల్లోకి ప్రవేశించి బీరువాలను పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో మధుబాబు పై కందుకూరు,కందుకూరు రూరల్, గుడ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి కేసులు నమోదై ఉన్నాయని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం సూర్యాపేటలో మూడు కేసుల్లో ముద్దాయిగా ఉన్నారని తెలిపారు.నేరాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసి క్లూస్ టీమ్ కూడా ఆధారాలు దొరకకుండా త్వరగా అక్కడినుంచి పారిపోతాడు అని తెలిపారు. ఈ కేసును ఎంతో సీరియస్ గా తీసుకున్న ఎస్.పి ఏ.ఆర్ దామోదర్,డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ,సీఐ హజరత్తయ్యా, ఎస్సై బి మహేంద్ర తన సిబ్బందితో బృందాలుగా ఏర్పడి అత్యాధునిక పరిజ్ఞానంతో చాకచక్యంగా ఆదివారం ఉదయం ముద్దాయి కట్ట మధుబాబును కందుకూరు ఫ్లై ఓవర్ వద్ద అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసును ప్రత్యేక చొరవ తీసుకొని కేసును చేదించటం లో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ,బి. మహేంద్ర,ఏఎస్ఐ మహబూబ్ బాషా, కానిస్టేబుల్ లను ఎస్.పి ఏ.ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆలా ఏర్పాటు చేసుకుంటే కేసు దర్యాప్తు త్వరగా చేదించవచ్చునని అన్నారు. పట్టణంలోని ప్రధాన కూడల్లు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు.ఎవరైనా రౌడీ షీటర్, ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**దర్శి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



దర్శి పట్టణ శివరాజ్‌నగర్‌లోని క్రీస్తు మార్గం మినిస్ట్రీస్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు దర్శి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కైపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీస్తు బోధనలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు వెంకటేశ్వర్లు, నరేంద్ర, రాజు, మండల నాయకులు రామిరెడ్డి, సురేష్, దానియేలు, చెన్నారెడ్డి, జనార్దన్, ప్రసాద్, సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

**దర్శి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



దర్శి మండలంలోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. పట్టణంలో ఝాన్సీ లక్ష్మీ ఏజెన్సీలో సుమారు రూ.1,11,500 విలువ కలిగిన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. మణికంఠ ట్రేడర్స్‌లో సుమారు రూ.3,01,150 విలువ గల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నాగార్జునట్రేడర్స్‌లో ఎరువుల అమ్మకాలు వ్యత్యాసాలు చూసి వారిపై 6ఏ కేసు నమోదు చేసి సుమారు రూ.89,100విలువ కలిగిన ఎరువులను సీజ్ చేశారు. పరమేశ్వర ఫర్టిలైజర్స్‌లో అమ్మకాలలో వ్యత్యాసాలు గమనించి 6ఏ కేసు నమోదు చేసి సుమారు రూ.42,362.5 రూపాయలు విలువ కలిగిన ఎరువులను సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాఘవరావు, సీటీఓ రామారావు, విజిలెనన్స ఏవో నాగ ప్రసాద్, స్థానిక మండల వ్యవసాయాధికారి వి.బాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరజీవికి ఘన నివాళి

**దర్శి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



దర్శి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు సూరే సుబ్బారావు, మండల సంఘం అధ్యఓఉలు భూమా సుబ్బారావు, సెక్రటరీ ఎన్నుమూరి రాము ట్రేడర్ కొత్త మాస సాయి యువజన సంఘం అధ్యక్షులు సూర్య కిరణ్, దర్శి ఆర్యవైశ్య సంఘం పెద్దలు సోదరులు పాల్గొని జయప్రదం చేశారు. బొగ్గరపు సుబాబరావు, కొల్లా భాస్కర్, శ్రీదర్ల బసవయ్య, అచ్చు సత్యం, కొల్లా చెంచయ్య, సూరే సుబ్బారావు, టీచర్ సూరే మహేష్, దేవత ప్రసాద్, మునగా అరుణ్, వీజీ శ్రీను, సింగంశెట్టి మల్లి పాల్గొన్నారు.

**మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో :**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున ఘనంగా నివాళులర్పించారు. మెయిన్ బజార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు ధనిరెడ్డి వెంకటరెడ్డి, మానవత సంస్థ కమిటీ సభ్యులు ఎస్ఎన్‌సీహెచ్ సుబ్బారావు, సీహెచ్ బసవయ్య, పానుగంటి మోహన్‌రావు, రాజంపల్లె నర్సింగరావు తదితరులు పాల్గొని అమరజీవి సేవలను కొనియాడారు.

# సబ్‌జైల్‌ని సందర్శించిన జిల్లా జడ్జి భారతి

**దర్శి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



దర్శిలో ఉన్న సబ్ జైల్‌ని ఆదివారం జిల్లా జడ్జి భారతి, సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్‌రెడ్డి సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఖైదీలకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. వీటితో పాటు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్యాంబాబు,సబ్ జైలు దర్శి సూపరింటెండెంట్ వి.వెంకటరమణ, అడ్వకేట్లు, సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నివాళులు

**ముండ్లమూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముండ్లమూరు మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముండ్లమూరు లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళులర్పించిన వారిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పులికొండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సికాకొల్లి సుబ్బారావు, జిల్లా నెంబర్ కన్న కొండ సుధాకర్, బ్రహ్మేశ్వరరావు, పులికొండ శ్రీనివాసరావు, రమేష్, పులికొండ వెంకటరావు, అమర సురేష్, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పది మంది జూదరులు అరెస్టు

**తాళ్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామ శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్న పది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 5 కోళ్లు, రూ.16వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని త్వరలో కోర్టులో హాజరుపరుస్తామని ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై వెంట సిబ్బంది ఆదిరెడ్డి, బ్రహ్మనాయుడు, రాములు, మాలకొండయ్య, శ్రీను, వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

# పెద్దదోర్నాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల కొరత

**- పోస్టుమార్టం సౌకర్యం లేక అవస్థలు**

**పెద్దదోర్నాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని30 పడకల నుంచి 50 పడకల ఆసుపత్రిగా మార్చిన విశాల భవనాలు నిర్మించిన డాక్టర్ల కొరతతో రోగులు అల్లాడుతున్నారు. ఈ వైద్యశాలకు 12 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగ కేవలం ఐదు మంది మాత్రమే ఉన్నారు. 200 మంది నుండి 300 మంది వరకు రోగులు వైద్యశాలకు వచ్చి పోతుంటారు. కానీ సంబంధిత రోగాలకు సేవలందించే డాక్టర్లు లేకపోవడంతో ఉన్న డాక్టర్లతోనే సరిపెట్టుకుని నిరాశ నిస్పృహాలతో పోతున్నారు. ఇక పెద్దదోర్నాల మండలం నల్లమల అరణ్యంతో విస్తరించి ఎత్తయిన కొండలు లోయలు ఉంది. ఈ అరణ్యంలోనే ఇటు శ్రీశైలానికి, అటు ఆత్మకూరుకు రోడ్డు మార్గం. దీంతో కొండలలో వాహన రాకపోకల సమయంలో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. రోడ్డు ప్రమాదంలో ఎందరో మరణించారు. ఎందరో క్షతగాత్రులు అయ్యారు. మృత్యువాత పడిన మృతుదేహాలకు పోస్టుమార్టం చేసేందుకు పెద్దదోర్నాలలో పోస్టుమార్టం సౌకర్యం లేదు. రోడ్డు ప్రమాదంలో నలుగురైదురు మృతి చెందినప్పుడు మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించుకున్నప్పుడు బాధిత కుటుంబాలు పడే ఆగచాట్లు అన్ని ఇన్ని కావు. ఆసుపత్రి చూడదానికి సుందరంగా ఉన్న లోపల మేడిపండు చందంగా ఉంది. విముక్త చిరుతల పక్షి పార్టీ కార్యదర్శి తూమాటి అచ్చయ్య, పెద్దదోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలు, డాక్టర్ల పనితీరుపై, సౌకర్యాల కొరతపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు గుంటూరు నుంచి వచ్చిన ప్రత్యేక అధికారిణి షేక్ మజీదా విచారణ కూడా చేశారు. సమస్యలు దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమస్యలు ఇలా తాండవిస్తుంటే గిరిజనుల కోసం అయినముక్కల వద్ద ప్రభుత్వం నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణపు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. పెద్దదోర్నాల మండలంలో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొర్రపోలు సామాజిక ఆరోగ్య కేంద్రం, పెద్దదోర్నాలలో ప్రభుత్వ సామాజకి ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికి అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా అన్ని ఆసుపత్రులు ఉండి కూడా పోస్టుమార్టం గది లేకపోవడంతో మృతదేహాల వద్ద ఎదురవుతున్న బాధలలో అన్ని ఇన్ని కావు. పాలకులు గొప్ప గొప్ప మాటలు చెప్పకుండా కనీసం డాక్టర్ల పోస్టులను భర్తీ చేపించి రోగులకు ఆరోగ్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటే మంచిది, లేకుంటే ప్రజలు కూడా కీలేరిగివాత పెడతారనేది తెలుసుకుంటే చాలు.

# అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతోనే విజయం సాధించా

**- మార్కాపురం ఎమ్మెల్యే కందుల**

**కొనకనమిట్ల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

పొదిలి పట్టణంలోని తెలుగు బాప్టిస్టు సెంటనరీ చర్చిలో క్రిస్టియన్ సోదరులు ఆదివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి సన్మాన సభ ఏర్పాటు చేశారు. మొదటిగా ఎమ్మెల్యేలచే కేక్ కట్ చేయించి అందరికి పంచి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మద్దతులోనే విజయం సాధించానని అన్నారు. స్మశాన వాటికను త్వరలోనే ఎంపీతో చర్చించి గ్రాంట్ నుండి స్మశాన వాటిక ఏర్పాటు చేసేట్లు చూస్తానని క్రిస్టియన్ సోదరులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి కొంత నిధులు కొరత ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి వర్యులు నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణన తిరిగి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని వారి సేవలను కొనియాడారు. మార్కాపురం నియోజకవర్గాన్ని కూడా త్వరలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారీగా క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. తొలుత చర్చి కమిటీ అధ్యక్షులు వసంతకుమార్, సభ్యులు పెరికే సుఖదేవ్, ముక్కర కిరణ్, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టిశ్రీరాములు 72వ వర్ధంతి వేడుక

**కురిచేడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



స్థానిక కురిచేడు శాఖా గ్రంథాలయంలో గ్రంధపాలకురాలు ఎల్.సుమతి నేతృత్వం లో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకురాలు సుమతి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసులో రాజధాని ఉన్నప్పుడు ఒకే భాష మాట్లాడే వ్యక్తులకు ఒకే రాష్ట్రం ఉండాలని తెలుగు పదానికి గుర్తుతెచ్చిన మహానుభావుడని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కే.జోసెఫ్, దళిత బహుజన నేత అంబటి వెంకటేశ్వరరెడ్డి, ఆర్యవైశ్య యువజన నాయకుడు నరసింహం, బీహెచ్‌పీఎస్ కంభంపాటి అనిల్, ఎంఎస్ఎఫ్ సంఘం అధ్యక్షులు కంభంపాటి ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కాశినాయన ఆరాధనోత్సవాలు

**కురిచేడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కురిచేడులో ఆదివారం కాశీనాయన ఆశ్రమం వద్ద ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆశ్రమ నిర్వాహకులు శశికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుంచి కాశీనాయన ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రి కాశీనాయన చిత్రపటాన్ని కురిచేడు వీధుల్లో ఊరేగింపు జరిగింది.

# తెలుగువారి ఉనికి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం

**- పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళి**

**మార్టూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



ఆంధ్రరాష్ట్ర సాధన కోసం తెలుగువారి ఉనికి కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధితోనే ఆయనకు నిజమైన నివాళి అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ మన రాష్ట్ర ఏర్పాటు శ్రీ పొట్టి శ్రీరాములు బలిదానంతోనే జరిగిందన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలుగువారి ఉనికి కోసం ప్రాణాలర్పించారన్నారు. ఆంధ్రులకు ఒక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు కలలు కంటే.. తెలుగువారి ఆత్మగౌరవం కోసం నందమూరి తారక రామారావు పోరాడారన్నారు. దేశం కోసం బతికిన శ్రీ పొట్టి శ్రీరాములు లాంటి నాయకులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అందరికి ఆదర్శప్రాయుడని అన్నారు. ఎందరో నాయకులను ఎదిరించి తెలుగువారి ఆత్మగౌరవం, ఉనికి కోసం శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేశారని ఆయన చేసిన పోరాటం దేశాన్ని కదిలించిందన్నారు.

# అన్నదాన భవనానికి విరాళం

**తాళ్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడులో వేంచేసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటి గంగా భవానీఅమ్మవారి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నప్రసాద భవనానికి వెలుగువారిపాలెం పంచాయతీ పరిధిలోని గంగపాలెంకు చెందిన పఠాన్ మీరా సాహెబ్ కుమారుడు బాలాజీ(మైసూర్ డాక్టర్) రూ.27వేలు విరాళంగా అందజేశారు. గుంటి గంగా భవానీ ఆలయ కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మంకు ఆదివారం ఆలయం వద్ద ఈ మొత్తాన్ని అందజేశారు.

## గుంటి గంగా భవానీ ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా వాసు బాధ్యతలు

**తాళ్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారి ఆలయ దేవాదాయశాఖ ఇన్‌ఛార్జీ ఈవోగా గుంటపల్లి వాసు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఈవో పి.కార్తీక్ బదిలీపై కందుకూరు వెళ్లారు. ఇన్‌ఛార్జీ ఈవో వాసు తాళ్లూరు గ్రూప్స్ దేవాలయాలు చూస్తుండగా అదనంగా గుంటి గంగా భవానీ ఆలయ ఇన్‌ఛార్జీగా బాధ్యతలు స్వీకరించారు. దేవాలయాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## కనిగిరి మండల ఆర్యవైశ్య అధ్యక్షుడిగా మామిడి రమేష్ ఎన్నిక

### – అభినందనలు తెలిపిన ఆర్యవైశ్యులు



**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
కనిగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా మామిడి రమేష్ ఎన్నిక య్యారు. ఆదివారం ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో ఆర్యవైశ్య మండల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల అధికారిగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గువ్వల శ్రీనివాసులు, పర్యవేక్షకులుగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ చెక్కా సుబ్బరాయుడు వ్యవహరించారు. కనిగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా మామిడి రమేష్ ఎన్నిక కావడంతో పలువురు ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మామిడి రమేష్ ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు కొలిపర్తి మారుతి కుమార్, కొప్పరపు సత్యాలు, కనిగిరి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వివి మనోహర్‌రావు, శ్రీ విజయ మార్కండేశ్వరి దేవస్థానం మాజీ చైర్మన్ గొంట్ల మల్లిఖార్జునరావు, ఓలేటి చిన్న, రాచపూడి వెంకటేశ్వర్లు, తడికమల్ల వెంకటేశ్వరరావు, అద్దంకి పెద రంగబాబు, చిన్నబాబు, ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, బచ్చు వెంగళరావు, దర్శి సుబ్రహ్మణ్యం, పుట్లూరు ప్రతాప్, జగదీష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం రామాలయం వీధిలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సంకల్ప సిద్ది కోసం ప్రాణ త్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గువ్వల శ్రీనివాసులు, చెక్కా సుబ్బరాయుడు, కొలిపర్తి మారుతి కుమార్, కోట సత్యాలు, రాచపూడి వెంకటేశ్వర్లు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఐవీ నారాయణ, ఓలేటి చిన్న, మామిడి రమేషన, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వివి మనోహర్‌రావు, వరప్రసాద్, వాటర్ ప్లాంట్ అధినేత రంగ ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కాశినాయన ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని కొత్తపేట 16వ వార్డులో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ భగవాన్ కాశినాయన స్వామి ఆశ్రమంలో 29వ ఆరాధన మహోత్సవంలో ఆదివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పులి విజయలక్ష్మీ, శ్రీనివాసులు, నాయకులు,భక్తులు, ప్రజలు పాల్గొనికార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
అమరజీవి ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన కనిగిరి ప్రాంత వాసి స్వాతంత్ర్య సమరయోధుడు పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ఆదేశాలతో వైసీపీ నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు కనిగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం కనిగిరి వాసులకు గర్వకారణమని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి పటిమ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, హెచ్ఎంపాడు సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, తొగట క్షత్రియ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ సిగ కృష్ణారావు, దర్శి ఫణి కుమార్, బచ్చు వెంగళరావు, వాణిజ్య విభాగం నాయకులు తడికమల్ల వెంకటేశ్వర్లు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, రాచర్ల నరేష్, మాజీ డైరెక్టర్ దద్దాల రాములు, కనిగిరి టౌన్ నాయకులు దాసరి మురళి, హెచ్ఎంపాడు నాయకులు బాలాజీ, రమేష్‌రెడ్డి, షేక్ రహమాన్, బాదం సత్యనారాయణ, కౌన్సిలర్ పులి శ్రీను, దర్శి వెంకట సుబ్రహ్మణ్యం, మాదాల సుబ్బారావు, ఖాదర్ భాషా, దేవిరెడ్డి వెంకట స్వామిరెడ్డి, వైసీపీ మహిళా విభాగం నాయకురాలు నాగమణి, భారతి, నాగూర్‌బి, సుష్మిత, షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు.

### తాళ్లూరు నీటి సంఘం పాలకవర్గ సభ్యులను అభినందించిన టీడీపీ నాయకులు



**కనిగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
తాళ్లూరు పంచాయతీలో శనివారం జరిగిన రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ఏకగ్రీవం అయిన సందర్భంగా ఆదివారం తెలుగుదేశంపార్టీ నాయకులు పాలకవర్గ సభ్యులను అభినందించారు. నీటి సంఘం అధ్యక్షుడిగా గంగవరపు పెద్ద సుబ్బయ్య, ఉపాధ్యక్షురాలిగా నలబాల రవణమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు తహశీల్దార్ చింతలపూడి అశోక్‌కుమార్‌రెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బజాజ్ ఓబుల్‌రెడ్డితో పాటు మూలే స్వామిరెడ్డి, బాలు కోటేశ్వరరావు, సంగన రామిరెడ్డి, బత్తుల తిరుపతయ్య అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే కందులను సన్మానించిన నీటి సంఘం ఏకగ్రీవ అధ్యక్షులు



**మార్కాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఏకగ్రీవంగా ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షులు అందరూ ఆదివారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. ఎంతో బాధ్యతతో నీటి సంఘం అధ్యక్ష బాధ్యతలను అప్పచెప్పిన రైతులను ప్రోత్సహించిన నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు. మార్కాపురం-1 నీటి సంఘానికి అధ్యక్షులు, సహాధ్యక్షులుగా దగ్గుల శ్రీనివాసరెడ్డి, రుద్రపు శ్రీనివాసులు, మార్కాపురం-2 నీటి సంఘానికి ఆర్.వెంకటేశ్వరరెడ్డి, ఏ.వెంగలయ్య అధ్యక్ష, సహకార్యదర్శులుగా ఎన్నికయ్యారు.అలాగే మండలంలోని భూపతిపల్లి, పెద్దనాగులవరం, తిప్పాయపాలెం, పెద్ద యాచవరం, శివరామపురం, వేములకోట నీటి సంఘాలు ఏకగ్రీవంగా అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎంతో బాధ్యతాయుతమైన పదవికి వన్నె తెచ్చి రైతు సమస్యలను పరిష్కరించి వారి ఆదరాభిమానాలు పొందాలని సూచించారు.

### వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుక

**పామూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



అమరజీవి ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన కనిగిరి ప్రాంత వాసి స్వాతంత్ర్య సమరయోధుడు పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా పామూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గడ్డం వెంకట నారాయణరెడ్డి, దండు నారాయణరెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, షేక్ గయాజ్, రసూల్, ఖాన్, షైక్ వసీమ్, షైక్ సోయల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజీ జీవితంలో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలి



**మార్కాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఉరుకులు పరుగులు బిజీ జీవితంలో మానసిక ఉల్లాసం కోసం దేహధార్యుడం కోసం కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని మార్కాపురం పట్టణ ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్‌రావులు అన్నారు. అల్లూరి పోలేరమ్మ గుడి సమీపంలో స్థాపించిన కమల సీబీఎస్ఈ పాఠశాలలో ఏర్పాటు బాస్కెట్ బాల్, టెన్నిస్ కోర్టులను వారు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పెద్ద మానసిక ఉల్లాసం కోసం క్రీడా ప్రపంచంపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని స్పోర్ట్స్ కోట కింద కూడా ఉద్యోగాలు పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని క్రీడల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమల విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.పవన్ కుమార్, సీబీఎస్ఈ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజన్, పీఈటీ రజనీష్, ఎస్.శ్రీకాంత్, హరిలాల్ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 72వ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం



**మర్రిపూడి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం వెలకట్టలేనిదని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 72వ ఆత్మార్పణ(వర్ధంతి) దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శ్రేస్సు కోసం పొట్టి శ్రీరాములు దృఢ సంకల్పం నేటి యువతకు ఆదర్శప్రాయం అన్నారు. సంకల్ప బలంతో లక్ష్యాన్ని సాధించవచ్చని పొట్టి శ్రీరాములు నిరూపించారన్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో అప్పటి ప్రభుత్వం ఆగ మేఘాల మీద ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. పొట్టి శ్రీరాములు ప్రకాశం జిల్లా పీసీ మండలం పడమటి పల్లె వాసి కావడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.జగదీష్, ఏపీవో గడ్డం రాంబాబు, పీఆర్ ఏఈ నామా జాలయ్య, ఏవో షేక్ కాశీం పీరా, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ షకుమార్, జూనియర్ అసిస్టెంట్ పి.సూర్యవంశీ కృష్ణ, ఆఫీసర్ సబార్డినేట్ కే.మాధవరావు, సునీల్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అలవల నరసింహారావు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు అలవల హరిప్రసాద్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మేడ నరసింహారావు, జూటూరు నరసింహారావు, అచ్యుత ప్రసాద్, అలవల జాల్లయ్య, గ్రీన్ అంబాసిడర్ గురవయ్యలు పాల్గొన్నారు.

### కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేసిన ఎస్సై కిషోర్ బాబు



**పామూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని నుచ్చుపొద పంచాయతీ పరిధిలోని చిలకపాడు పొలాల్లో నిషేధిత కోడిపందాలు నిర్వహిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.3500ల నగదు,ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై టి.కిషోర్‌బాబు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా సరే శిక్షకు అర్హులేనని అన్నారు. మండలంలో నిషేధిత పేకాట, కోడిపందాలు, గంజాయి విక్రయాలు, బెల్టు షాపులు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు కిషోర్‌బాబు తెలిపారు. బెల్టు షాపుల వల్ల గ్రామాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని, ప్రతీగ తరచు ప్రశాంతంగా ఉన్న పల్లెలు గొడవలకు బూతులవుతున్న బెల్టు షాపులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కోడిపందాలు, పేకాట ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఫిర్యాదు చేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలియజేశారు.

## ఈ నెల 17,18,19వ తేదీల్లో పామూరులో ఆధార్ అప్డేట్ కేంద్రం

### – ఎంపీడీఓ సురేష్



**పామూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఈనెల 17,18,19వ తేదీల్లో పామూరులోని ఒకటో సచివాయలంలో ఉచిత ఫ్రీ ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ బొల్లినేని సురేష్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు వారి సమస్యల పరిష్కారం కొరకు మూడు రోజులు పామూరులో ఆధార్ అప్డేట్, చేర్పులు మార్పులు కొరకు కేంద్రాన్ని సట్టుమడుగు సచివాలయం, నుచ్చుపొద సచివాలయ కేంద్రాల నుంచి ఆపరేటర్ల ద్వారా ప్రతి ఒక్కరికి ఆధార్ అప్డేట్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఆధార్ నమోదు కేంద్రానికి వచ్చి ప్రభుత్వం కల్పించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సురేష్ తెలిపారు.

## మాలల మహాగర్జనకు తరలిన మాలలు



**టంగుటూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఆదివారం గుంటూరులో జరిగిన మాలల మహాగర్జనకు టంగుటూరులోని అంబేద్కర్ నగర్, బాపూజీ కాలనీ, టంగుటూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున వాహనాలతో సంఘ నాయకులు బయలుదేరారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ జరిగితే ప్రభుత్వాలకు మాలలు సత్తా ఏందో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ను, నకతోటి పేరయ్య, టి.క్రాంతి, కే.రాజు, దేవరపల్లి చంద్రబాబు, ప్రవీణ్, సతీష్, శివకృష్ణ, మద్దిరాల వెంకన్న, దమ్మాల భాను ప్రతాప్, పెద్ద ఎత్తున యువకులతో హాలోమాల ఛలో గుంటూరు కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## పుష్ప-2కి వెళ్లి మృతి చెందిన వ్యక్తి



**టంగుటూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
టంగుటూరులోని వెంకటేశ్వర థియేటర్ పుష్ప-2 సినిమాకి స్పీకర్ బాక్స్ పైనపడి తలకు గాయం కావడంతో ట్రీట్మెంట్ కొరకు కంచర్ల వెంకటేశ్వర్లు హాస్పిటల్‌కి ఒంగోలు సంఘమిత్రకు అలాగని విజయవాడ హాస్పిటల్‌కి వెళ్లి తీసుకుంటూ మృతి చెందాడు. మృతునికి గతంలో ఆర్ట్ ఆపరేషన్ కూడా జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ రోజు మృతదేహాన్ని ఇస్తారన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల విజేతలకు

### ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ప్రోత్సాహక నగదు అందజేత



**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సంతనూతలపాడు హైస్కూల్లో ఎన్నారై డాక్టర్ సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలైన ప్రకాశం జట్టు, ఈస్ట్ గోదావరి జట్టులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు కింద సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ప్రోత్సాహక నగదు కింద రూ.75000, రూ.50వేల రూపాయలను వారికి అందజేసేందుకు గాను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావుకు పంపిణీ చేశారు. ఆయా విజేతలకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ అందజేసిన ప్రోత్సాహక నగదును ఈ మేరకు అందజేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ట్రెజరర్ రమేష్, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా హాళ్లల్లో భద్రతా ప్రమాణాలు పరిశీలించాలి

### – సీపీఐ టంగుటూరు మండల కార్యదర్శి టి.ప్రభాకర్ డిమాండ్



**టంగుటూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సినిమా హాళ్లల్లో భద్రత ప్రమాణాలను అధికారులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ టంగుటూరు మండల కార్యదర్శి టి.ప్రభాకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ టంగుటూరులోని వెంకటేశ్వర థియేటర్‌లో పుష్ప సినిమా చూస్తున్న ప్రేక్షకుడి తలపై సౌండ్ బాక్స్ పడి ఆసుపత్రి పాలయ్యారు అన్నారు. ప్రస్తుతం ఆ ప్రేక్షకుడి తలకుతీవ్ర గాయాల వలన కోమాలో చావు బతుకుల మధ్య పోరాడుతున్నాడని, ఘటన జరిగిన వారం రోజులు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు పోలీసు వారు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారని ఆయన అన్నారు. థియేటర్లలో భద్రత డొల్లతనం అర్థమవుతుందని ఒక పక్క అధిక రేట్లతో టిక్కెట్లు విక్రయిస్తూ మరొక పక్క భద్రత ప్రమాణాలను పాటించకుండా ప్రేక్షకులను ఇబ్బంది పెట్టడం సబబు కాదని అన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## ఎరుషలేము క్రైస్తవ ప్రార్థన మందిరంలో యవనస్తుల కూడిక



**టంగుటూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన టంగుటూరులోని అరుంధతి నగర్‌లో గల నూతన ఎరుషలేము క్రైస్తవ ప్రార్థన మందిరంలో యవనస్తుల కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా దైవజనులు పిలిపించుకుని ఆత్మీయ సందేశం యవ్వనస్తులు ఈలోకంలో ఎలాగనడుచుకోవాలో ఈ పాప లోకంలో మన రక్షణ కాపాడుకునే విధంగా నీకు మాధ్యమాల్లో పాపం చేసేందుకు సాతాను వినియోగించుకోవడం వలన సులువుగా చిక్కులు పెట్టే పాపంలో పడుకోకుండా ఏసు మార్గం ప్రేమ దయాకర్ణ కలిగి ఏసుక్రీస్తు లోకానికి వచ్చిన మంచిని మంచి మానవాళి పాప పరిహారమై కల్వరి సిలువలో మరణించి తిరిగి లేశాడని ఆయన పుట్టుక ద్వారా చరిత్ర రెండు భాగాలు అయిందని క్రీస్తు పూర్వం క్రీస్తు శకం అని కొనియాడబడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి యవనస్తులు పాల్గొన్నారు. నూతన ఎరుషలేము సంఘ పెద్దలు విశ్వాసులు, యవ్వనస్తులు వచ్చిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

## టీడీపీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురష్కరించుకుని సంతనూతలపాడులో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు టీడీపీ మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు, చెరుకూరి శ్రీనివాసరావు, మన్నం రంగనాయకమ్మ, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలను మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుంపా యల్లమందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు చిరంజీవి, బీజేపీ జిల్లా నాయకులు సంకే సుబ్బారావు, టీడీపీ నాయకులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మార్పుడి అంజయ్య, ఎం.పోలిశెట్టి, బి.రందాసు, ఎస్ ఉమా, కే.ఆంజనేయులు, అంకమ్మ రాజు, మనుబోతు బ్రహ్మయ్య, ఆర్యవైశ్య నాయకులు జీఎల్ ప్రసాద్‌రావు, జి.బద్రీనారాయణ, వేమా సుబ్బారావు, పాదర్తి గిరి, సీహెచ్ బ్రహ్మయ్య, వేమా శ్రీనివాసరావు, సీహెచ్ మధు, ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పొట్టి శ్రీరాములు ఘన నివాళులు



**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
సతనూతలపాడు గ్రంధాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురష్కరించుకుని గ్రందపాలకుడు కే.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవకతవకలకు చేసిన త్యాగాలను పలువురు ఈ సందర్భంగా కొనియాడారు.ఈ సందర్భంగా చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ప్రతినిధి జాలాది బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటీవ్ ఉపాధ్యక్షులుగా కొంజేటి సురేష్‌బాబు

**సంతనూతలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మధురైలో జరిగిన ది లెజెండ్ ఐకాన్ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటీవ్ వైస్ ప్రెసిడెంట్ గా కొంజేటి సురేష్‌బాబును ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు సురేష్‌బాబుకు ఈ బాధ్యతలు అప్పగించగా ప్రమాణ స్వీకారం చేశారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాష్‌రావు, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్రప్రసాద్‌రావు, జీఎల్ ప్రసాదరావు, తదితరులు ఈ సందర్భంగా సురేష్‌బాబును అభినందించారు.

## కూటమి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**చీరాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
చీరాల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా స్థానిక కామధేను కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు సంఘ సంస్కర్తగా హరిజనోద్ధరణ కొరకు నిరాహార దీక్ష చేసి దేవాలయాల్లో హరిజనులు ఆలయ ప్రవేశాలు కల్పించి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని మదరాసీలుగా పిలువబడే మనకు ప్రత్యేక గుర్తింపు కావాలని ఆమరణ దీక్ష 58 రోజులు చేపట్టి తెలుగు జాతి ఉన్నతికి అమరుడైనారు. ఆ మహనీయుని త్యాగ ఫలితంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుండాలని పొట్టి శ్రీరాములు కన్న కలలను సాకారం చేయాలని అదే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ రమేష్, గజవల్లి శ్రీనివాసరావు, కారంపూడిపద్మిని, లక్కాకులనాగేశ్వరరావు, బీజేపీ చంద్ర, రత్నబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటీవ్ వైస్ ప్రెసిడెంట్‌గా కొంజేటి సురేష్‌బాబు



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో మధురైలోని తమకం కన్వెన్షన్‌లోని జరుగుతున్నటువంటి ది లెజెండ్స్ ఐకాన్ కార్యక్రమంలో 2025 సంవత్సరానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు వీఎన్ సిల్వర్ కేసీజీఎఫ్ కొంజేటి వెంకట సురేష్‌బాబుకి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు వహించి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉంచిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు. అందరితో కలిసి వాసవి క్లబ్స్ ఎదుగుదలకు నిత్యం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కొంజేటి వెంకట సురేష్‌బాబును ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధ సూర్యప్రకాష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ రాజా, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అమరా వేణు, జిల్లా ఆఫీసర్ తాటికొండ ప్రసాద్ తదితరులు సురేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు



**చీరాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మండలంలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు మేడబలిమి శేఖరరావు, ఉపాధ్యాయులు ఉమ్మటి వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతికార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే ప్రాంతంలో ఒక రాష్ట్రంగా ఉండాలని నిస్వార్ధంగా తెలుగు రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప మహానుభావుడు శ్రీపొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

16-12Pg5.qxd:16-12Pg5.qxd 01/01/01 8:09 AM Page 1



# 'మహా' కొలువులో 39 మంది

## మంత్రివర్గ విస్తరణ జరిపిన సిఎం ఫడ్నవిస్

## నాగ్‌పూర్ రాజ్‌భవన్‌లో ఘనంగా ప్రమాణస్వీకారం



**నాగ్‌పూర్, డిసెంబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మహారాష్ట్రలోని దేవేంద్ర ఫడ్నవిస్ మహాయుతి ప్రభుత్వం మొత్తం 39 మంది మంత్రులతో కేబినెట్ కూర్పు పూర్తిచేసింది. ఆదివారం నాగ్‌పూర్ రాజ్‌భవన్‌లో జరిగిన ప్రత్యేకకార్యక్రమంలో వీరందరిచేత గవర్నర్ రాధాకృష్ణన్ ప్రమాణంచేయించారు. కేబినెట్‌లోకి మంత్రులను తీసుకోవడం పూర్తి అయినా వారికి కేటాయించే శాఖలే ఇపుడు కీలకం అవుతున్నాయి. హోంశాఖ తనకే ఉండాలని, రెవెన్యూ, పట్టణాభివృద్ధి శాఖలను కూడా కోరిన షిండేకు ఏఏశాఖలు కట్టబడెతారన్నదే ఇపుడు ఉత్కంఠగా మారింది. బిజెపిలో కీలకంగాపనిచేసిన బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, పంకజాముండే, నితీష్‌రాణేలు ప్రమాణంచేసారు.

శివసేన షిండే వర్గంనుంచి గులాబ్‌రావు పాటిల్; ఉదయ్ సామంత్; ఎన్సీపి అజితపవార్‌వైపు నుంచి ధనంజయ్‌ముండే బాబాసాహెబ్ పాటిల్‌లు ప్రమాణంచేసారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తోపాటు డిప్యూటీలు అజిత్ పవార్, ఏక్‌నాథ్‌షిండే తదితరులు పాల్గొన్నారు. పలువురు కొత్త ఎమ్మెల్యేలకుసైతం కేబినెట్‌లో చోటు కల్పించగా గత కేబినెట్‌లో పనిచేసిన కొందరికి ఈ సారి స్థానభ్రంశం తప్పలేదు. బిజెపినుంచి కేబినెట్‌మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ వికే పాటిల్, చంద్రకాంత్‌పాటిల్,



ఆదివారం మంత్రులుగా ప్రమాణం చేస్తున్న బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, పంకజా ముండే

గిరిష్ మహాజన్, గణేశ్‌నాయక్, మంగళ్‌ప్రభాత్ లోథా, జయకుమార్ రావల్, పంకజాముండే, అతుల్ సావే,అశోక్ ఉయికే, ఆశిష్ షేలార్, శివేంద్ర రాజే భోసాలే, జయకుమార్ గోరే, సంజయ్ సావ్‌కరే, నితీష్ రాణె, ఆకాశ్ ఫండకర్‌లు కేబినెట్‌మంత్రులుగాను, సహాయ మంత్రులుగా మధురి మీసాల్, పంకజ్ భోయార్, మెఘ్నా బోర్డికర్‌లు ప్రమాణంచేసారు. శివసేన షిండే వర్గంనుంచి గులాబ్‌రావు పాటిల్, దాదా భూసే, సంజయ్‌రాథోడ్; ఉదయ్ సామంత్, శంభురాజ్ దేశాయి, సంజయ్ సిర్సత్, ప్రతాప్ సర్నాయక్, భరత్‌సేథ్ గోగావాలే, ప్రకాష్ అబిత్కర్; ఆశిష్ జైస్వాల్, యోగేశ్ కదమ్‌లు మంత్రులుగా ప్రమాణం చేసారు.

ఇక ఎన్సీపీ అజిత్‌పవార్‌వైపునుంచి హసన్ ముష్రీఫ్, ధనుంజయ్‌ముండే, దత్తామామా భర్నే, అదితి తత్కారే, మానిక్‌రావు కోకటే, నరహరి జిర్వాల్,మక్రంద్ అభా పాటిల్; బాబాసాహెబ్ పాటిల్; ఇంద్రనీల్ నాయక్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు.



# అసెంబ్లీకి ఆప్ తుది జాబితా విడుదల

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ అభ్యర్థుల తుది జాబితా విడుదలయింది. వచ్చే ఏడాది ఆరంభంలో మొత్తం70 స్థానాలు కలిగిన ఢిల్లీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఆప్ మూడు జాబితాలను ప్రకటించగా తాజాగా 38 మంది అభ్యర్థులతో దుఇజాబితాను విడుదల చేసింది. ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నియోజకవర్గంనుంచి పోటీచేస్తుంటే సిఎం అతిశీ మరోసారి కాల్కాజీ సీటునుంచి బరిలో నిలుస్తున్నారు. అలాగే గ్రేటర్ కైలాశ్ సీటునుంచి సత్యేంద్రకుమార్ జైన్‌ను బరిలో దించింది. ఈ ఎన్నికల్లో 20 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు నిరాకరించింది. కస్తూర్బానగర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మదన్ లాల్ స్థానంలో రమేష్ పెహల్వాన్‌ను పోటీకి దించింది. బిజెపిని వీడిన రమేశ్‌పెహల్వాన్‌తన సతీమణి కుసుమ్‌లతతో కలిసి ఆదివారం ఉదయమే ఆప్‌లోచేరారు. మరోవైపు న్యూఢిల్లీ సీటులో కాంగ్రెస్‌నుంచి దివంగత సిఎం షీలా దీక్షిత్‌తనయుడు సందీప్ దీక్షిత్ బరిలోఉంటే కేజ్రీవాల్‌కు గట్టిపోటీ ఉండే అవకాశం ఉంది.

ఆప్ పూర్తి ఆత్మవిశ్వాసంతో 70 స్థానాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టినట్లు మాజీ సీఎం కేజ్రీవాల్ ఎక్స్‌వేదికగా ప్రకటించారు. బిజెపి అదృశ్యం అయింది. ఆ పార్టీకి సీఎం అభ్యర్థి లేరు. ఒక టీమ్‌లేదు. ప్రణాళిక లేదు.

ఢిల్లీపై ఒక విజన్ లేదు. వాళ్లనినాదం ఒక్కటే కేజ్రీవాల్‌ను తొలగిం చాలన్నదే వాళ్లకు ఉన్న ఏకైక మిషన్ అనివిమ ర్శించారు. ఆప్‌కు ఢిల్లీ అభివృద్ధి పట్ల ఒక స్పష్టమైన విజన్ ఉందని, దాన్ని అమలుచేసేం దుకు విద్యావంతులతో కూడిన టీమ్ ఉందన్నారు. గడచిన పదేళ్లలో చేసిన పనులుఅనేకం ఉన్నాయని, ఎవరు పని చేసారో వాళ్లకే ఢిల్లీ ప్రజలు ఓటేస్తారుకానీ దూషించేవారికి కాదన్నారు.

## మందుపాతర పేలి కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

**కాంకేర్, డిసెంబరు 15:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఛత్తీస్‌గఢ్‌పర్యటన సందర్భంగా భద్రతా సిబ్బంది తనిఖీలుచేపట్టారు. ఈసమయంలో ఓచోట మావోయిస్టులు అమర్చిన ఐఇడిని గుర్తించారు. ఆపేలుడుపాతరను నిర్వీర్యంచేసే సమయంలో ఒక్కసారిగా పేలడంతో భద్రతా సిబ్బంది ఒకరికి గాయాలయ్యాయి. ఆతడిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం భద్రతా సిబ్బంది ఆప్రాంతంలో విస్తృత సోదాలు నిర్వహించారు. పేలుడు పదార్థాలతో తిరుగుతున్న తొమ్మిది మంది మావోయిస్టులను అరెస్టుచేసారు. అమిత్‌షా పర్యటనవేళ ఈఘటన చోటుచేసుకోవడంతో హై అలర్ట్ ప్రకటించారు. ఘటనా స్థలంలో భద్రతా దళాలను భారీగా మొహరించినట్లు కాంకేర్‌జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో రెండురోజుల పర్యటనకోసం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారం రాయ్‌పూర్‌చేరుకున్నారు. రాయ్‌పూర్, బస్తర్ జిల్లాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

# నా పతనానికి కారణం 'గాంధీ కుటుంబమే'

## కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయాల్లో తాను అంచెలంచెలుగా ఎదగడానికి 'గాంధీ కుటుంబం' ఎంత కారణమో అదేవిధంగా రాజకీయాల్లో పతనం కావడానికి కూడా అంతే కారణమని అన్నారు. ఆ పార్టీ చిన్న నేతలకు సరైన గుర్తింపు ఉండేది కాదని పేర్కొన్నారు. ఎన్నో యేళ్ల కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినా.. అగ్రనాయకత్వం తనను సస్పెండ్ చేసిందన్నారు. అగ్రనేత సోనియాగాంధీని కలుద్దామని ఎన్నిసార్లు ప్రయత్నించినా అవకాశం లభించలేదన్నారు. తర్వాత రాహుల్‌గాంధీతో ఒకసారి, ప్రియాంక గాంధీ రెండుసార్లు మాట్లాడనట్లు తెలిపారు. ప్రయాంకది దయాహృదయం అని.. అప్పుడప్పుడూ తనకు ఫోన్‌చేసి. బాగోగులు తెలుసుకుంటూ ఉంటారని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో 2012లో తలెత్తిన ద్వంద్వ సంక్షోభాల వల్ల పార్టీకి కొంతమేర ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. సోనియాగాంధీ అనారోగ్యం, అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు బైపాస్ సర్జరీ జరగడం వల్ల వారు పార్టీకి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. అయితే ఆ సమయంలో సీనియర్ నేత ప్రణబ్ ముఖర్జీ పార్టీని ఒంటి చేత్తో నడిపించారని గుర్తు చేసుకున్నారు. రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మాహెప్తుల్లా కాంగ్రెస్‌పై ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే. తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యాక సోనియాగాంధీకి ఫోన్‌చేస్తే గంటపాటు లైన్‌లో ఉంచారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని.. దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని, అందువల్లే ఎందరో రాజకీయ అనుభవజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. ఈ క్రమంలో సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కూడా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం గమనార్హం.

# ట్రూత్‌సోషల్‌మీడియా సిఇఒకు ట్రంప్ కేబినెట్‌లో చోటు



**వాషింగ్టన్, డిసెంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రభుత్వ కార్యవర్గం తుదిరూపం ఇస్తున్నారు. ఈ క్రమంలో తన సన్నిహితులు బంధువర్గానికి కీలకస్థానాలు ఇచ్చారు. తాజాగా ట్రూత్ సోషల్ సిఇఒ డెవిన్ నేనెస్‌కు ప్రెసిడెంట్ ఇంటెలిజెన్స్ సలహా బోర్డు ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ట్రూత్‌సోషల్ సిఇఒ డెవిన్‌ప్రెసిడెంట్ ఇంటెలిజెన్స్‌సలహాబోర్డు ఛైర్మన్‌గా నియమిస్తున్నా. ఇందులో ఫెడరల్ ప్రభుత్వ విశిష్ట పౌరులుంటారు. హౌస్ ఇంటలిజెన్స్‌కమిటీ ఛైర్మన్‌గాచేసిన అనుభవం ఆయనకు ఉంది. రష్యాకు సంబందించిన భూటకపు సమాచారాన్ని బహిర్గతం చేయడంలో కీలకపాత్ర పోషించారని ట్రంప్ అన్నారు. మరోవైపుట్రంప్ చరికాల స్నేహితులు బిల్‌వైట్‌ను బెల్జియంలో అమెరికా రాయబారిగాను, ట్రాయ్ ఎడ్గర్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంలాండ్ సెక్యూరిటీ డిప్యూటీ సెక్రటరీగాను నియమిం చారు. డెవిన్ కొంతకాలం కాలిఫోర్నియానుంచి ప్రతినిధుల సభకు ప్రాతినిధ్యం వహించారు. 2015–2019 వరకూ హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీకి ఛైర్మన్‌గాచేసిన అనుభవం ఉంది. 2019నుంచి ట్రూత్ సోషల్‌కు నాయకత్వం వహిం చేందుకు కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు.

## మతం పేరిట ముస్లింలకు ఎన్డీయే అన్యాయం

### పార్లమెంటులో హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కేంద్ర ప్రభుత్వం రోజుకో చట్టంచేస్తూ మైనార్టీల హక్కులను హరించి వేస్తోందని హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ ఆవేదన వ్యక్తంచేసారు. మత మార్పిడికి అనుమతి తప్పనిసరి అంటోంద న్నారు. ఈ రోజు అంబేద్కర్ బతికి ఉంటే మతం మారడానికి ప్రభుత్వ సమ్మతి తీసు కోవాలని ఆయనకూ షరతుపెట్టేవారేమోనని అన్నా రు. 75 ఏళ్ల రాజ్యాంగ మహిమాన్విత ప్రస్థానం అనే అంశంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో మైనార్టీలకు అధికారం పంచడానికి ఎవరూ ఇష్టపడటంలేదని, 75 ఏళ్లక్రితం అంబేద్కర్ చెప్పిన ఇప్పటికీ అక్షర సత్యమని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ సరిహద్దులను మెజార్టీ వర్గం గెలిచేలా ఎన్నికల్లో పోటీచేసేందుకు ముస్లింలు ఇబ్బందిపడేలా నిర్ణయించారు. ఈ క్రమంలోనే 2007లో సచార్ కమిటీ ఇక మీదట జరిగే నియోజక వర్గాల పునర్విభజనను అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని సూచించింది.

జనగణన తర్వాతచేపట్టే పునిర్విభజనలోనైనా సచార్ కమిషన్ నివేదికను దృష్టిలో ఉంచుకుం టారా? లేదా అన్నది తెలియడంలేదన్నారు. సామాజిక అన్యాయం పేరిట 15,16 అధికరణాల కింద రిజర్వేషన్లు కల్పించినా దశాబ్దాలుగా ముస్లింలకు మాత్రం మతంపేరు చెప్పి అన్యాయం చేస్తున్నారని, ఒకవైపు వక్ఫ్‌ని మరోవైపు ఉర్దూను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి సంస్కృతి ఉన్న జాతీయ వాదం పేరుతో హిందూత్వజాతీయ వాదాన్ని రుద్దేస్తోందని ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేసారు.

# నా మనవడిని ఎక్కడ దాచారు?

## అతుల్ తండ్రి ఆందోళన



**బెంగళూరు, డిసెంబరు 15:** భార్య వేధింపులు తాళలేక టెక్కీ ఆత్మహత్య చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఆయన భార్య నిఖితా సింఘానియా, ఆమె కుటుంబసభ్యులను బెంగళూరు పోలీసులు అరెస్టు చేసారు. ఈ క్రమంలోనే మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తన మనవడు ఎక్కడంటూ అతుల్ తండ్రి పవన్‌కుమార్‌మోడీ కోడలు నిఖితను ప్రశ్నించారు. తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన నిఖిత ఆమె కుటుంబసభ్యులను అరెస్టు చేసినందుకు పోలీసులు పవన్ ధన్యవాదాలు తెలిపారు. 2020లో అతుల్‌కు కుమారుడు జన్మించాడని, ఆ తర్వాత నిఖితా నా కుమారుడు విడిపోయారని, నాటినుంచి నా మనవడిని చూడలేదని కేవలం విడియో కాల్స్‌లో మాత్రమే చూసామని, ఇపుడు ఆ చిన్నారని ఎక్కడ ఉంచిందో తెలియదని అన్నారు. వాడు అసలు బతికే ఉన్నాడో లేదో మా కుటుంబసభ్యులందరికీ ఆందోళనగా ఉం దని, దయచేసి ఆతడిని మాకు అప్పగించాలని, నా దగ్గర ఉంటేనే వాడు క్షేమంగా ఉంటాడని అతుల్ తండ్రి వాపోయాడు. భార్య సతాయింపులు తట్టుకోలేకనే అతుల్ సుభాష్ బెంగళూరులో ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికి ముందు ఆయన ఏకంగా 40పేజీల లేఖ రాసాడని పోలీస్ అధికారులు వెల్లడించారు. యుపికి చెందిన ఆయన ఒక కంపెనీలో ఐటి డైరెక్టర్‌గా పనిచేస్తూ మారతహళ్లిలోని మంజునాథ లేఔట్‌లో ఉండేవారు. భార్య కారణంగా తాను అనుభవించిన మానసిక క్షోభను వివరిస్తూ రాసిన లేఖను ఇ మెయిల్ ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు తన కార్యాలయం అధికారులు సిబ్బంది కుటుంబసభ్యులకు పంపిం చాడు. తన నివాసంలో అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

అతుల్ సుభాష్ ఆత్మహత్య చేసుకునే ముందు సుమారు 80 నిమిషాల విడియోను చిత్రీకరించాడు. ఇదిలా ఉండగా బెంగళూరు టెకీ అతుల్‌సుభాష్ కేసులో పోలీసులు సుభాష్ భార్య నిఖితా సింఘానియా, అత్త నిషా, బావ మరిది అనురాగ్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టు చేసారు. అతుల్ భార్య నిఖి తాను హర్యానాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేయగా, అత్త, బావ మరిదిని యుపిలోని అలహాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. నింది తులను కోర్టులో హాజరుపరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. కాగా న్యాయస్థానంలో అతుల్‌పై భార్య తన కుమారుడిని అస్త్రంగా ప్రయోగించిందని, యుపి న్యాయ స్థానంలో తనపై ఆమె కుటుంబం పెట్టిన కేసుల్లో హత్య, అసహజ శృంగారం, భర ణం కోసం నెలకు రు.2 లక్షల డిమాండ్ ప్రధాన ్మైనవని పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

# ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకుంటే ఇవిఎంలకు ప్రశ్నిస్తే ఎలా?

## జమ్మూకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్య



శ్రీనగర్, డిసెంబరు 15: జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాన ప్పుడు మాత్రమే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఇవిఎం)పై ప్రశ్నించడం తప్పని అన్నారు. ఓటింగ్ యంత్రాంగంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయ కూడదని సూచించారు. ఇవిఎంలపై ఆరోపణలు చేస్తున్న 'ఇండియా' బ్లాక్ పార్టీలకు తన వ్యాఖ్యలతో షాక్ ఇచ్చారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్‌కు డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష కూటమిలో భాగమైన ఒమర్ అబ్దుల్లా పిటిఐకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో 'స్థిరంగా' ఉండాలని తెలిపారు. గెలిచినప్పుడు ఒక విధంగా, ఓడినప్పుడు మరో విధంగా మాట్లాడకూడదని హితవు పలికారు. కాగా, ఫలితాలు అంచనాలకు అందనప్పుడు మాత్రమే ఇవిఎంలను ప్రశ్నించడం తప్పు అని కాంగ్రెస్ ఒమర్‌అబ్దుల్లా చురక వేశారు. 'అవే ఇవిఎంలతో మీరు (కాంగ్రెస్) వంద మందికిపైగా పార్లమెంట్ సభ్యులను పొందారు. మీ పార్టీ విజయంగా దానిని సెలబ్రెట్ చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత ఆశించిన విధంగా ఫలితాలు రానప్పుడు ఇవిఎంలకు వ్యతిరేకంగా మా ట్లాడకూడదు. ఓటింగ్ యంత్రాం గంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదు' అని అన్నారు. మరోవైపు ఓటర్లు ఒకసారి ఎన్నుకుంటారని, మరోసారి ఎన్నుకోరని ఒమర్ అబ్దుల్లా తెలి పారు. దీనికి తాను ఉదాహరణ అని అన్నా రు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిన తాను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినట్లు చెప్పారు. అయితే తాను ఎప్పుడూ ఇవిఎంలను నిందించలేదని అన్నారు.




కేంద్రమంత్రి శ్రీపాద వై.నాయక్ నుంచి జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డును అందుకున్న డిఆర్ఎం విజయకుమార్ బృందం

# తెలుగు రాష్ట్రాలకు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు!

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 15, ప్రభాతవార్త:** గత కొన్నేళ్లుగా కేంద్రప్రభుత్వం నుంచి ఇంధన పరిరక్షణ అవార్డులను అందుకుంటున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన దక్షిణ మధ్య రైల్వే తన ఒరవడిని కొనసాగిస్తూనే ఉంది. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ నిర్వహించిన సమావేశంలో కేంద్ర విద్యుత్,నూతన పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద వై.నాయక్,తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు ఆరు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులను ప్రధానం చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 2024లో అత్యుత్తమ శక్తి నిర్వహణ(ఎనర్జీ కన్సర్వేషన్)విధానాలను అమలు చేయడం ద్వారా అనేక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌లను ఎంపిక చేశారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బ్రిజ్‌మోహన్ మీనా,చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్(జనరల్) విష్ణుకాంత్, గుంతకల్లు డిఆర్ఎం విజయకుమార్ వారి సిబ్బంది ఈ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాదిలో తెలుగు రాష్ట్రాల్లో జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను మెరిట్ సర్టిఫికేట్‌లను అందుకున్న వారి వివరాలు హాస్పిటల్ సెక్టార్ విభాగంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని డివిజనల్ రైల్వే ఆసుపత్రికి ప్రథమ బహుమతి లభించగా,రైల్వే స్టేషన్ విభాగంలో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణిగుంట రైల్వే స్టేషన్‌కు కూడా ప్రథమ బహుమతి, సికిందరాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట రైల్వేస్టేషన్‌కు ద్వితీయ బహుమతి, లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి,హైదరాబాద్ రైల్వే స్టేషన్‌కు, నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లకు మెరిట్ సర్టిఫికేట్‌లు లభించాయి.

# కోల్‌కతాలో మహిళ దారుణ హత్య

## కోరిక తీర్చనందుకు హత్య చేసి మూడు ముక్కలు!



**కోల్‌కతా, డిసెంబరు 15:** లైంగిక కోరిక తీర్చలేదన్న ఆగ్రహంతో ఓ వ్యక్తి మహిళను హత్య చేశాడు. ఆమె తల నరకడంతోపాటు మృతదేహాన్ని మూడు ముక్కలుగా కోశాడు. శరీర భాగాలను పలుచోట్ల పడేశాడు. తెగిన తలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో దర్యాప్తు చేసి చివరకు ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం రీజెంట్ పార్క్ ప్రాంతంలో తెగిన మహిళ తల పాలిథిన్ బ్యాగ్‌లో ఉండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలాగే శనివారం చెరువు సమీపంలో మహిళ మొండెం, దిగువ భాగాన్ని పోలీసులు కనుగొన్నారు.

కాగా, ఆ ప్రాంతాల్లోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న అతిఉర్ రెహమాన్ లస్కర్ (35)ను నిందితుడిగా గుర్తించారు. సొంతూరుకు పారిపోయిన అతడిని అరెస్టు చేశారు. లస్కర్‌ను ప్రశ్నించగా లౌంగిక కోరిక తీర్చనందుకు ఆ మహిళను హత్య చేసినట్లు పోలీసులకు చెప్పాడు.

మరోవైపు రెండేళ్ల కిందట భర్తను వీడిన 30 యేళ్ల మహిళ కూలీగా పని చేస్తున్నదని పోలీసులు తెలిపారు. బావ వరుసైన లస్కర్‌తో కలిసి రోజూ పనికి వెళ్లేదని చెప్పారు. అయితే తన కోరిక తీర్చాలని అతడు వేధిస్తుండటంతో అతడి మొబైల్ నంబరును ఆమె బ్లాక్ చేసిందని అన్నారు. ఆ మహిళ తిరస్కరణ నిందితుడికి కోపం తెప్పించిందని వెల్లడించారు.

కాగా, డిసెంబరు 12న గురువారం సాయంత్రం పని ముగిసిన తర్వాత నిర్మాణంలో ఉన్న భవనంలోకి రావాలని ఆ మహిళను లస్కర్ బలవంతం చేసినట్లు పోలీసు అధికారి తెలిపారు. అక్కడ ప్రతిఘటించిన ఆమె గొంతు నొక్కి హత్య చేశాడని చెప్పాడు.

ఆ తర్వాత మహళ తల నరకడంతోపాటు శరీరాన్ని మూడు భాగాలుగా కోసి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడని వివరించారు. మహిళ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

16-12Pg6exHMNWJQE.qxd:16-12Pg6exHMNWJQE.qxd 01/01/01 10:26 AM Page 1



# బిసి హాస్టళ్లలో సిసి కెమెరాలు: మంత్రి సవిత

## - విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య



**తిరుపతి,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఉన్న అన్ని బిసి హాస్టళ్ళలో విద్యార్థినుల రక్షణకోసం ,వారిపై నిరంతరం పర్యవేక్షణకు సిసికెమెరాలు ఏర్పాటుదిశగా కార్యాచరణ అమలుచేస్తున్నామని రాష్ట్ర బిసిసంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. బిసి హాస్టళ్ళలో విద్యార్థులకు భద్రతతోకూడిన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి గురుకుల పాఠశాలల్లో, హాస్టళ్ళలో సిసికెమెరాలు ఏర్పాటుచేయనున్నామన్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని బిసి గురుకులహాస్టల్‌ను అధికారులతో కలసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్‌లో ప్రతి గదిని, బాత్‌రూమ్‌లను, వంటగదిని .మరుగుదోడ్లను పరిశీలించానన్నారు. ఇటీవల ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తమప్రభుత్వం 39కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. రాష్ట్రచరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా బిసిల అభ్యున్నతికి అత్యధిక నిధలు కేటాయించామన్నారు. బిసి హాస్టళ్ళ మరమ్మతులకు 25కోట్లు రూపాయలు కేటాయించామన్నారు. బిసి హాస్టళ్ళకు నిరంతరం విద్యుత్ సరఫరా వుండేలా ఇన్వర్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. హాస్టళ్ళలో పరిశుభ్రమైన వాతావరణం ,నాణ్యమైన ఆహారం, విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను బిసి హాస్టళ్ళకు పంపుతున్నారో ఆదే నమ్మకాన్ని ప్రభుత్వం కాపాడుతుందన్నారు.

# సిఎం చంద్రబాబుకు పెళ్లి శుభలేఖను అందించిన క్రీడాకారిణి పివి సింధు



**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** త్వరలో పెళ్ళిపీటలు ఎక్కుతున్న ప్రఖ్యాత బాడ్మింటన్ క్రీడాకారిణి,ఏపీ ప్రభుత్వ డిప్యూటీ కలెక్టర్ పీవీ సింధు సీఎం చంద్రబాబును కలుసుకుని తన పెళ్ళి శుభలేఖను అందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కలిశారు. తన వివాహానికి రావాలని సీఎం చంద్రబాబు గారికి ఆహ్వాన పత్రిక అందించారు. పెళ్ళికి వస్తానని పీవీ సింధుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.క్రీడా రంగంలో భవిష్యత్తులోను మంచి సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు ఆమెకు భరోసా ఇచ్చారు.వివాహం సందర్భంగా శుభాశ్శీస్సులు అందజేసారు.

# రాయలసీమ ఉద్యమ వికాసంలో కవులపాత్ర కీలకం

## రాయలసీమ మహాకవిసమ్మేళనంలో సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాత వార్త బ్యూరో)** రాయలసీమ ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవులు, కళాకారులు క్రియాశీలకమై ఉద్యమ వికాసంలో కీలక పాత్ర పోషించాలని రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆద్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కలకాశాలలో జరిగిన రాయలసీమ మహాకవిసమ్మేళనంలో ముఖ్య అతిథి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి.. పేర్కొన్నారు.రాయలసీమ రత్నాలు పేరున నూటానలభై మంది వివిధ రంగాల రాయలసీమ ప్రముఖులపై సాగిన కవిసమ్మేళనంలో ఇందులో రాష్ట్రవ్యాప్తంగా కవులు పాల్గొని రాయలసీమ ప్రముఖులపై కవితాగానం చేసారు.ప్రారంభ సమావేశంలో అతిథిలుగా విచ్చేసిన జలసాధన సమితి అధ్యక్షుడు రామకుమార్ మాట్లాడుతూ అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాలలో కీలమైన హంద్రీనీవా కాలువల నిర్మాణం ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత ప్రముఖ రచయిత బండి నారాయణ స్వామి మాట్లాడుతూ సమైఖ్యాధ్ర మత్తులో తరతరాలుగా రాయలసీమ మోసపోతూనే ఉందని సీమ సాహిత్యరంగంలో మరింత చలనం రావాలని కోరారు. ప్రముఖ రచయిత శాంతి నారాయణ మాట్లాడుతూ సీమ జీవితంలోని సంక్లిష్టతలను కవులు రచయితలు మరింత పదునుగా రికార్డు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక అరుణ్, రత్నం, మానవత అమరనాథరెడ్డి, లోచర్ల విజయభాస్కరరెడ్డి , ఈశ్వరరెడ్డి తదితరులు ప్రసంగించారు. మల్లెల నరసింహ మూర్తి గారి మాకు నదికావాలి పుస్తకాన్ని, కడప రామాంజినేయులు గారి సద్దకంకి పుస్తకాన్ని ఆవిష్కరణ చేసారు. తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి, మెట్టుపల్లె సుదర్శనరెడ్డిల స్మారకార్ధంకంగా జరిగిన ఈ కవిసమ్మేళనంలో భాగంగా రాయలసీమ జీవితం



ఉట్టి పడేలా చిత్రకళా ప్రదర్శన కూడా కొనసాగింది. కవిసమ్మేళనంలో ఏలూరు యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి, కల్లూరు ఆనందరావు, దామోదరరెడ్డి, నబీరసూల్ తదితర సీనియర్ కవులు పాల్గొన్నారు. కవులందరినీ ఘనంగా సత్కారం చేసారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కార్యక్రమం సమన్వయం చేసారు. వేదిక సభ్యులు రవికుమార్, నిర్మల, లోకన్న, నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో అంగరంగ వైభవంగా గిరిప్రదక్షిణ



ప్రత్యేక రథంపై ఆశీనులై నగర వీధుల్లో భక్తులననుగ్రహిస్తూ ఆలయానికి చేరుకున్న స్వామి అమ్మవార్లు



జయప్రద, శ్యామలా దేవిలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 15, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ఆదివారం మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఓ కెఎస్ రామారావు ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను ఇఓ అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు. - లోకరక్షణార్థం సూర్యోపాసన: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణపారాయణం, సూర్యనమస్కారాలు తదితర మంత్రపఠనాల నడుమ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. -దుర్గమ్మసేవలో విఐపిలు: దుర్గమ్మవారిని ఆదివారం ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు, మాజీ రాజ్యసభ్య ఎంపి జయప్రద, మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి ఆదివారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. - ఆద్యంతం రసభరితంగా భక్తిసంగీతం: దుర్గమ్మ ఆలయంలో ఆదివారం విజయవాడకు చెందిన ఆరాధ్య అకావమి ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కు చెందిన యేలేశ్వరపు ఉషా మాధురి నేతృత్వంలో గజాననయుతం, లింగాష్టకం, వరలీలగానలోల, అన్నపూర్ణాదేవి, గరుడగమన, చక్కనితల్లికి, నగుమోము గలవాని, అయిగిరి నందిని, కలిగే నీదే కైవల్యము, శివశివమహాదేవ అంటూ ఆద్యంతం రసభరితంగా కీర్తనలను ఆలపించి భక్తులను ఆకట్టుకున్నారు.

# మాదిగ దాసుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

## జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్ కిషక్షర్ మక్వినాకి మాదిగదాసు



జాతీయ ఎస్సీ, ఎస్టి కమీషన్ చైర్మన్ కిషోర్ మక్వినాను సత్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ, డిసెంబర్ 14, ప్రభాత'వార్త' :** ఎస్సీ సామాజిక వర్గంలో ఉప కులంగా వున్న మాదిగ దాసుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్ కిషక్షర్ మక్వినాకి మాదిగదాసు జాతీయసంక్షేమ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రాం ఐక్యతా భవన్లో కలిసి ఈ మేరకు వినతిని అందించారు. కిషోర్ మక్వనాని కి దుశ్శాలువా, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. మాదిగదాసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంగళగిరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తహసీల్దార్ స్థాయిలో తమకు కులధృవీకరణ పత్రం ఇవ్వాలన్నారు. తన దృష్టికి తెచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అమలు చేయడానికి కృషి చేస్తానని మక్వనాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు తాళ్ళూరి విష్ణువి, సహాయకార్యదర్శి టి హనుమంతరావు, సభ్యులు ఎం రమణ, టి అంకినీడు ప్రసాద్, టి ప్రవీణ్, ఎం పవన్‌కుమార్ దాసు, బి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి పూజలకు కదలి వచ్చిన భక్త జనం



శివయ్య దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. పౌర్ణమి ఆదివారం రావటంతో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమిలు ఆదివారం వస్తే భక్తులు తండోపతండాలుగా కదలి రావటం ఆనవాయితి. ఆదివారం పౌర్ణమి రావటంతో కిట కిట లాడింది. ఇక దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి సారధ్యంలో వచ్చిన భక్తులకు సుదర్శనం ఏర్పాటు చేసారు. ఆలయంలో వచ్చిన భక్తుల వాహనాలతో పరిసరాలు కళ కళ లాడాయి. భక్తులు ఇబ్బంది పడకుండా నిత్యాన్న ప్రసాదంలో భోజన వసతి కల్పించారు. ఎటు చూసినా వాహనాలే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్తులు పోట్టెత్తారు. ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో ఆలయం కిట కిట లాడింది.ఇక వారు వచ్చిన వాహనాలు సన్నిధివీధిలో బారులు తీరాయి. మాస్టర్‌ప్లాన్ కోసం సేకరించిన స్థలం అంతా పార్కింగ్‌కు సరిపోయింది.రాజగోపురం పక్కన దిగువ సన్నిధివీధిలోనూ,సన్నిధివీధిలో దేవస్థానం పార్కింగ్‌లో విచ్చల విడిగా వ్యాపారం జరిగింది.ఇక్కడ నుంచి దళారుల సంస్థానం ప్రారంభం అవుతుంది. అంచనాలకు మించి అభిషేకాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుడు అభిషేక ప్రియుడంటారు. ఆదివారం అంచనాలకు మించి భక్తులు రావటంతో వారి సంతృప్తి కోసం అభిషేకం టిక్కెట్లు విచ్చల విడిగా జారి చేస్తున్నారు. రాహుకేతుదదోష నివారణ పూజలు సుమారు 5వేలకు చేరింది, దేవస్థానం అయితే వచ్చిన భక్తులను అసంతృపికి గురి కాకుండా దర్శనాలు,అభిషేకాల్లో అవకాశం కల్పించారు. ఆదివారం పూజలు,అభిషేకాలు: దర్శన టిక్కెట్లు వివరాలు ఇలా ఉన్నాయి. రూ.200లుచెల్లించి ప్రవేశించిన వారు 3575మంది కాగా రూ.200ల టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3015 మంది ఇక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారి వివరాలను దేవస్థానం విడుదల చేసింది. రూ.500లు చెల్లించిన వారు 2617, రూ.750ల టిక్కెట్లు ద్వారా 1093 రూ.1500 టిక్కెట్లు ద్వారా 364, రూ.2500ల టిక్కెట్లు ద్వారా 262,రూ.5వేల టిక్కెట్లు 81 మంది పూజలు జరిపించుకున్నారు. రుద్రాభిషేకాలు 95,మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం 50 గోపూజలు 39 జరిగాయి. తలనీలాలు సమర్పించుకున్న వారు 38 మంది ఇక ప్రసాదాల అమ్మకాలు 23వేలు అమ్మకాలు జరిగినట్లు వివరించారు.

# డ్రోన్‌ల ద్వారా తక్కువ మ్యాన్ పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్ : సిపి రాజశేఖరబాబు

## - స్వర్ణాంధ్ర 2047 సాకారమయ్యేలా సహకరిద్దామన్న ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ క్రైం,డిసెంబరు 15,ప్రభాతవార్త** డ్రోన్‌ల ద్వారా తక్కువ మ్యాన్ పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్‌ను నిర్వహించవచ్చని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సిపి రాజశేఖరబాబు అధ్వర్యంలో కమీషనరేట్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు డ్రోన్‌లను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ దేశంలోనే ఎన్టీఆర్ జిల్లా పోలీసు ఒక మైలురాయిగా నిలబడబోయే క్లౌడ్ పెట్రోలింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌తో విజయవాడ నగర పోలీసు కమీషనరేట్ ముందుకు రావడం జరుగుతుందన్నారు. రెండు రోజుల క్రితం సిఎం 2047 విజన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని, డ్రోన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా ఏది అంటే ఆంధ్రప్రదేశ్ అని చెప్పాలని, అన్నీ సర్వీసులలో డ్రోన్ వినియోగం పెరగాలని, పోలీసింగ్‌లో డ్రోన్ వినియోగం పెరగాలని పేర్కొన్నారన్నారు. ముఖ్యంగా పోలీసింగ్‌లో లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలెన్స్,క్రైం సీన్ సర్వేలన్స్, అల్లర్లు చేసేవారిని చెదరగొట్టడానికి డ్రన్ టియర్ గ్యాస్ ఉపయోగించవచ్చన్నారు. వనరబుల్ ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రదేశాల మ్యాపింగ్‌లను డ్రోన్‌కు అనుసంధానం చేయడం ద్వారా అవే ట్రాక్ చేసుకుంటూ ఆయా ప్రదేశాలకు తిరిగి అక్కడి సమాచారాన్ని ఇక్కడ కమాండ్ కంట్రోల్ నుండి చూడచ్చన్నారు. పోలీసులు కనిపించక పోయినా పోలీసింగ్ కనిపించాలని, దీని ద్వారా తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్ నిర్వహిచవచ్చన్నారు.ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) 10 డ్రోన్‌లను పోలీస్ శాఖకు ఇవ్వడం,మరి కొంత మంది దాతలు మరో 15 డ్రోన్‌లను ఇచ్చి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 500 మంది మహిళా సచివాలయ పోలీసులకు అందరికి డ్రోన్ పైలెటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని,ఈ క్రమంలో ఇప్పటికీ 100 మందికి మహిళా పోలీసులకు డ్రోన్ పైలెటింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపల్ కమీషనర్ మేము కలిసి నగరంలో ట్రాఫిక్ ఎందుకు ఇంత పెరుగుతుందని ప్రి జొక్షన్‌లో అస్త్రం అనే ఏఐ అనే ఆర్టిఫిషియల్ టూల్‌ను ఉపయోగించి ట్రాఫిక్‌ను నియంత్రించడం ద్వారా అక్టోబరు నెలలో 119గా వచ్చిన కంజెక్షన్‌ను ఈ టూల్ 72కు తీసుకురాగలిగామన్నారు.



# పర్యావరణ మైనింగ్, సోలార్ అమలులో సింగరేణికి ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పర్యావరణహిత సుస్థిర మైనింగ్ తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో కూడా విశేషమైన సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. దేశంలోనే అత్యుత్తమ కంపెనీగా ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20వ తేదీన ఎనర్షియా ఫౌండేషన్ వారు విశాఖపట్నంలో నిర్వహించే తమ జాతీయ స్థాయి 17వ బహుమతి ప్రదానోత్సవ వేడుకలలో సింగరేణికి అందజేయనున్నారు. దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్ధాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ వారు ఎంపిక చేసి ప్రతీ ఏడాది పురస్కారాలను ప్రదానం చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్ కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేశారు.

పర్యావరణ హిత మైనింగ్ కు పెద్దపీట వేస్తూ సుస్థిర మైనింగ్‌ను విజయవంతంగా నిర్వహించటమే కాకుండా సంప్రదాయేతర ఇంధన వనరుల్లో ఒకటైన సోలార్ విద్యుత్తు ఉత్పాదనను చేపట్టి విజయవంతంగా ముందుకు వెళ్తున్న సింగరేణి సంస్థను ఈ రంగాలలో జాతీయస్థాయిలో అత్యుత్తమ సంస్థగా తమ అవార్డుల కమిటీ నిర్ణయించిందని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ శ్రీ ఆర్.త్యాగరాజన్ అయ్యర్ పేర్కొన్నారు. అలాగే ఒడిశాలో నైనీ బొగ్గు గనికి అనుబంధంగా పర్యావరణహితంగా 1600 మెగావాట్ల అత్యాధునిక సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ చేపట్టే ప్రతిపాదన, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ తదితర చర్యలతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆరు కోట్ల కు పైగా మొక్కలు నాటడమే కాక వాటిని వనాలుగా పెంచుతోందన్నారు. అలాగే పర్యావరణహిత మైనింగ్ పద్ధతులైన సర్ఫేస్ మైనర్, కంటిన్యూయస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్ అండ్ కన్వేర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను బొగ్గు ఉత్పత్తిలో వినియోగిస్తూ ఆదర్శ కంపెనీగా నిలుస్తోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే 245 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను పలు ఏరియాలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తోందని, తద్వారా తన థర్మల్ విద్యుత్ వినియోగాన్ని సగానికి పైగా తగ్గించుకొని పర్యావరణకు దోహదపడుతోందని కొనియాడారు.

# రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోన్న బిజెపి

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబరు 15, ప్రభాతవార్త:** భారతీయులు విశ్వమానవులని, వారిని ఒక్కటిగా ఉంచగలిగింది మన రాజ్యాంగమేనని దానిని కాపాడుకోవడం భారతీయుల తక్షణ కర్తవ్యం కావాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్)

సీనియర్ నాయకుడు అక్షయ కుమార్ దత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాఘవులు ప్రధాన వక్తగా పాల్గొని స్మారకోపన్యాసం చేశారు. టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాఘవులు మాట్లాడుతూ అక్షయకుమార్ దత్ విశ్వ మానవుడని కొనియాడారు.

# మంచు ఫ్యామిలీలో మళ్లీ వివాదం

## జనరేటర్‌లో పంచదార పోయించి, విద్యుత్ సరఫరా నిలిపివేశారని మనోజ్ ఆరోపణ



**హైదరాబాద్ (సరూర్‌నగర్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు మోహన్‌బాబు కుటుంబంలో వివాదాల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. గత కొన్ని రోజులుగా రచ్చకెక్కిన వీరి కుటుంబ గొడవల వ్యవహారాలు ఇంకా సద్దుమణిగినట్లు లేదు. తాజాగా మంచు ఫ్యామిలీలో మరో చిచ్చు రేగింది. జల్‌పల్లిలోని తమ ఫాం హౌస్‌లో డీజిల్ జనరేటర్‌లో చక్కెర పోసి ప్రమాదం సంభవించే పరిస్థితి తీసుకొచ్చారని మోహన్‌బాబు రెండవ కుమారుడైన మంచు మోహన్‌బాబు ఆదివారం సాయంత్రం విడుదల చేసిన ప్రెస్ రిలీజ్ సంచలనమైంది. ఈ విషయమై సంబంధింత పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వెల్లడించడం మంచు కుటుంబంలో మళ్ళీ కాకరేపింది. శనివారం రోజు తన తల్లి నిర్మలా దేవి పుట్టిన రోజు సందర్భంగా తాను ఏర్పాట్లు చేశాననీ అదే రోజు తాను సినిమా షూటింగ్ నిమిత్తం బయటకు వెళ్తే తన సతీమణి కుమారుడి స్కూల్ ఈవెంట్‌కు హాజరయ్యారని మనోజ్ వెల్లడించారు. అయితే తన తల్లికి బర్త్ డే కేకు ఇచ్చే నెపంతో ఫాంహౌస్‌లోకి తన అనుచరులు, కొంత మంది బౌన్సర్లతో మంచు విష్ణు వచ్చి అక్కడ ఉన్న డీజిల్ జనరేటర్లలో పంచదార పోయించాడని ఆరోపించారు. అంతే కాకుండా అక్కడి నుండి విష్ణు వెళ్లే క్రమంలో తన వ్యాయామ కోచ్‌ను బెదిరించడమే కాకుండా ఇంటి వద్ద పని చేసే వారిని పంపించేశాడని తెలిపారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి డీజిల్ జనరేటర్‌లో సమస్య ఏర్పడి అంతరాయం కలగడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యామని మనోజ్ పేర్కొన్నారు. జనరేటర్ నుండి విద్యుత్ సరఫరాలో తీవ్ర హెచ్చు తగ్గులు కలిగి ఇబ్బందులు కలగడంతో తన తల్లి, భార్య, తొమ్మిది నెల పాప, బంధువులు అంతా తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని మనోజ్ తెలిపారు. జనరేటర్ సమీపంలోనే వాహనాలు, గ్యాస్ సిలిండర్లు ఉండడంతో వల్ల అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హైరానా పడ్డామని ఆయన పేర్కొన్నారు. తమను అంతం చేయడానికి కుట్రే చేశారని మనోజ్ సంచనల ఆరోపణలు చేశారు. తన సోదరుడు విష్ణు, ఆయన అనుచరులు కలిసి ఈ పన్నాగం పన్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై తాను సాయంత్రం పహాడీషరీఫ్ పిఎస్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీసులను కోరనున్నట్లు తెలిపారు.

**వారం నుండి రోజుకో వివాదం..**

దాదాపు వారం రోజుల నుండి మంచు కుటుంబంలో రోజుకో వివాదం తలెత్తడం గమనార్హం. ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం తనపై దాడి జరిగిందనీ.. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని మరుసటి రోజు సోమవారం సాయంత్రం పహాడీషరీఫ్ ఠానాకి వచ్చి మెడికో లీగల్ రిపోర్ట్‌తో సహా మోహన్‌బాబు రెండవ కుమారుడు మంచు మనోజ్ లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటి నుండి సదరు మంచు కుటుంబంలో వివాదాలు పూటకో మలుపు తిరుగుతున్నాయి. అదే రోజు సాయంత్రం మోహన్‌బాబు రాచకొండ పోలీస్ కమీషనర్‌కు లేఖ ద్వారా తనకు తన కుమారుడు మనోజ్ అతని భార్య మౌనిక, వారి మనుషుల నుండి ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయడం సంచలనమైంది. ఆ తర్వాత మోహన్‌బాబు మొదటి కుమారుడు మంచు విష్ణు దుబాయి నుండి రావడం.. ఫాం హౌస్‌లో విష్ణు, మనోజ్‌లకు చెందిన బౌన్సర్ల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం చెలరేగడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఆ తర్వాత మోహన్‌బాబు తన ఫాంహౌస్‌లో అగ్రహోదగ్రుడై కవరేజీకి వచ్చిన విలేకరి మైక్ లాక్కొని దాడి చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాశంమైంది. దీంతో మోహన్ బాబుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది. అయితే జరిగిన సంఘటనపై చింతిస్తూ మోహన్‌బాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేకరి వద్దకు వెళ్లి విచారం వ్యక్తం చేసిన కొన్ని గంటలకే మంచు కుటుంబంలో మరో వివాదం తలెత్తడం కొస మెరుపు. హైదరాబాద్ నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి కిందకు వచ్చే జల్‌పల్లి ప్రాంతంలో నున్న మంచు ఫాంహౌస్ కేంద్రంగా వారి కుటుంబంలో కొన్ని రోజులుగా గొడవలు, ఘర్షణలు తరచూ జరుగుతుండడం పోలీసులకు, మీడియాకు తలనొప్పి వ్యవహారంగా మారుతోంది. వీరి సమస్యలకు ఎప్పుడు ముగింపు పలుకుతుందోననే చర్చ సర్వత్రా జరుగుతున్నది.

16-12P□g7exHMNWJQE.qxd:16-12P□g7exHMNWJQE.qxd 01/01/01 10:23 AM Page 1



# ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పిసిసి చీఫ్ మహేష్‌కుమార్



ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్ పిసిసి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా సంబరాలు చేస్తున్న దృశ్యం

## పగ్గాలు చేపట్టి 100 రోజులైన సందర్భంగా గాంధీభవన్‌లో సంబరాలు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వంకు కాంగ్రెస్ కార్యకర్తకు మధ్య వారధిగా టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ వ్యవహరిస్తూ కాంగ్రెస్ సిద్ధాంతాలను పాలనలో ప్రతిబింబించేలా చర్యలు తీసుకొంటున్నారని నాంపెల్లి అసెంబ్లీ ఇన్‌చార్జీ ఫిరోజ్‌ఖాన్ తెలిపారు. ఆదివారం గాంధీ భవన్‌లో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ పార్టీ బాధ్యతలు స్వీక రించి వందరోజులైన సందర్భంగా సంబరాలు జరిపారు. మిఠాయిలు పంచిపెట్టారు. బాణ సంచాను కాల్చి సంబురాలు చేసుకున్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ, రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్‌లకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రారం భించి గాంధీభవన్‌కు వస్తే సమస్యలు పరిష్కరించు కోవడానికి వీలవుతుందనే నమ్మకం కల్పించారు. సామాన్యుడికి మంత్రులను కలిపే బాధ్యతను తీసుకొన్నారని ఫిరోజ్ చెప్పారు. అంతే కాదు కాంగ్రెస్ కార్యకర్తకు విలువపెరిగేలా టిపిసిసిచీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేశారని కార్యకర్త ప్రాధాన్యత ఉంటే ఎంతో ఉత్సాహంగా పార్టీకోసం పనిచేస్తారని ఆయన చెప్పారు. బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా గొప్ప విజయం నమోదు చేసుకొంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. మహేష్ సంస్థాగతంగా పార్టీ బలోపే తానికి జిల్లా పర్యటన చేయడం ప్రారంభించడంతో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కూడా చైతన్యంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

# త్వరలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి నియామకం

## ఆ రేసులో నేను లేను : బండి సంజయ్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని పార్టీ అధిష్టానం త్వరలో ఖరారు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి కొనసాగుతున్నారు. అయితే రెండు బాధ్యతల నేపథ్యంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని గతంలోనే కిషన్‌రెడ్డి సూచించారు. ప్రస్తుతం కొత్త అధ్యక్షుడిగా ఎంపికపై అధిష్టానం దృష్టిసారించింది. త్వరలో కొత్త అధ్యక్షుడి ఎంపి పూర్తవుతుందని పార్టీ నేతలు అంటున్నారు. అధ్యక్షుడి ఎంపిక ఉత్తంఠకు తెర పడత నుంది. అధ్యక్షుడి మార్పు ఉంటుందని పార్టీలో ఎప్పటినుంచో చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికపై అధిష్టానం ఒక అంచనాకు వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కొత్త అధ్యక్షుడు ఎవరు అనే ఉత్కంఠకు అతిత్వరలోనే తెరపడనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్, డికె అరుణ, రఘునందన్ రావుతో పాటు బండి సంజయ్ పేరు కూడా వినిపిస్తోంది. తాజాగా.. ఈ వార్తలపై బండి సంజయ్ స్పందించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి రేసులో తాను లేనని స్పష్టం చేశారు. తనకు పార్టీ నాయకత్వం అంతకంటే పెద్ద బాధ్యతలు అప్పగించిందని అన్నా రు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాకు మళ్లీ రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇస్తారనేది ఊహాగానాలే అని కొట్టిపారేశారు. కొన్ని శక్తులు కావాలనే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీకి రెండిండికి నష్టం చేయడమే వారి లక్ష్యం అన్నారు. పార్టీ అధ్యక్షుడి విషయంలో హై కమాండ్ ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. బిజె పిలో సమిష్టి నిర్ణయం తీసుకున్న తర్వాతనే ప్రకటన చేస్తారని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటామని వెల్లడించారు. ఈ విషయంలో మీడియా సహకరించాలన్నారు. మరోవైపు ఈటల రాజేందర్, డికె అరుణ, రఘునందన్‌రావులు పార్టీ అధ్యక్ష పదవి కోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌సైతం కేంద్రంలో ఉన్న ఒక ముఖ్య నేత సహాయంతో ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణలో త్వరలో స్థానిక సంస్తల ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థలలో పాతుకుపోతే వచ్చే ఎన్నికలలో సత్తా చాటలన్నది బిజెపి లక్ష్యం. ఎన్నికలతో పాటు కాంగ్రెస్‌ను, బిఆర్‌ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే నాయకుడు ఎంపిక చేయాల్సి న బాధ్యత అధిష్ఠానంపై ఉంది. అందుకే అధ్యక్షుడి ఎంపిక విషయంలో అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తుంది. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి రాష్ట్రంలో బలపడడంతో పాటు అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో బలమైన, సమర్థవంతమైన నేతను ఎంపిక చేస్తుందని పార్టీ నేతలు అంటున్నారు. త్వరలో కొత్త అధ్యక్షులు వస్తారని పార్టీలు అంటున్నారు.



ఆదివారం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వచ్చిన చికిత్స పొందుతున్న జర్నలిస్టు రంజిత్‌కుమార్‌ను కలిసి పరామర్శించిన మోహన్‌బాబు, ఆయన కుటుంబసభ్యులు

# దాడి ఘటనలో గాయపడిన రిపోర్టర్‌కు సినీనటుడు మోహన్‌బాబు క్షమాపణ

## యశోదా ఆస్పత్రిలో కలిసిన మంచు కుటుంబసభ్యులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఒకటీవీ చానల్‌కు చెందిన రిపోర్టర్‌పై దాడి సంఘటనలో సినీనటుడు మోహన్‌బాబు దిగి వచ్చారు. గాయపడిన రిపోర్టర్‌కు క్షమాపణ చెప్పడంతోపాటు టివి చానల్‌కు కూడా బహిరంగంగా క్షమాపణ తెలిపారు. మోహన్‌బాబు నివాసం వద్ద చోటు చేసుకున్న కుటుంబ తగాదా విషయంలో సమాచారం కోసం వెళ్లిన టీవీ రిపోర్టర్‌పై మోహన్‌బాబు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రంజిత్ కుమార్‌ను తన కుమారుడు విష్ణుతోపాటు ఆయన కుటుంబసభ్యులు ఆస్పత్రిలో కలిసి క్షమాపణ తెలిపారు. ఆయన కుటుంబసభ్యులతో కూడా మాట్లాడారు.

# తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

## అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కో ఆస్పత్రి ఐసియులో చికిత్స

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ప్రముఖ తబలా వాద్యకారుడు జాకిర్ హుస్సేన్ తీవ్రఅస్వస్థతకు గురి కావడంతో రాజధాని నగరంలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఆసుపత్రిలో చే రారు. ప్రస్తుతం ఆయన్ను ఐసి యులో చేరి చికిత్స పొందుతూనే కన్నుమూసినట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. ఆయన స్నేహితుడు ప్రముఖ వేణు విద్వాంసుడు రాకేష్ చౌరాసియా ఆదివారం వివరాలను వెల్లడించారు. 73 ఏళ్ల అమెరికా నివాసి అయిన తబలా వాద్య విద్వాంసుడు జాకిర్‌హుస్సేన్‌కు బిపి సంబంధిత ఆరోగ్యసమస్యలున్నాయని తెలుస్తోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక ఆసుపత్రిలో గుండెసంబంధిత సమస్యలతో గతవారంలోనే చేరినట్లు ఆయన స్నేహితుడు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను ఐసియులో ఉంచి చికిత్స అందించారు. ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించ డంతో ఆదివారం రాత్రి పొదుపోయాక తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తబలా విద్వాంసుడు అల్లారఖా పెద్దకుమారుడయిన హుస్సేన్ తండ్రి అడుగుజాడల్లోనే నడిచారు.



# అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారని పరామర్శలు?

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి

### ప్రాణపాయస్థితిలో ఉన్న శ్రీతేజ కుటుంబానికి పరామర్శ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 15, ప్రభాతవార్త:** హీరో అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారని అంతమంది వెళ్లి ఆయనను పరామర్శించారని రాష్ట్రమహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి విమర్శించారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను నేరెళ్ల శారద, బండ్రు శోభారాణి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఈలలు వేసి..చప్పట్లు కొడితేనే మీరు హీరోలు, సెలబ్రెటీ అయ్యారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అల్లు అర్జున్‌ను పరామర్శిస్తున్న వారు, అదే ఆయన సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాటలో గాయపడి ప్రాణాపాయంలో ఉన్న బాలుడిని ఎందుకు పరామర్శించి మద్దతుగా నిలవట్లేదని ప్రశ్నించారు. 'మీకు ఒక న్యాయం, వీళ్ళకు న్యాయమా' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీతేజ కుటుంబానికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తొక్కిసలాటలో గాయపడ్డ బాలుడు శ్రీతేజను పరామర్శించామని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం సహాయం కోరితే ప్రభుత్వం తరఫున తప్పకుండా ఆదుకుంటామని అన్నారు. తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం చట్టప్రకారమే చర్యలు తీసుకుందని, అందులో ఎలాంటి కక్షసాధింపు చర్యలు లేవని ఆమె స్పష్టం చేశారు. కాగా పుష్ప-2 చిత్రం ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు పద్నాలుగు రోజుల రిమాండ్ విధించగా అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదే సమయంలో తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో అల్లుఅర్జున్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలో జైలుకు వెళ్లి వచ్చిన అల్లుఅర్జున్ ఇంటికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు వెళ్లి బన్నీకి సంఘీభావం తెలుపుతున్నారు.

# రైతులే వ్యవసాయ శాస్త్రవేత్తలు : మంత్రి సీతక్క

## వారికి సంపూర్ణ సహకారం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## పాంబండ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని హామీ

## మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రులు



పరిగి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ప్రసంగిస్తున్న మంత్రి సీతక్క

**పరిగి, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆదివారం పరిగి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క , ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి లు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు, పరిగి, కులక్చర్ల మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు.. ఉదయం కులక్చర్ల మండల పరిధిలోని పాంబండ దేవాలయ క్షేత్రాన్ని సందర్శించి, దేవాలయ పాలకమండలి నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.. ప్రాచీనమైన పాంబండ దేవా లయ అభివృద్ధికి కృషి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క హామీ ఇచ్చారు. పాంబండ రామ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ మంత్రి అనసూయ సీతక్క, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం పరిగి , కులక్చర్ల మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొని వారు మాట్లాడుతూ .... రైతుల కన్నీటిని తూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు బంధు పథకాలను చేపట్టి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే విధంగా రైతులు పంటలు సాగు చేయాలని , రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రైతులు దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పండించే రైతులకు క్వింటాలుకు అదనంగా 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ దాడుల కలకలం!

## ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవనం



**చర్ల, డిసెంబరు 15, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావో యిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేం దుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉప యోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడు తున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నా రు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని సుక్మా, బీజాపూర్ జిల్లాలలో ఆదివాసి గ్రామాలపై భద్రతా బలగాలు నిత్యం డ్రోన్ రాకెట్ లాంచర్లతో దాడులు నిర్వహి స్తుండటంతో అక్కడి ఆదివాసీలు భయాందోళన నడుమ జీవనం సాగిస్తున్నారు. సుక్మా జిల్లా లోని రాయగూడెం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొమ్ముగూడెం గ్రామా లలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా డ్రోన్లు రాకెట్ లాంచర్లతో ఆదివాసి గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదివాసీలు అందోళన చెందుతున్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ అడవులను ఆదివాసీలకు కాకుండా చేయ డం ఎంత వరకు సమంజసమని నిలదీస్తున్నారు. బాంబ్ దాడుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. అత్యంత దారుణంగా గ్రామాలపై పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసీలు వాపోతున్నారు. మావోయిస్టులతో ఎటువంటి సంబంధాలు లేని వారిని సైతం బేస్ క్యాంపుల దగ్గరకు తీసుకువెళ్లి రోజుల తరబడి అదుపులో ఉంచి పోలీసులు నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. రాకెట్ లాంచర్లతో మరు భూమిని యుద్ధభూమిగా మారుస్తున్నారని స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా బ్రతకలేక గిరిజనులు నలిగిపోతు న్నారని ఆదివాసీ సం ఘాల నాయకులు ఆరోపి స్తున్నారు. అడవితల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలను కాపాడాలని కోరుతున్నారు.

# రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్

## ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు నాణ్య మైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేసేందుకు విద్యుత్తు శాఖ ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అన్నారు. ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకూ జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యుత్తు సరఫరా చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. తద్వారా పెట్టుబడులు పెరిగి ఉద్యోగాల కల్పన, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. కేంద్ర విద్యుత్తు శాఖ, ఎంఎస్ఆర్ మద్దతుతో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 2030 కల్లా 20 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనం, 2035 కల్లా 40 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, టీజీరెడ్కో ద్వారా ఇందన సామర్థ్యం, సంరక్షణలో సుస్థిరత సాధించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు. కాగా వాతావరణ మార్పులను సమర్థంగా ఎదుర్కోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఖ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ పిలుపునిచ్చింది. ఈ విషయంలో జాతీయ స్థాయి లో ఉద్యమంలా పనిచేయాలని, అన్ని భాగస్వామ్య పక్షాలు కలిసికట్టుగా ముందుకు సాగాలని పేర్కొంది. ప్రభుత్వాలు, పరిశ్రమలు, వ్యక్తులు ఇలా అన్ని వర్గాలు ఐక్యంగా పనిచేయాలని సూచించింది. అప్పుడే రోజురోజుకీ పెరిగిపోతున్న గ్రీన్ హౌస్ ఉద్గారాలు, అడవుల నరికివేత, కాలుష్యాన్ని ఎదుర్కోవడం సాధ్యమవుతుందని తెలిపింది.

# తెలంగాణ స్థూల ఉత్పత్తి రూ.15.02 కోట్లు

## రూ.1.9 లక్షల కోట్లు పెరిగిన జిఎస్‌డిపి

## స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** వివిధ రంగాల్లో తెలంగాణ గణనీయంగా వృద్ధి సాధించింది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ప్రస్తుత ధరలకు అనుగుణంగా తెలంగాణ జీఎస్డీపీ, వివిధ రంగాల వాటాల వృద్ధి బాగానే ఉందని ఆర్బీఐ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ స్థూల ఉత్పత్తి పదేళ్ల తర్వాత రూ.15 లక్షల కోట్లు దాటింది. అంటే దాదాపు మూడు రెట్లు పెరిగింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.15,01,981 కోట్లకు చేరింది. అంతకుముందు ఏడాది 2022-23 లో అది రూ.13,11,823 కోట్లు ఉండగా, రాష్ట్రం ఏర్పడిన 2014-15లో రూ.5,05,848 కోట్లుగా ఉంది. అలాగే జీఎస్డీపీ గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.9 లక్షల కోట్లుకు పెరగడం గమనార్హం. ఈ మేరకు స్టాటిస్టిటక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్-2024కు సంబంధించి ఆర్బీఐ తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం రెట్టింపు కంటే ఎక్కువగా వ్యవసాయ రంగం వృద్ధి చెందింది. నివేదిక ప్రకారం వ్యవసాయ రంగం పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా నేవృద్ధిని నమోదు చేయడం విశేషం. 2014-15లో జీఎస్డీపీలో వ్యవసాయ రంగం వాటా రూ.41,706 కోట్లు ఉండగా, 2023-24 నాటికి రూ.1,02,359 కోట్లుగా నమోదయింది. జీఎస్డీపీలో సేవల రంగం తర్వాతి స్థానంలో పరిశ్రమల రంగం నిలిచింది. 2023-24లో పరిశ్రమల రంగ స్థూల ఉత్పత్తి రూ.2,05,399 కోట్లుగా నమోదయ్యింది. 2014-15లో ఇది రూ.88,792 మాత్రమే కావడం గమనార్హం. ఇక తయారీ, నిర్మాణ రంగాలు కూడా గత పదేళ్ల స్థూల ఉత్పత్తిలో చెప్పుకోదగిన వృద్ధిని నమోదు చేశాయి. తయారీ రంగం స్థూల ఉత్పత్తి 2014-15లో రూ.54,533కోట్లుండగా, 2023-24కు రూ. 1,23,325 కోట్లకు చేరింది.నిర్మాణ రంగం వాటా రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి రూ.27,786 కోట్లుంటే, 2023-24 నాటికి రూ.71,708 కోట్లకు చేరింది.

# ముగిసిన అరుణోదయ 50 వసంతాల సభలు



అరుణోదయ కళాకారులతో పాటలు పాడుతున్న విమలక్క

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 15, ప్రభాతవార్త:** అరుణోదయ 50 వసంతాల కార్యక్రమం ఆదివారం రెండో రోజు బాగ్‌లింగంపల్లి విఎస్టీ ఫంక్షన్ హాల్‌లో ప్రతినిధుల సభ నిర్వహించారు. కేంద్రం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు పేరుతో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మొదట కామ్రేడ్ మల్సూర్ అధ్యక్షతన ప్రభాకర్ సమన్వయం చేశారు. 'ప్రజా సాంస్కృతిక ఉద్యమంలో ఎదురవుతున్నసవాళ్లు' అనే అంశంపై అంబటి నాగయ్య సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. సామ్రాజ్యవాదపు సంస్కృతి దాడిలో భాగంగా ఈనాటి వస్తువు వ్యవస్థ డిస్పోసల్ వ్యవస్థగా మారిన విధానాన్ని అది ప్రజలపై చూపుతున్న ప్రభావాన్ని సోదాహరణంగా వివరించారు. తర్వాత "సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడిన నివారించడం ఎలా "?అనే అంశంపై భాస్కర్ నాయక్ సమన్వయంలో మోత్కూరు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ కొండా నాగేశ్వర రావు ఉపన్యాసించారు. అతి ప్రాచీన నాగరికతలైన సింధులోయ హరప్పా మొహంజోదారు నాగరికతల సంస్కృతిక విషయాలను వివరిస్తూ ఆనాటి మన ఆహారపు అలవాట్లను ధాన్యా గారాలను చరిత్ర ఏ విధంగా లెక్కించిందో కూడా గుర్తు చేశారు. అత్యంత ప్రాచీనమైన మన సంస్కృతిని బ్రాహ్మణీయ భావాజాలం ఫాసిజం పేరుతో ప్రస్తుతం మనపై ఏ విధమైన దాడిని జరుపుతుందో గుర్తు చేశారు. దానిని ప్రతిఘటించడం కోసం అరుణోదయ లాంటి సంస్థలు పనిచేస్తున్నాయంటే దాని వెనకాల ఒక సైతాంతిక దృక్పథం కలిగి ఉండటం అన్నారు. ఇదే సమావేశంలో ప్రజా కళా మండలి, విరసం, తమిళనాడు వారు పంపిన సందేశాలు చదవబడ్డాయి. భోజన విరామానం తరం సుధాకర్ అధ్య క్షతన నిర్వహించబడిన కార్యక్రమంలో కొంతమంది సౌహార్ధ ప్రతినిధులు సందేశాలించారు. ఒక రచయిత్రి జూపాక సుభద్ర, మాస్టార్జీ, తాయమ్మ కరుణ, భూపాల్, మన్నారం నాగరాజు, జనర్దన్, కల్వకుర్తి రాములు పాల్గొన్నారు. సమావేశానంతరం ముంబాయి ఖిరాము పవర్‌ఖి (నిశాంత్ నాట్య మంచు) వారి చేతుల మీదుగా 'అరుణోదయం' సవనీర్ ఆవిష్కరించారు.

# తెలంగాణ వెనకబాటుకు బిఆర్‌ఎస్ పాలనే కారణం

## గడీల పాలనలో ప్రజలకు కన్నీరు మిగిల్చారు

## సోనియాగాంధీని విశ్వసించి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు

## మాజీ సిఎం కెసిఆర్‌కు పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ బహిరంగ లేఖ




**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పదేళ్లలో పాలనలో తెలంగాణ వెనుకబాటుకు గురైందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తెలంగాణ మాజీ సీఎం ప్రతిపక్ష నేత కే.చంద్రశేఖర్ రావు సుదీర్ఘ బహిరంగ లేఖ రాసి అందులో గత ప్రభుత్వవైఫల్యాలు, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలని హితవు చెబుతూ ముగించారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ లేఖాసారాంశం ఈ విధంగా ఉంది....." తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ అని విశ్వసించిన ప్రజలు కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక మీ పార్టీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. సెంటిమెంట్ పేరుతో రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చిన మీరు గడీల పాలనతో ప్రజలకు కన్నీరు మిగిల్చారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఉద్యమించిన మీరు పీఠమెక్కాక మాయమాటలతో పాలించారు. యువతకు ఉపాధి చూపకుండా మీ కుటుంబంకు రాజకీయా ఉపాధికల్పించుకొన్నారు. తెలంగాణ ఉద్యమదశ నుంచి మీరు యువతను బలిచేశారు. ఇంతెందుకు మీ అల్లుడు హరీశ్రావు పెట్రోల్ డబ్బాతో, అగ్గిపులతో డ్రామాలు చేసి అమాయక యువతను బలిదానాలవైపు ప్రోత్సహించారనేది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే రాష్ట్రంలో దాదాపు 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి దేశంలోనే రికార్డు నెలకొల్పాం. టిజిపిఎస్సి అవినీతిమయం చేస్తే మేము ప్రక్షాళన చేసి నిరుద్యోగ యువతలో వ్యవస్థలమీద నమ్మకం కలిగేలా సంస్కరణ చేశామని ఆయన తెలిపారు. మీ కుటుంబ సభ్యులు , మీ పార్టీ నేతల కుట్రలను తిప్పి కొట్టి గ్రూపు 1 పరీక్షలను విజయవంతంగా నిర్వహించాం.

మీ అవినితికి అజ్ఞానంకు నిలువెత్తు నిదర్శమైన కాళేశ్వరం ప్రాజెక్టు మీ కమీషన్ల కక్కుర్తిలో కుంగిపోయినా ఆనీటని వుపయోగించకుండానే తెలంగాణ రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో 66.76 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేసేలా సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదిఅని లేఖలో ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్తోఉండగా.. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల అప్పుతో ఉందనేది వాస్తవం కాదా..?అని ఆయన నిలదీశారు. ఉద్యమ సమయంలో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పిన మీరు? అధికారంలోకి వచ్చాక మీ కుటుంబ సభ్యులకే ఉపాధి కల్పించుకున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు మీకు, మీ అనుచరులకు ఒక ఏటీఎంలా మారిందనేది అక్షరాల సత్యం వరంగల్లో రైతు డిక్లరేషన్‌కు కట్టుబడి రూ.21 వేల కోట్లు రైతు రుణ మాఫీ చేశాం. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులు రుణమాఫీ సహాయం పొందడాన్ని మేము గర్వంగా భావిస్తున్నాం. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 లక్షలకుపైగా రైతులకు బీమా కవరేజీ కోసం రూ.1,433.33 కోట్ల ప్రీమియం చెల్లించింది. మహాలక్ష్మి పథకం తో ఏటా 3 వేల 500 కోట్ల రూపాయల లబ్ధి జరుగుతుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాం. రూ.500 గ్యాస్ అందించి మాట నిలుపుకున్నాం. రాష్ట్రంలో ఏ ఈరెండు పథకాల వల్ల 50 లక్షల కుటుంబాలకు లబ్ధి జరుగుతుంది మూసీ పునరుజ్జీవనం, సుందరీకరణలో అవినీతి జరిగిందని మీ పుత్రరత్నం గగ్గోలు పెడుతున్నారు.

# భారీ స్కోర్ దిశగా ఆస్ట్రేలియా

## రెండో రోజు ఆట ముగిసే సరికి 405 పరుగులు




**న్యూఢిల్లీ:** బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, టీమిండియా మధ్య బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ స్కోర్ దిశగా దూసుకువెళ్తూ పట్టు బిగిస్తోంది. రెండో రోజు ఆట ముగిసే సరికి ఆసీస్ 7 వికెట్లు నష్టానికి 405 పరుగుల స్కోర్‌తో పటిష్ట స్థితిలో ఉంది. క్రీజులో అలెక్స్ కేరీ 4 పరుగులు, మిచెల్ స్టార్క్ 7 పరుగులతో ఉన్నారు. ఉదయం 28 పరుగుల వద్ద ఆస్ట్రేలియా రెండోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టింది. ఆదివారం 377 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్లు ట్రావిస్ హెడ్ 160 బంతుల్లో 18 ఫోర్ల సాయంతో 152 పరుగులు, భారీ శతకంతో మరోసారి సత్తాచాటగా, స్టీవ్ స్మిత్ 190 బంతుల్లో, 12 ఫోర్ల సాయంతో 101 పరుగులు చేసి సెంచరీతో రాణించాడు. టీమ్ఇండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లతో అదరగొట్టాడు. సిరాజ్, నితీశ్ కుమార్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. వర్షం కారణంగా తొలి రోజు 13 ఓవర్ల ఆట సాధ్యపడింది. దీంతో రెండో రోజు అరగంట ముందుగానే మ్యాచ్ ప్రారంభమైంది.

280 ఓవర్ నైట్ స్కోరుతో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్, బుమ్రా, నితీశ్ దెబ్బకు 75 పరుగులకు మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు నాథన్ మెక్‌స్వీనీ 9 పరుగులు, ఉస్మాన్ ఖవాజా 21 పరుగులు చేసేటప్పటికి వారిని బుమ్రా ఔట్ చేశాడు. అనంతరం మార్నస్ లబుషేన్ 12 పరుగులు చేయగా, అతన్ని ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ వెనక్కి పంపాడు. లబుషేన్ ఔట్ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన ట్రావిస్ హెడ్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. మరో ఎండ్‌లో స్మిత్ నిలకడగా బ్యాటింగ్ చేస్తున్నాడు. భారత బౌలర్ల దాడిని సమర్థంగా ఎదుర్కొంటూ ఈ జోడీ క్రీజులో చాలాసేపు పాతుకుపోయింది. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు ఏకంగా 241 పరుగులు జోడించారు. ఈ క్రమంలోనే ఇద్దరూ సెంచరీ మార్క్ దాటేశారు. టెస్టుల్లో హెడ్‌కు ఇది 9వ శతకం కాగా, భారత్‌పై మూడోది కావడం గమనార్హం. ఇక స్మిత్ దాదాపు 25 ఇన్నింగ్స్‌ల తర్వాత శతకం బాదాడు. టెస్టుల్లో అతడికి ఇది 33వ సెంచరీ అయింది. ఇక సెంచరీలతో మరింత ప్రమాదకరంగా మారిన హెడ్, స్మిత్‌ను యార్కర్ కింగ్ బుమ్రా విడదీశాడు. స్వల్ప వ్యవధిలో స్మిత్, మిచెల్ మార్ష్ 5 పరుగులు చేసే సమయానికి ట్రావిస్ హెడ్‌ను పెవిలియన్‌కు చేర్చి, భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. దీంతో రెండో రోజు ఆఖర్లో టీమ్ ఇండియా మళ్లీ రేస్‌లోకి వచ్చింది. ఇక మిగిలిన మూడు వికెట్లను మూడో రోజు తొలి సెషన్ లోనే పడగొట్టి, భారీ స్కోర్ నమోదు చేస్తేనే భారత్ గేమ్‌లో ఉంటుంది.



## ఇండియన్ సూపర్ లీగ్‌లో..
# మోహన్ బగాన్ జోరు

**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో మోహన్ బగాన్ ఫుట్‌బాల్ క్లబ్ జోరు కొనసాగుతోంది. లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో మోహన్ బగాన్ జట్టు 3-2 గోల్స్ తేడాతో కేరళ బ్లాస్టర్స్ విజయం సాధించింది. మొహన్ బగాన్ తరఫున జేమీ మెక్లారెన్ 33వ నిమిషంలో, జాసన్ కమింగ్స్ 86వ నిముషంలోను, అల్బెర్టో రోడ్రిగ్వేజ్ 90+5వ ని.లోను తలా ఒక గోల్ సాధించారు. కేరళ బ్లాస్టర్స్ తరఫున జెసెస్ జిమెనెజ్ 51వ నిముషంలో, మిలోస్ డ్రింకిక్ 77వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. తాజా సీజన్లో 11 మ్యాచ్‌లు ఆడిన మోహన్ బగాన్ జట్టు 8 విజయాలు, ఒక పరాజయం, 2 డ్రాలతో 26 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఇక కేరళ బ్లాస్టర్స్ 11 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 7 పరాజయాలు, 2 డ్రాలతో 11 పాయింట్లు సాధించి పట్టికలో పదోస్థానంలో కొనసాగుతోంది. కాగా బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్, గోవా ఫుట్‌బాల్ క్లబ్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 2-2 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. బెంగళూరు తరఫున ర్యాన్ విలియమ్స్ 71వ నిమిషంలో, జార్జ్ డియాజ్ 83వ నిముషంలో చెరో గోల్ చేయగా, గోవా తరఫున సందేశ్ జింగాన్ 7వ నిముషంలో, సాహిల్ తవోరా 66వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. తొలి సగంలో ప్రత్యర్థికి ఆధిక్యం సమర్పించుకున్న బెంగళూరు జట్టు, ద్వితీయార్థంలో సత్తాచాటి స్కోరు సమం చేసింది. తాజా సీజన్లో 12 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు 7 విజయాలు, 2 పరాజయాలు, 3 డ్రాలతో 24 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో రెండో స్థానంలో ఉండగా, గోవా 19 పాయింట్లుతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

## ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ విక్టరీ
### 36-32 తేడాతో గుజరాత్ జెయింట్స్ చిత్తు

**న్యూఢిల్లీ:** రెండు వరుస పరాజయాల తర్వాత తెలుగు టైటాన్స్ గెలుపు బాటపట్టింది. ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్-11)లో భాగంగా పూణేలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో టైటాన్స్ 36-32తో గుజరాత్ జెయంట్స్పై విజయం సాధించింది. 12 పాయింట్లు సంపాదించిన స్టార్ రెయిడర్, కెప్టెన్ పవన్ సెహ్రావత్ కూతకెళ్లిన ప్రతీ సారి ప్రత్యర్థుల్ని హడలెత్తించాడు. 18 సార్లు రెయిడింగ్‌కు వెళ్లి 12 పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచర రెయిడర్ ఆశిష్ నర్వాల్ కూడా 6 పాయింట్లుతో రాణించాడు. ఆల్‌రౌండర్ విజయ్ మాలిక్ 18 పాయింట్లతో అదరగొట్టాడు. ప్రమార్థం ముగిసే ఆఖరి నిమిషంలో గుజరాత్ ఒకసారి తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేస్తే, ద్వితీయార్థంలో పవన్, ఆశిష్, విజయ్‌లు చెలరేగడంతో ప్రత్యర్థి జట్టును స్వల్ప వ్యవధిలో రెండు సార్లు ఆలౌట్ చేసి మ్యాచ్ గెలిచింది. గుజరాత్ జట్టులో కెప్టెన్ గుమన్ సింగ్ 9 పాయింట్లు, రాకేశ్ 10 పాయింట్లు రెయిడింగ్‌లో ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాలతో ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సంపాదించిన హరియాణ స్టీలర్స్ దబంగ్ ఢిల్లీ షాకిచ్చింది. ఢిల్లీ జట్టు 44-37తో స్టీల్స్‌పై గెలుపొందింది. రెయిడర్, ఢిల్లీ కెపెన్ అషు మాలిక్ లిక్ 15 పాయింట్లతో అద్భుతంగా రాణించాడు. అదేపనిగా పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచరుల్లో రెయిడర్ నవీన్ 7 పాయింట్లు, డిఫెండర్లు యోగేశ్ 4 పాయింట్లు, ఆశిష్ 5 పాయింట్లతో రాణించారు. హరియాణా జట్టులో ఆల్ రౌండర్ మొహమ్మద్ రెజా 9పాయింట్లు, రెయిడర్ శివమ్ పతారే 6పాయింట్లతో ఆదుకున్నారు. సంజయ్, నవీన్, వినయ్ తలా 3పాయింట్లు చేశారు. జైదీప్, రాహుల్ చెరో 2 పాయింట్లు కొట్టారు.

## మహిళల ఐపిఎల్ మినీ వేలంలో..
# ఆటగాళ్లపై రూ.కోట్ల వర్షం
### విండీస్ ఆల్ రౌండర్‌కు రూ.1.7 కోట్ల భారీమొత్తం

**న్యూఢిల్లీ:** మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపీఎల్) మినీ వేలంలో ఆటగాళ్లపై కోట్ల రూపాయల వర్షం కురుస్తోంది. బెంగళూరు వేదికగా ఆదివారం జరిగిన ఈ వేలంలో విండీస్ ఆల్‌రౌండర్, లేడీయూనివర్సల్ బాస్గా పిలువబడే డియాంద్రా డొట్టిన్ను గుజరాత్ జెయింట్స్ రూ.1.7 కోట్ల భారీ మొత్తనికి సొంతం చేసుకుంది. ఈ మినీ వేలంలో మొదటిగా సోల్డ్ ఔటైన ప్లేయర్ డొట్టినే. డొట్టిన్ను 2023 డబ్ల్యూ పీఎల్ ఇనాగురల్ ఎడిషన్లో కూడా గుజరాత్ జెయింట్సే సొంతం చేసుకుంది. ఆ సీజన్లో జెయింట్స్ డొట్టిన్ను రూ.60 లక్షలకు దక్కించుకుంది. అయితే ఏమైందో ఏమో తెలీదు కానీ లీగ్ ప్రారంభానికి ముందే జెయింట్స్ డొట్టిన్ను వదిలేసింది. డొట్టిన్ తొలుత 2022లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. అయితే ఈ ఏడాది టి20 వరల్డ్ కప్ ముందు డొట్టిన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంది. ఈ యేడు పొట్టి ప్రపంచ కప్‌లో డొట్టిన్ అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఐదు ఇన్నింగ్స్‌లో 120 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీసింది. కాగా, ఈసారి మెగా వేలంలో గుజరాత్ జెయింట్సే అత్యధిక పర్స్ వాల్యూతో బరిలోకి దిగింది. జెయింట్స్ వద్ద రూ.4.4 కోట్ల పర్స్ బ్యాలెన్స్ ఉంది.

# ఐపిఎల్‌లో భారత్ ఫ్యూచర్ స్టార్లు
### వీరిపైనే అందరి చూపు


అభిషేక్ శర్మ


హర్షిత్ రాణా


ముషీర్ ఖాన్


వైభవ్ సూర్యవంశీ

**న్యూఢిల్లీ:** పలువురు క్రికెటర్లు భవిష్యత్తులో టీమిండియా స్టార్‌లుగా ఎదగగలరని ఈ ఏడాదిలో నిరూపించుకున్నారు. ఇదే ఏడాదిలో, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా వంటి వెటరన్ క్రికెటర్లు కూడా టి20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అయితే, ఈ ఏడాది టీమ్ ఇండియాకు కొత్త స్టార్లు కూడా వచ్చారు. వీరిలో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ నుంచి అభిషేక్ శర్మ వరకు పేర్లు ఉన్నాయి. భవిష్యత్తులో టీమిండియాకు కాబోయే స్టార్‌లుగా మారే సత్తా ఉన్న ఐదుగురు ఆటగాళ్లపైనే అందరి దృష్టి నెలకొంది. ఐపిఎల్-2024లో అభిషేక్ శర్మ సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆడుతున్నప్పుడు చాలా వివాదాలు సృష్టించాడు. ఈ ఐపిఎల్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు అతనికి రివార్డ్ లభించింది ఇప్పటి వరకు 12 టి20 మ్యాచ్‌లు ఆడి 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీతో 256 పరుగులు చేశాడు. అలాగే ఈ ఏడాది రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేశాడు. తొలిసారే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన బెంగళూరు టెస్టులో 150 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ ఇప్పటివరకు 6 టెస్టుల్లో 3 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాయంతో 371 పరుగులు చేశాడు. ప్రస్తుతం టీమిండియాతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నాడు. ఇక 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇంకా టీమ్ ఇండియా జెర్సీని ధరించలేదు. ఈ ఏడాది ఐపిఎల్ వేలంలో వైభవ్‌ను పంజాబ్ కింగ్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవల అండర్ 19 ఆసియా కప్‌లో అతడు అద్భుత ప్రదర్శన చేశాడు. కాగా సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్ ఈ ఏడాది దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అతను 2024 అండర్19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరఫున 2 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతను రంజీ ట్రోఫీలో వడోదరపై డబుల్ సెంచరీ చేశాడు. మరో ప్లేయర్ హర్షిత్ రాణా 2024 ఐపీఎల్ సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టు ద్వారా ఈ ఫాస్ట్ బౌలర్ టీమిండియాలో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 4 వికెట్లు తీశాడు.

# యేడాది మొత్తం రియల్ ఎస్టేట్ ర్యాలీ

**ముంబై, డిసెంబరు 15:** భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం 2024లో బలమైన డిమాండ్, విభిన్న వృద్ధి, పెట్టుబడిదారులకు మంచి లాభాలు చేకూర్చింది. ఈ సంవత్సరం ఒక మైలురాయి సంవత్సరంగా సెట్ చేయబడింది. రికార్డ్‌బ్రేకింగ్ ఆఫీస్ లీజులు, రెసిడెన్షియల్ సేల్స్ రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. ముఖ్యమైన విదేశీ పెట్టుబడులు, బహుళజాతి సంస్థల విస్తరణలు ఈ రంగం వృద్ధి సాధించాయని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ యేడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు సగం రోజులే మిగిలి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో 48.5 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.5,10,000 కోట్ల విలువైన 3,00,000 ఇళ్లను ఈ యేడాది చివరి నాటికి విక్రయించే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. 2024 సంవత్సరంలో గృహాల విక్రయాలు 9 నెలలు (జనవరి సెప్టెంబర్) కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయని, ఈ కాలంలో 3,80,000 కోట్ల రూపాయల విలువైన 2,000,000 యూనిట్లు అమ్ముడయ్యాయని నివేదిక పేర్కొంది. పండుగల కారణంగా గృహాలకు డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఢిల్లీ విదిళి ముందుంది సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో ఢిల్లీ విదిళి అమ్మకాల విలువ, విక్రయాల ప్రాంతం రెండింటిలోనూ ముందంజలో ఉంది. ఇది పెద్ద, ప్రీమియం గృహాలకు బలమైన డిమాండ్‌తో నడిచింది. ఈ ప్రాంతంలో దాదాపు 90 మిలియన్ చదరపు అడుగుల స్థలం విక్రయాలు జరిగాయి. 39,322 యూనిట్లలో రూ.1,20,000 కోట్ల కంటే ఎక్కువ విలువైనది. ఇది గత సంవత్సరం మొత్తం అమ్మకాల కంటే ఎక్కువ. విక్రయించిన ఇళ్ల విలువ పరంగా ఎన్‌సిఆర్ తర్వాత ముంబై రెండవ స్థానంలో ఉండగా, విక్రయించబడిన ప్రాంతం పరంగా బెంగళూరు రెండవస్థానంలో ఉంది. ముంబైలోని అపార్ట్‌మెంట్లు ఎక్కడ చిన్నవిగా ఉన్నాయో ఇది స్పష్టంగా సూచిస్తుంది. పండుగల సీజన్, హౌసింగ్ డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నందున, బెంగళూరులో ఇంటి విక్రయాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. డిసెంబర్ త్రైమాసికంలో అమ్మకాలు 75,000 యూనిట్లను దాటే అవకాశం ఉంది గత మూడు త్రైమాసిక సగటుకు సమానంగా, మించి, పూర్తి సంవత్సర అమ్మకాలను 305,000 యూనిట్లకు తీసుకు వస్తుంది.



రియల్ ఎస్టేట్ రంగంలో ఏడాది చివరి నాటికి రూ.5.10 లక్షల కోట్ల విలువైన ఇళ్లు అమ్ముడవుతాయని అంచనా. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారతదేశ గృహాల మార్కెట్ చాలా బలమైన స్థితిలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన నెలల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించవచ్చు. 2024లో దేశంలోని టాప్ 7నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా బలమైన స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా నివేదిక ప్రకారం, ప్రస్తుత సంవత్సరంలో దేశంలోని 7 ప్రధాన నివాస మార్కెట్లలో రూ. 5.0 లక్షల కోట్ల విలువైన 3.05 లక్షల ఇళ్లు విక్రయించబడతాయని అంచనా. ఈ ఏడు నగరాలు ఢిల్లీ విదిళి, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పుణె, హైదరాబాద్.

# భారత్‌లో నియామకాల జోరు


**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగ నియామకాలు భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనావేసింది. ఇండియా డీకోడింగ్ జాబ్స్ రిపోర్ట్ ప్రకారం, గత సంవత్సరంతో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతీయ కంపెనీల నియామక వృద్ధి 9.75% ఉండనుందని అంచనా వేస్తోంది. అకాడమీలో సగటున 3000 మంది ఉద్యోగులతో దేశవ్యాప్తంగా ఉన్న 200 ప్రముఖ కంపెనీల నివేదిక అందించింది. ఈ సంవత్సరం ఇండియా ఇంక్ 2025 వర్సెస్ 2024లో సగటున 9.75% ఎక్కువ ప్రొఫెషనల్‌ని నియమించుకునే రంగాల్లో కంపెనీలతో సానుకూల సంకేతాలను చూపుతోంది. ఐటీ పరిశ్రమ ఇంకా పుంజుకోనప్పటికీ ఈ పెరుగుదల ఉందని టాగ్డ్ వ్యవస్థాపక సభ్యుడు, సీఈవో దేవాశిష్ శర్మ ఈటీకి తెలిపారు. 2026 కోసం చాలా వరకు నియామకాలు (దాదాపు 76 శాతం) భర్తీ చేయబోతున్నాయని తెలిపింది. అయితే తాజా నియామకాలు కంపెనీలు ప్లాన్ చేసిన మొత్తం నియామకాల్లో 24% మాత్రమే. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసిలు), కోర్ సెక్టార్, ఇంజినీరింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, బిఎఫ్ఎస్ఐల ద్వారా నియామకాల వృద్ధిని చూడవచ్చని తెలిపింది. పరిశ్రమలలో 30% పైగా నియామకాలు భారతదేశంలోని టైర్ 2, 3 నగరాల్లో జరుగుతున్నాయి. పరిశ్రమలలోని 10 మంది యజమానులలో ఆరుగురు టైర్ 2, టైర్ 3 నగరాలు రాబోయే సంవత్సరంలో తమ టాలెంట్ అక్విజిషన్ ప్లాన్‌లో భాగమని శర్మ పేర్కొన్నారు. అన్ని పరిశ్రమలలో డిజిటల్, సైబర్ సెక్యూరిటీలలో అధిక డిమాండ్ ఉంది. ప్రస్తుతం భారతదేశంలో 1.66 మిలియన్ల మంది నిపుణులు పనిచేస్తున్నారు 1,600 గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఉన్నాయి. ఇది 2025లో 36% వరకు వృద్ధి ఉంటుందని అంచనా వేశారు. ఫలితంగా ఈ జిసిసిల ద్వారా నియామకాలు ఉన్నాయని, వీటిలో ఎక్కువ భాగం కొత్త నియామకాలేనని చెబుతున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో 12% పెరిగే అవకాశం ఉందని సీఈవో దేవాశిష్ శర్మ అన్నారు.



# వాణిజ్యం

# ఎలక్ట్రిక్ మార్కెట్‌కు 'ఛార్జింగ్' కొరత

**ముంబై, డిసెంబరు 15:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో స్థాయికి తగిన విధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం జరగడంలేదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నా, మిగిలిన వాహనాలతో పోల్చితే తక్కువగానే ఉంటున్నాయి. దీనికి గల కారణాలను తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ ఇటీవల బాగా పెరిగింది. కానీ మొత్తం ప్యాసింజర్ వాహనాల పరిమాణంతో పోల్చితే చాలా తక్కువగా ఉంది. ఇక్కడ ఎలక్ట్రిక్ కార్ల కంటే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలే ఎక్కువ. కార్లు కేవలం పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. వాహనాల విక్రయాలలో 'ఇవి'లు 2023లో చైనాలో 30 శాతం, యూనైటెడ్ స్టేట్స్‌లో 10శాతం ఉన్నాయి. కానీ మన దేశంలో కేవలం ఆరు శాతం మాత్రమే ఉండటం విశేషం. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు ఛార్జింగ్ అతి పెద్ద సమస్యగా మారింది. మన దేశంలో 2024 ఫిబ్రవరి నాటికి 12,146 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. అంటే 125 'ఇవి'లకు కేవలం ఒక స్టేషన్ మాత్రమే అందుబాటులో ఉంది. అయితే చైనాలో పది 'ఇవి'లకు, అమెరికాలో20 'ఇవి'లకు ఒక స్టేషన్ ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఈవిధంగా మన దేశంలో చాలామంది తమ ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ కోసం హోమ్ ఛార్జింగ్ సొల్యూషన్లపై ఆధారపడుతున్నారు. సాధారణంగా పెట్రోలు నడిచే వాహనంలో ఇంధనం పోయించుకుని రాకపోకలు సాగించవచ్చు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలు పని చేయాలంటే వాటికి ఛార్జింగ్ అవసరం. వీటిని ఛార్జింగ్ చేయడానికి కొంత సమయం పడుతుంది. మన దేశంలో పబ్లిక్ ఛార్జర్లు తొందరగా లభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. పరిమిత గ్రిడ్ కనెక్టివిటీ, నిర్వహణఆలస్యం



కారణంగా కొన్ని నిర్మాణాలకు ఉన్నాయి. ఛార్జింగ్ విషయానికి వస్తే దేశంలో సగటు 'ఇవి' ఛార్జింగ్ సమయం 90 నుంచి 120 నిమిషాల వరకూ ఉంటుంది. అది ప్రపంచంలోని పలు దేశాలలో ఇది 30 నుండి 60 నిమిషాలు మాత్రమే ఉంది. ప్రపంచంలోని మూడో అతిపెద్ద వాహన మార్కెట్‌గా మన దేశం పేరుపొందింది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మహీంద్రా, మారుతీ సుజుకీ, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటారు, హ్యుందాయ్, కియా తదితర కంపెనీలు వివిధ మోడళ్లను విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల ప్రత్యేక టాటా మోటార్స్‌దే ఆధిపత్యం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా లాంగ్ రేంజ్ బ్యాటరీలను డెవలప్ చేయాలి. మరింత తక్కువ ధరకు ఉత్పత్తిని కొనసాగించాలి.

# బ్లూస్టోన్ జ్యుయెలరీ ఐపిఒ

**ముంబై, డిసెంబరు 15:** బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న బ్లూస్టోన్ జ్యుయలరీ కంపెనీ ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1,000 కోట్లను సమీకరించాలని చూస్తున్నట్లు డీఆర్హెచ్పీ వివరాల ద్వారా వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ డైమండ్స్, గోల్డ్, ప్లాటినమ్, స్టడెడ్ జ్యుయెలరీ కేటగిరీల కింద ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ ఐపీవోలో ఆఫర్ ఫర్ సేల్ పోర్షన్ కూడా ఉంటుందని తెలుస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద కలరీ కేపిటల్ ద్వారా 70,73,980 షేర్లు, సామా కేపిటల్ 41,00,970 షేర్లు, సునీల్ కాంత్ ముంజాల్, హీరో ఎంటర్‌ప్రైజ్ పార్టనర్ వెంచర్స్, ఇతర భాగస్వాములు 40,00,000 షేర్లను విక్రయించనున్నాయి. అలాగే కంపెనీ తాజా ఐపీవో నుంచి సమీకరించనున్న తాజా ఇష్యూ రూ.750 కోట్లను వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. బ్లూస్టోన్ మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,266 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 64 శాతంఅధికం. ఇదే క్రమంలో కంపెనీ నికరనష్టాలు స్వల్పంగా తగ్గి రూ.142 కోట్లకు చేరుకున్నాయి. కంపెనీని 2011 లో విద్యా నటరాజ్, గౌరవ్ కుష్వాహా స్థాపించారు. 2024 జూన్ నాటికి కంపెనీకి దేశవ్యాప్తంగా 110 సొంత స్టోర్లు ఉన్నాయి.




# క్రెడిట్ స్కోర్ పెరుగుదలకు టిప్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** క్రెడిట్ కార్డ్ పరిధిని పెంచడంతో పాటు త్వరగా లోన్ పొందడానికి మంచి క్రెడిట్ స్కోర్ అవసరం. దీనిని సిబిల్ స్కోర్ అని కూడా అంటారు. ఇది మూడు అంకెల సంఖ్య. ఇది 300నుండి 900 వరకు ఉంటుంది. ఇది కస్టమర్ సకాలంలో చెల్లింపు తీరును చూపిస్తుంది. ఇప్పటి వరకు మీ పర్సనల్ లోన్, హోమ్ లోన్, ఆటో లోన్, ఓవర్‌డ్రాఫ్ట్ వినియోగం, సకాలంలో లోన్ రీపేమెంట్ మీ స్కోర్ బాగుండేందుకు కారణం. ఈ స్కోర్ మీరు మీ బకాయిలను సకాలంలో చెల్లించడం కోల్పోయారో లేదో చూపుతుంది. ఈ కారకాలన్నీ మీ క్రెడిట్ కార్డ్ స్కోర్‌ను రూపొందించడంలో సహాయపడతాయి. సాధారణంగా 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు మంచిగా పరిగణించబడుతుంది. బ్యాంకులు తక్కువ స్కోర్లు ఉన్న కస్టమర్లను రిస్క్‌గా పరిగణిస్తాయి. బ్యాంకులు ఎప్పుడైనా డిఫాల్ట్ అవుతాయని భావిస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో బ్యాంకు క్రెడిట్ కార్డ్ పరిమితిని కూడా చాలాసార్లు తగ్గిస్తుంది. మంచి క్రెడిట్ స్కోర్ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఎక్కువ క్రెడిట్ స్కోర్‌లు ఉన్నవారు తరచుగా తక్కువ వడ్డీరేట్లతో ఎక్కువ రుణాలను పొందుతారు. ప్రాధాన్య రీపేమెంట్ వ్యవధిని ఎంచుకునే అవకాశం ఉంటుంది. కొన్ని సార్లు బీమా కంపెనీలు కూడా క్రెడిట్ స్కోర్‌ల ఆధారంగా ప్రీమియంలను సెట్ చేస్తాయి. అధిక క్రెడిట్ స్కోర్ ఆటో, ఆరోగ్యం లేదా ఇతర బీమా పాలసీలపై ప్రీమియంలను కూడా తగ్గిస్తుంది. ఎందుకంటే బీమా కంపెనీలు ఎక్కువ స్కోర్లు ఉన్న వ్యక్తులను తక్కువ రిస్క్, డిస్కౌంట్ ప్రీమియంలుగా పరిగణిస్తాయి. కొన్నిసార్లు అలాంటి కస్టమర్లు పాలసీపై 15 శాతం వరకు తగ్గింపును పొందుతారు. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే, రుణం పొందే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. వారు వడ్డీపై తగ్గింపును కూడా పొందుతారు. ఇది చాలా డబ్బు ఆదా చేస్తుంది. ఉదాహరణకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ సిబిల్ స్కోర్‌ను బట్టి మారుతూ ఉండే రాయితీ ప్రభావవంతమైన వడ్డీ రేట్లతో హోమ్ లోన్ సౌకర్యాలను అందిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించండి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps